జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శుక్రవారం 2 జనవరి 2026 | సంపుటి: 18 | సంచిక: 298 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , పుష్య మాసము , దక్షణాయణము , హేమంత రుతువు , సూర్యోదయం : 06:40 AM , సూర్యాస్తమయం : 06:05 PM. దిన ఆనందాది యోగము : ఉత్పాత యోగము , ఫలితము: కష్టములు కలుగును, ధననష్టము కలుగును

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## భద్రతా లోపాలున్నా విమానాలు నడిపిన పైలట్లు

**ఎయిర్ ఇండియా పైలట్లకు డీజీసీఏ షోకాజ్ నోటీసులు**

న్యూఢిల్లీ, జనవరి 1 : భద్రతా ప్రమాణాల ఉల్లంఘనపై ఎయిర్ ఇండియా కాక్‌పిట్ సిబ్బందికి విమానయాన నియంత్రణ సంస్థ (డీజీసీఏ) షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఢిల్లీ-టోక్యో మధ్య నడిచిన విమానాల్లో భద్రతా లోపాలు, నిబంధనల అతిక్రమణ ఉన్నా..

మిగతా1 2లో..

## తెలంగాణ విద్యా విధానంలో భాగస్వామ్యం చేయాలి

**మంత్రి శ్రీధర్ బాబుకు టి సాట్ సిఇవో వినతి**

హైదరాబాద్,జనవరి 1(ప్రజాజ్యోతి): తెలంగాణ ప్రభుత్వం చేపట్టబోయే 'నూతన విద్యా విధానం' లో టి-సాట్ నెట్‌వర్క్ ను భాగస్వామిని చేసే విధంగా చూడాలని ఐటి, పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి

మిగతా 2లో..



నీటి కేటాయింపులపై కేసీఆర్ చేసిన సంతకం తెలంగాణ కొంప ముంచిందని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. విమర్శించారు. గురువారం ప్రజాభవన్ లో ప్రజా ప్రతినిధులకు కృష్ణా , గోదావరి బేసిన్ అంశాలపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇచ్చాడు. దీని సీఎం హాజరై అనంతరం మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కేసీఆర్, చంద్రబాబు సీఎంలు అయ్యాకా నీటి అంశాలపై చాలా ఇబ్బందులు వచ్చాయని.. కృష్ణా నికర జలాలకు సంబంధించి ఉమ్మడి ఏపీకి 811 టీఎంసీల కేటాయింపు జరిగిందని గుర్తు చేశారు. అందులో ఏపీకి 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఎంసీలు చాలని, రెండు రాష్ట్రాల సీఎంల చర్చలలో 34:66 నిష్పత్తికి కేసీఆర్ ఒప్పందం చేసుకున్నారన్నారు. తొలుత ఒక సంవత్సరానికి అని చెప్పి ఆ తర్వాత వరుసగా పొడిగిస్తూ 2020లో ట్రిబ్యునల్ ఫైనల్ చేసేంత వరకూ ఇదే ఫార్ములా ఉంటుందని కేసీఆర్ సంతకం చేశారని వివరించారు. దీంతో శాశ్వతంగా తెలంగాణకు నష్టం వాటిల్లిందని రేవంత్ మండిపడ్డారు.

# ప్రాజెక్టుల మార్పులో భారీ స్కామ్

**వరుస ఎన్నికల్లో ఓటమితో తెరపైకి నీటి పంచాయితీ**

- ఇరు రాష్ట్రాల మధ్య చిచ్చు పెట్టే కుట్రలు
- బిఆర్ఎస్ హయాంలో నీటి వాటాలు వదులుకున్నారు
- కెసిఆర్, హరీష్ రావుల సంతకాలు బయటపెడతా
- కేసీఆర్ నోరు తెరిస్తే అబద్ధాలే మాట్లాడుతారు
- తెలంగాణ వాటాను మనం వాడుకోలేని దుస్థితికి తెచ్చారు
- అసెంబ్లీలో ఆరోగ్యకరమైన చర్చకు రావాలి
- 'నీళ్లు-నిజాలు' అంశంపై పవర్ పాయింట్ ప్రజంటేషన్
- మీడియాతో సిఎం రేవంత్ కీలక అంశాలు వెల్లడి

హైదరాబాద్,జనవరి 1(ప్రజాజ్యోతి): పాలమూరు సహా అనేక విషయాల్లో గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పులను కప్పి పుచ్చుకునేందుకు జలదోపిడీ అంటూ ఆ పార్టీ నేతలు ఆరోపణలు చేస్తున్నారని సాగునీటి ప్రాజెక్టులపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ అండ్ కో తమ ప్రభుత్వంపై కావాలనే విమర్శలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణ ఉద్యమానికి నీళ్లే ప్రధాన కారణమని తెలిపారు.నీటి వాటాలపై చర్చ దృష్ట్యా ప్రజాప్రతినిధులకు అవగాహన కోసం 'నీళు-నిజాలు' అంశంపై ప్రజాభవన్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు.

మిగతా 12లో..

### పాలమూరుపై ఉత్తమ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్

హైదరాబాద్,జనవరి 1(ప్రజాజ్యోతి): పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేయాలంటే రూ.80 వేల కోట్లు అవసరమని తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ ప్రాజెక్టుపై రూ.27 వేల కోట్లు ఖర్చు

మిగతా 2లో..



# బార్‌లో బాంబు బ్లాస్ట్..

- నలభై మంది సజీవ దహనం
- న్యూ ఇయర్ వేడుకల్లో అపశృతి
- స్విస్‌లోని ప్రసిద్ధి స్కీ రిసార్ట్ లో పేలుడు
- ఉగ్రవాద దాడి జరిగిందన్న అనుమానాలు
- స్విస్ హోటల్‌లో పేలుడుకు 40మంది మృతి

న్యూఢిల్లీ,జనవరి 1(ప్రజాజ్యోతి): నూతన సంవత్సరం వేళ స్విట్జర్లాండ్‌లో పెను విషాదం చోటుచేసుకుంది. ప్రముఖ స్కీ రిసార్ట్ నగరం క్రాన్స్ మోంటానాలో ఓ బార్‌లో భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 40 మంది మృతిచెందినట్లు తెలుస్తోంది. ఈ మేరకు స్థానిక అధికారిక వర్గాలను ఉటంకిస్తూ అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. మరో 100 మందికి గాయపడినట్లు తెలిపాయి. మృతుల సంఖ్యపై అధికారిక ప్రకటన ఇంకా రాలేదు. బార్‌లో నూతన సంవత్సర వేడుకలు జరుగుతుండగా అర్ధరాత్రి 1.30 గంటలకు ఈ పేలుడు చోటుచేసుకుంది. పేలుడు ధాటికి భారీగా మంటలు చెలరేగాయి. సమాచారమందుకున్న పోలీసులు, రెస్క్యూ సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకొని

మిగతా 12లో..



### పోలీసులకు న్యూ ఇయర్ పురస్కారాలు ప్రకటన

**అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన 630 మందికి పతకాలు**

హైదరాబాద్, జనవరి 1 : నూతన సంవత్సరం సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 630 మంది పోలీసులకు పతకాలను ప్రకటించింది. ముఖ్యమంత్రి

మిగతా 2లో..

# త్వరలో తొలి వందే భారత్ స్లీపర్ పరుగులు!

**కోల్‌కతా, హౌరా నుంచి గౌహతి, కామాఖ్య మధ్య పరుగులు!**

**విజయవంతంగా పూర్తి చేసిన హై-స్పీడ్ రైలు ట్రయల్ రన్**

**జనవరి 17 లేదా 18 నాటికి ప్రారంభమయ్యే అవకాశం**

**ప్రారంభించనున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ**

- పట్టాలెక్కనున్న బుల్లెట్ రైలు
- ఆగస్టు 15న ప్రారంభమయ్యే చాన్స్
- ముంబై-అహ్మదాబాద్ రూట్ లో ప్రారంభం
- కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడి



న్యూఢిల్లీ, జనవరి 1 : కొత్త సంవత్సరం మొదటి రోజు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం దేశ ప్రజలకు ఒక గొప్ప బహుమతిని అందించింది. రైల్వే మంత్రిత్వ శాఖ మొదటి వందే భారత్ స్లీపర్ రైలు మార్గాన్ని ప్రకటించింది. దేశంలోనే మొదటి వందే భారత్ స్లీపర్ రైలు కోల్‌కతా, హౌరా నుంచి గౌహతి, కామాఖ్య మధ్య నడుస్తుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ త్వరలో మొదటి వందే భారత్ స్లీపర్ రైలుకు పచ్చజెండా ఊపనున్నారు. స్వదేశీ సాంకేతికతతో తయారైన వందే భారత్ స్లీపర్ రైలు చివరి హై-స్పీడ్ ట్రయల్‌ను భారతీయ రైల్వే ఇటీవల విజయవంతంగా పూర్తి చేసింది. ఈ ట్రయల్ కోటా-నాగ్‌డా సెక్షన్‌లో జరిగింది, ఇక్కడ రైలు గంటకు 182 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంది. ఈ ట్రయల్ రైల్వే భద్రతా కమిషనర్ పర్యవేక్షణలో జరిగింది. రైల్వే మంత్రి అశ్విని వైష• వ్ మాట్లాడుతూ, రాబోయే 6 నెలల్లో 8 వందే భారత్ స్లీపర్ రైళ్లు పట్టాలపై పరుగులు తీస్తాయని,

మిగతా 2లో..

### బంగ్లాదేశ్‌లో హిందువులపై ఆగని దాడులు

**మతోన్మాదుల దాడిలో తీవ్రంగా గాయపడ్డ మరో వ్యక్తి**

ఢాకా,జనవరి 1(ప్రజాజ్యోతి): బంగ్లాదేశ్‌లో హిందువులపై మారణకాండలు ఆగటం లేదు. కొంతమంది మతోన్మాదులు టార్గెట్ చేసి మరీ హిందువులపై దాడులు చేసి చంపేస్తున్నారు. నెలలో నలుగురు హిందువులపై దాడులు జరగటం అక్కడి హిందువులను

మిగతా 12లో..

### సచివాలయం ఉద్యోగులందరికీ కొత్త ఐడీ కార్డులు

**తెలంగాణ ప్రభుత్వం అనూహ్య నిర్ణయం**

హైదరాబాద్,జనవరి 1(ప్రజాజ్యోతి): కొత్త సంవత్సరం వేళ తెలంగాణ ప్రభుత్వం కీలక నిర యం తీసుకుంది. రాష్ట్ర సెక్రటేరియట్‌లో పనిచేసే ఉద్యోగులకు సంబంధించి అనూహ్య నిర యం ఒకటి అమల్లోకి తెచ్చింది. ఇక నుంచి సచివాలయంలో పనిచేసే ఉద్యోగులందరికీ కొత్త ఐడీ కార్డులను ప్రవేశపెట్టింది. ఈ నూతన ఐడీ కార్డులపై

మిగతా 12లో..

### ఎక్సైజ్ శాఖకు న్యూ ఇయర్ కిక్కు

**భారీగా సాగిన మద్యం అమ్మకాలు**

**డిసెంబరులో రూ.5,102 కోట్ల మద్యం విక్రయం**



హైదరాబాద్,జనవరి 1(ప్రజాజ్యోతి): రాష్ట్రంలో మద్యం అమ్మకాలకు నూతన సంవత్సర జోష్ మరింత కిక్కిచ్చింది. మంగళ, బుధవారాలు రెండు రోజుల్లో ఏకంగా రూ.750 కోట్లకుపైగా మద్యం విక్రయాలు జరిగాయి. డిసెంబరు నెలలో మొత్తమ్మీద రూ.5,102 కోట్ల విలువైన మద్యం అమ్మకాలు జరిగాయి. డిసెంబరు నెలకు సంబంధించి రాష్ట్ర ఎక్సైజ్ శాఖ చరిత్రలో అమ్మకాలు, ఆదాయం ఇదే అత్యధికం కావడం గమనార్హం. అటు.. కొత్త మద్యం వ్యాపారులకు కూడా తొలినెలలోనే కాసుల వర్షం కురిసింది. రాష్ట్రంలో మద్యం అమ్మకాలు 2024 డిసెంబరులో రూ.3,800 కోట్లు, 2023 డిసెంబరులో రూ.4,297 కోట్లు

మిగతా 2లో..

# రెండేళ్లు గడిచినా హామీల అమలుపై నిర్లక్ష్యం

**కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మండిపాటు**

**బీఆర్ఎస్ డైరీని ఆవిష్కరించిన కేటీఆర్**

**అసెంబ్లీలో మేమూ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తాం**

**బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్**



హైదరాబాద్,జనవరి 1(ప్రజాజ్యోతి): క్యాలెండర్లు మారుతున్నాయే తప్ప, కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎన్నో ఆశలతో ఓటేసిన ప్రజల జీవితాల్లో మాత్రం ఎలాంటి సానుకూల మార్పు రాలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. గత రెండు సంవత్సరాలుగా రాష్ట్రం అభివృద్ధి వైపు కాదు, తిరోగమనం వైపు ప్రయాణిస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ భవన్‌లో భారత రాష్ట్ర సమితి నూతన సంవత్సర డైరీని కెటిఆర్ ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ ప్రజలకు, భారతదేశ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ 2026 నూతన సంవత్సర సందర్భంగా భావోద్వేగభరిత ప్రసంగం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఉన్న పరిస్థితులు, కేసీఆర్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టకముందు ఉన్న దుస్థితి మళ్లీ రాష్ట్రానికి

మిగతా 2లో..

# సంపాదకీయం


## అసెంబ్లీ ముందుకు నీటి తగాదాలు

గురువారం 2వ తేదీనుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో కేవలం నీటి జలాలలపై మళల్‌ఈ పంచాయితీకి బిఆర్‌ఎస్ సిద్దం అవుతోంది. కృష్ణా,గోదావరి జలాల విషయంలో ఎపి ప్రభుత్వం, కేంద్రం అనుసరిస్తున్న తీరును ప్రధానంగా ప్రస్తావించడం ద్వారా రేవంత్ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టాలని నిర్ణయించుకున్నట్లు స్పష్టం అవుతోంది. రేవంత్ సర్కార్ కూడా నదీజలాల వాటా విషయంలో పదేళ్లుగా కెసిఆర్ ప్రభుత్వం రాష్ట్రానికి ద్రోహం చేసిందని నిలదీసేందుకు వ్యూహాలను సిద్దం చేసింది. మొత్తంగా మరోమారు అసెంబ్లీ వేదికగా నీటిమంటలు చూడబోతున్నాం. విభజన తరవాత రెండు రాష్ట్రాల్లో కలిసి పురోగించాలని అనుకున్నా..నీటి కయ్యాలతో రెండు రాష్ట్రాల మధ్య రాజకీయ నేతలు మంటలు పెట్టాలని చూస్తున్నారు. నదీ జలాలలను ఉపయోగించడంలో ఉమ్మడి ఎపిలో కాని, విడివడ్డాక కానీ పాలకులకు దూరదృష్టి లేకపోవడంతో రాజకీయాలు ముసురుకుంటున్నారు. వృధా జలాలలను కాపాడుకునే బదులు, ఇరు రాష్ట్రాల్లోనూ పాలకులు రాజకీయాలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. పోలవరం పదేళ్లయినా పూర్తి కాలేదు. దీనిని ఇంకా సాగతీస్తున్నారు. జగన్ హయాంలో బటన్ నొక్కుడు, ప్యాలెల్‌లు కట్టడం, ఇసుక, మద్యం మాఫియాలతో గడిపారు. రాజధాని, పోలవరంలను పూర్తిగా విస్మరించారు. ఇప్పుడు చంద్రబాబు కూడా అదే పద్దతిలో పోలవరం ఇతర ప్రాజెక్టులు పూర్తి చేయకుండా బనకచర్ల తదితర ప్రాజెక్టులతో ప్రజల్లో విభేదాలు సృష్టించే ప్రయత్నాల్లో ఉన్నారు. తెలంగాణలో కెసిఆర్ హయాంలో కట్టిన కాళేశ్వరం కూలిపోవడం ఒక ఎత్తయితే దానిని నిర్వహించే స్థోమత లేకుండా లక్షల కోట్లు వృధా చేశారు. ఇతర ప్రాజెక్టులను పూర్తి చేయలేదు. ఇలా దూరదృష్టి లేని పాలకుల వల్ల నీటి సమస్యలు వస్తున్నాయి. పోలవరం-నల్లమల లింక్ ప్రాజెక్టు లక్ష్యం గోదావరి జలాలనే కాదు కృష్ణా జలాలను సైతం కొల్లగొట్టడమే అని ఇప్పుడు బిఆర్‌ఎస్ వాదిస్తోంది. అయితే గతంలో జగన్ సిఎంగా ఉండగా రాయలసీమను రతనాల సీమ చేస్తామని కెసిఆర్ అన్న మాటలను మరచిపోరాదు. ఇప్పుడు ఆ దిశగానే ఏపీ సర్కారు ప్రణాళికలను రూపొందించుకుని ముందుకు సాగుతున్నది. పోలవరం-బనకచర్ల లింక్ ప్రాజెక్టులో చేసిన ప్రతిపాదనల్లో స్వల్ప మార్పులతో యథాతథంగా కొనసాగించడమే అందుకు నిదర్శనంగా నిలుస్తున్నదని బిఆర్‌ఎస్ వాదనగా ఉంది. ఇప్పటికే శ్రీశైలం నుంచి బనకచర్లకు దొడ్డిదారిలో నీటిని తరలించుకుపోతున్న ఏపీ.. అదే శ్రీశైలం బ్యాక్‌వాటర్ ఆధారంగా నిర్మించిన వెలిగొండ ప్రాజెక్టులోని ఓ భాగమైన నల్లమల సాగర్‌కు పోలవరం నుంచి నీటిని తరలించాలని పఎ÷-లాన్‌చేసిందన్నది బిఆర్‌ఎస్ నేతల ఆరోపణగా ఉంది. అంతేకాదు భవిష్యత్తులో బనకచర్ల లింక్‌ను కూడా పూర్తి చేస్తామని చెప్పకనే చెబుతున్నది. ఇందులో భాగంగా 200 టీఎంసీలు తరలించాలనుకున్న ఏపీ.. ఇప్పుడు పీఎన్ లింక్‌లోనూ అంతే మొత్తంలో నీటిని తరలించుకు పోనున్నది. పీఎన్ లింక్ ప్రాజెక్టు డీపీఆర్ తయారీకి ఇప్పటికే టెండర్లను పిలిచింది. లింక్‌లో భాగంగా పోలవరం కుడికాలువ నుంచి మొదటిదశలో ప్రకాశం బరాజ్‌కు, రెండో దశలో ప్రకాశం బరాజ్ నుంచి బొల్లాపల్లి రిజర్వాయర్‌కు జలాలను తరలించాల్సి ఉంటుంది. ప్రకాశం బరాజ్ నుంచి జలాలను ఈ రిజర్వాయర్‌కు తరలించే కాలువ నాగార్జునసాగర్ కుడికాలువను దాటుకొని వెళ్లాల్సి ఉంటుంది. నాగార్జునసాగర్ కుడికాలువ దాదాపు 202 కి.మీ పైగా ఉంటుంది. అందులో 80 కి.మీ పాయింట్ వద్ద పీఎన్ లింక్ కెనాల్, సాగర్ కుడికాలువలు కలుస్తాయి. ఏపీ సర్కారు గతంలోనే కుడికాలువను ఆ పాయింట్ నుంచి మరింత విస్తరించి బొల్లాపల్లి రిజర్వాయర్‌కు అనుసంధానిస్తామని వెల్లడించిందన్నది బిఆర్‌ఎస్ వర్గాలు చేస్తునన వాదన. నిజానికి ఇదంతా వృధా జలాల ఉపయోగమే అని ఎపి వాదిస్తోంది. ప్రస్తుతం మాత్రం పీఎన్ లింక్ కెనాల్‌ను సాగర్ కుడికాలువతో కలుపబోమని, అక్విడెక్ట్ ద్వారా జలాలను తరలిస్తామని చెబుతున్నది. పరిమితులకు మించి పోలవరం కుడి కాలువ, పోతిరెడ్డిపాడు కాలువల తదితర నిర్మాణాలు, వివిధ ప్రాజెక్టులతో చేసిన అనుసంధానాల వల్ల ఎపి జలదోపిడీ చేస్తున్నా అధికార కాంగ్రెస్ పట్టించుకోవడం లేదన్నది ఆరోపణ. భవిష్యత్‌లో గోదావరి జలాలనే కాదు సాగర్ నుంచి కృష్ణా జలాలను కూడా బొల్లాపల్లి రిజర్వాయర్‌కు తరలించే అవకాశమున్నది. ప్రస్తుతం బొల్లాపల్లి రిజర్వాయర్‌ను 173 టీఎంసీలతో చేపడుతున్నా, భవిష్యత్‌లో 400 టీఎంసీలకు పెంచుకునే వెసులుబాటు ఉందని అంటోంది. బొల్లాపల్లితో అనుసంధానిస్తే కృష్ణాకు సంబంధించి అతిపెద్ద రిజర్వాయర్ ఏపీకి అందుబాటులోకి వస్తుంది. ఈ నేపథ్యంలోనే పీఎన్ లింకుతో అనుసంధానించేందుకు ఏపీ లోపాయికారీగా ప్రణాళికలను సిద్ధం చేస్తున్నది. సూటిగా చెప్పాలంటే కృష్ణా జలాలకు సాగర్ నుంచి కూడా గండికొట్టే అవకాశం ఏపీకి దక్కుతుందని బిఆర్‌ఎస్ వాదనగా ఉంది. ఇదే అంశాన్ని అసెంబ్లీలో ప్రస్తావించడం ద్వారా ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టడమే గాకుండా నిలదీయాలన్నది బిఆర్‌ఎస్ వ్యూహంగా ఉంది. ఇప్పటికే పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటరీ ద్వారా ఏపీ ఏటా కేటాయింపులకు మించి కృష్ణా జలాల దోపిడీకి పాల్పడుతున్నది. చెన్నైవాసుల దాహం తీర్చేందుకు మానవతా దృక్పథంతో కృష్ణా బేసిన్‌లోని నాటి కర్నాటక, మహారాష్ట్ర, ఉమ్మడి ఏపీ రాష్ట్రం 5 టీఎంసీల చొప్పున 15 టీఎంసీల నీటిని అందివ్వాలని ఒప్పందం కుదిరింది. ఆ నీటి సరఫరా బాధ్యతను కృష్ణా బేసిన్‌లో దిగువన ఉన్న ఉమ్మడి ఏపీ ప్రభుత్వానికి కట్టబెట్టాయి. మిగుల జలాల నుంచి ఏటా ఒప్పందం మేరకు నీటిని చెన్నైకి ఇవ్వాల్సి ఉంది. అంతవరకు బాగానే ఉన్నా ఆచరణలో మాత్రం పెద్దన్నపాత్ర ముసుగులో చెన్నైకి తీరని ద్రోహాన్ని తలపెట్టడం మొదలుపెట్టింది. ఉమ్మడి పాలకులు కృష్ణా జలాలను జలదోపిడీకి తెరలేపారన్నది వాదన. ఇప్పటివరకు శ్రీశైలం నుంచే కృష్ణాజలాలను కొల్లగొడుతున్న ఏపీ, ప్రస్తుతం సాగర్ నుంచి కూడా కృష్ణా జలాలను మళ్లించేందుకు సిద్ధమైందన్న వాదనతో బిఆర్‌ఎస్ ముందుకు వస్తోంది. ఈ క్రమంలో అసెంబ్లీలో అటు అధికార, విపక్షాల మధ్య నీటి మంటలు చెలరేగనున్నాయి.

## ఎక్సైజ్ శాఖకు న్యూ ఇయర్ కిక్కు

మొదటిపేజీ తరువాయి..

మాత్రమే. గత ఏడాదితో పోలిస్తే.. ఈసారి రూ.1,300 కోట్లకుపైగా అధికంగా మద్యం విక్రయాలు జరిగాయి. భారీగా మద్యం విక్రయాలు ఉండవచ్చని అంచనా వేసిన ఎక్సైజ్‌శాఖ స్టాక్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టింది. కాగా, రాష్ట్రంలో 2,620 మద్యం దుకాణాలు ఉన్నాయి. కొత్త మద్యం పాలసీ ద్వారా నవంబర్‌లో దుకాణాలను కేటాయించగా.. డిసెంబరు ఒకటో తేదీ నుంచి కొత్త వ్యాపారులు విక్రయాలు ప్రారంభించారు. వారికి డిసెంబరులో స్థానిక సంస్థల ఎన్నికలు రావడం, తర్వాత క్రిస్మస్, ఇప్పుడు నూతన సంవత్సర వేడుకలు కలిసి వచ్చాయి. డిసెంబరు తొలి రెండు వారాల్లో పెళ్లిళ్లు, పర్యాటక ప్రాంతాల్లో ఈవెంట్లతోనూ మద్యం అమ్మకాలు పెరిగాయి. డిసెంబరు 30న ఒక్క రోజే రూ.375 కోట్ల విక్రయాలు నమోదవగా.. 31న సాయంత్రానికే అమ్మకాలు రూ.350 కోట్లు దాటేశాయి. అర్ధరాత్రి 12గంటల వరకు మద్యం దుకాణాలు, ఒంటి గంట వరకు బార్లు తెరిచి ఉంచేందుకు ఎక్సైజ్‌శాఖ అనుమతి ఇవ్వడంతో అమ్మకాలు మరింత భారీగా నమోదయ్యే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. కొత్త వ్యాపారులకు తొలినెలలోనే మంచి ఆదాయం రావడంతో ఆనందం వ్యక్తమవుతోంది.



## రెండేళ్లు గడిచినా హామీల అమలుపై
# నిర్లక్ష్యం



మొదటిపేజీ తరువాయి..

తిరిగి వస్తోందని కేటీఆర్ స్పష్టం చేశారు. ముఖ్యంగా నేడు పండుగ వాతావరణంలో ఉన్నప్పటికీ, రాష్ట్రవ్యాప్తంగా రైతులు యూరియా కోసం అవస్థలు పడుతున్నారని, చలి కాలంలో కూడా గంటల తరబడి, దినాల తరబడి లైన్లలో నిలబడాల్సిన దయనీయ పరిస్థితి కాంగ్రెస్ పాలనలో మళ్లీ వచ్చిందని విమర్శించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమాన్ని గుర్తు చేస్తూ, కేంద్రంతోనూ సమైక్యవాదులతోనూ 14 ఏళ్లు కేసీఆర్ నాయకత్వంలో సాగిన పోరాటాన్ని కేటీఆర్ స్మరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 10 ఏళ్ల పాటు కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం చరిత్రలో చెరగని ముద్రగా నిలిచిందని, ఆ ప్రగతి సంతకాన్ని ఎవరూ తుడిచిపెట్టలేరని స్పష్టం చేశారు. గత రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వ దుష్పరిపాలనకు వ్యతిరేకంగా బీఆర్‌ఎస్ కార్యకర్తలు, నాయకులు, ప్రజలు పోరాట స్ఫూర్తితో ముందుకు సాగుతున్నారని కేటీఆర్ కొనియాడారు. జెండాను చేతబట్టి నడిపించే నాయకుల కంటే, ఆ జెండాను భూమిలో నిటారుగా పాతి 'ఇది నా జెండా'అని గర్వంగా చెప్పే కార్యకర్తలే పార్టీకి అసలైన బలమని కేటీఆర్ పేర్కొన్నారు. పంచాయతీ ఎన్నికల నుంచి రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ప్రతి పోరాటం వరకు లగచర్లలో గిరిజనులపై జరిగిన దాడులకు వ్యతిరేకంగా, రుణమాఫీ పేరుతో రైతులను మోసం చేసిన తీరుకు వ్యతిరేకంగా, రైతుబంధును రెండు సార్లు ఎగ్గొట్టిన అన్యాయంపై, 'ఆరు గ్యారంటీలు ? 420 హామీలు'పై ప్రజా తిరుగుబాటుకు నాయకత్వం వహించిన కార్యకర్తలను కేటీఆర్ అభినందించారు. మూసీ నది పరివాహక ప్రాంతాల్లో జరుగుతున్న దాష్టీకానికి వ్యతిరేకంగా గళమెత్తిన సోదరులను, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో భూముల ఆక్రమణకు నిరసనగా నిలిచిన విద్యార్థులను, రాష్ట్రవ్యాప్తంగా ప్రతి అన్యాయానికి ఎదురు నిలుస్తున్న తెలంగాణ తమ్ముళ్లను, ఆడబిడ్డలను ఆయన ప్రత్యేకంగా స్మరించారు. 2026వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న ఈ శుభసందర్భంలో ఒకటే విషయం గుర్తుంచుకోవాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. గెలుపులు, ఓటములు శాశ్వతం కావని, అవి తాత్కాలికమని, అప్పుడప్పుడు ఎదురుదెబ్బలు తగులుతాయని, కానీ తెలంగాణ ప్రజల గుండెల్లో కేసీఆర్ స్థానం, గులాబీ జెండా స్థానం మాత్రం శాశ్వతమని స్పష్టం చేశారు. ఇతర పార్టీలకు తెలంగాణ రాజకీయాలు ఒక ఆటలా ఉంటే, తెలంగాణ సాధించిన బీఆర్‌ఎస్‌కు రాజకీయాలు ప్రజల సంక్షేమానికి సంబంధించిన ధర్మమని, ఒక విధి అని కేటీఆర్ తెలిపారు. గెలుపు-ఓటములతో సంబంధం లేకుండా పార్టీ ప్రయాణం నిరంతరం కొనసాగాలని అన్నారు. ఈ ఏడాది ఒక వైపు పోరాటాన్ని కొనసాగిస్తూనే, మరో వైపు పటిష్టమైన సంస్థాగత నిర్మాణం కూడా అవసరమని కేటీఆర్ స్పష్టం చేశారు. పోరాటం, నిర్మాణం రెండింటినీ ఆధారంగా చేసుకుని ముందుకు సాగాలని, ధర్మం, న్యాయం, నిజాయితీ తమవైపే ఉన్నాయని, అందుకే విజయం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు. కేంద్రం, రాష్ట్రం కలిసి రెండు పార్టీలు ఒకటై బీఆర్‌ఎస్‌పై దాడి చేస్తున్న పరిస్థితి కనిపిస్తున్నప్పటికీ, ప్రజల ఆశీర్వాదం, దైవ ఆశీర్వాదం ఉన్నంతకాలం ఎవరూ ఏమీ చేయలేరని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. ఎన్ని కుట్రలు, కుతంత్రాలు జరిగినా బీఆర్‌ఎస్‌ను అణచివేయడం ఎవరికీ సాధ్యం కాదన్నారు. చివరగా 2028లో తిరిగి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిగా చూడటమే బీఆర్‌ఎస్ లక్ష్యమని, అదే తమ ధ్యేయమని స్పష్టం చేస్తూ, చిన్నచిన్న ఎదురుదెబ్బలను పెద్దగా పట్టించుకోకుండా జాగ్రత్తగా ముందుకు సాగాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నదీ జలాలపై కనీస అవగాహన లేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమకు ఉపన్యాసాలు ఇస్తారా అని బీఆర్‌ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శాసనసభలో ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వాలనుకుంటే బీఆర్‌ఎస్‌కు కూడా అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. సభలో సమాన హక్కులు ఇవ్వాలని, పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌కు అవకాశం కల్పించాలని పేర్కొన్నారు. 'మేము మీ దగ్గర నుంచి ఏమి నేర్చుకోవాలి. చెక్‌డ్యాంలు ఎలా ఫెయిల్ చేయాలో నేర్పిస్తారా అన్నారు. మేడిగడ్డ ఎలా పేల్చామో చెబుతారా. సుంకిశాల ఎలా కూల్చామో చూపిస్తారా. వట్టెం పంప్ హౌస్ ఎలా ముంచామో వివరిస్తారా. కృష్ణా జలాలపై తెలంగాణ హక్కులన్నింటినీ కేఆర్‌ఎంబీకి ఎలా ధారాదత్తం చేశారో చెప్పబోతున్నారా. రెండు సంవత్సరాల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ఎకరానికైనా అదనంగా నీళ్లు అందించిందా' అని కేటీఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క చెరువునూ బాగు చేయలేదని, ఒక్క కాలువనూ మరమ్మత్తు చేయలేదని విమర్శించారు. మరోవైపు తెలంగాణ అసెంబ్లీ సమావేశాల సందరరేగా అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్‌ఎస్ మధ్య పవర్ పాయింట్ ప్రజెంటేషన్ రాజకీయాలు ముదురుతున్నాయి. రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులు, ముఖ్యంగా కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవకతవకలను ఎండగట్టేందుకు ప్రభుత్వం అసెంబ్లీలో పీపీటీని ఒక అస్త్రంగా ఎంచుకుంది. ఇందుకు ప్రతిగా తాము చేసిన అభివృద్ధిని వివరించేందుకు తమకూ పీపీటీ ఇచ్చే అవకాశం కల్పించాలని బీఆర్‌ఎస్ పట్టుబడుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, గత పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో సాగునీటి రంగంలో జరిగిన విధ్వంసం పై ప్రజలకు వివరించాలని నిర• యించింది. ప్రాజెక్టుల రీ-డిజైనింగ్, అదనపు ఖర్చు, మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటు వంటి అంశాలపై పక్కా ఆధారాలతో కూడిన పీపీటీని సభలో ప్రదర్శించేందుకు సిద్ధమైంది. సభ మధ్యలో భారీ స్క్రీన్లను ఏర్పాటు చేసి, ప్రతిపక్షాన్ని ఇరకాటంలో పెట్టడమే కాంగ్రెస్ ప్రధాన ఉద్దేశం. ప్రభుత్వ పీపీటీకి దీటుగా సమాధానం చెప్పేందుకు బీఆర్‌ఎస్ కూడా సిద్ధమైంది. బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు ఇటీవల స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను కలిసి ఒక వినతిపత్రం సమర్పించారు. ప్రభుత్వం ఏకపక్షంగా తన వాదనను వినిపిస్తే సరిపోదని, ప్రధాన ప్రతిపక్షంగా తమ వెర్షన్ ప్రజలకు తెలియజేయడానికి తమకూ పీపీటీ చాన్స్ ఇవ్వాలని మాజీ మంత్రి హరీశ్ రావు డిమాండ్ చేశారు. ఒకవేళ తమకు అవకాశం ఇవ్వకపోతే, గతంలో ఇలాగే అవకాశం నిరాకరించినప్పుడు ప్రస్తుత డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సభను బహిష్కరించిన విషయాన్ని వారు గుర్తు చేస్తున్నారు.అసెంబ్లీ బిజినెస్ అడ్వైజరీ కమిటీ సమావేశంలో పీపీటీ అంశం చర్చకు వచ్చింది. శీతాకాల సమావేశాల కాలాన్ని పెంచాలని, తమకు పీపీటీ అవకాశం ఇవ్వాలని బీఆర్‌ఎస్ కోరగా.. స్పీకర్ ఆ వినతిని పరిశీలిస్తామని తెలిపారు. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం పాత సంప్రదాయాలను తెరపైకి తెస్తోంది. గతంలో కేసీఆర్ ప్రభుత్వం పీపీటీలు ఇచ్చినప్పుడు ప్రతిపక్షాలకు ఎప్పుడూ అవకాశం ఇవ్వలేదని, ఇప్పుడు తాము కూడా అదే సంప్రదాయాన్ని పాటిస్తామని కాంగ్రెస్ మంత్రులు స్పష్టం చేస్తున్నట్లుగా తెలుస్తోంది. 2016లో అప్పటి సీఎం కేసీఆర్ అసెంబ్లీలో ప్రాజెక్టులపై పీపీటీ ఇచ్చినప్పుడు, కాంగ్రెస్ కూడా తమకు అవకాశం ఇవ్వాలని అడిగింది. కానీ అప్పుడు బీఆర్‌ఎస్ ప్రభుత్వం నిరాకరించింది. ఇప్పుడు సీన్ రివర్స్ కావడంతో, అప్పుడు మీరు మాకు ఇవ్వలేదు.. ఇప్పుడు మేము మీకు ఇవ్వం అనే కాంగ్రెస్ వాదిస్తోంది. ఆ సంప్రదాయాన్ని పాటిస్తామని అంటున్నారు. తమకు అసెంబ్లీలో పీపీటీ చాన్స్ ఇవ్వకపోతే.. కాంగ్రెస్‌కు కౌంటర్‌గా తెలంగాణ భవన్‌లో పీపీటీ ఇచ్చేందుకు హరీష్ రావు ప్రయత్నాలు చేస్తున్నారు.

## త్వరలో తొలి వందే భారత్ స్లీపర్
# పరుగులు!




మొదటిపేజీ తరువాయి..

సంవత్సరం చివరి నాటికి 12 రైళ్లు నడవడం ప్రారంభిస్తాయని తెలిపారు. అస్సాం నుంచి నడిచే రైలులో అస్సామీ ఆహారం లభిస్తుందని, కోల్‌కతా నుంచి బయలుదేరే రైలులో బెంగాలీ ఆహారం వడ్డిస్తారని రైల్వే మంత్రి తెలిపారు. వందే భారత్ స్లీపర్ రైలు 1000 నుంచి 1500 కిలోమీటర్ల మధ్య నగరాలను అనుసంధానించడానికి నడపనున్నారు. దేశంలోనే మొదటి వందే భారత్ స్లీపర్ రైలు జనవరి 17 లేదా 18 3%ాజ% ఛార్జీ భోజనంతో సహా కేవలం 2300 రూపాయలు ఉంటుందని, 2%ాజ% ఛార్జీ 3000 రూపాయలు, ఫస్ట్ ఏసీ ఛార్జీ 3600 రూపాయలు ఉంటుందని రైల్వే మంత్రి చెప్పారు.వందే భారత్ స్లీపర్ రైలు ఒక సెమీ హై-స్పీడ్ రైలు, దీని వేగం గంటకు 180 కిలోమీటర్ల వరకు ఉంటుంది. ఇందులో ప్రయాణికుల కోసం మెత్తటి సీట్లు అమర్చారు, ఇది సుదీర ప్రయాణాన్ని చాలా సులభతరం చేస్తుంది. కోచ్‌ల మధ్య ప్రయాణించడానికి ఆటోమేటిక్




నాటికి ప్రారంభమవుతుంది. వందే భారత్ స్లీపర్ రైలు ఛార్జీలు విమాన ఛార్జీల కంటే చాలా తక్కువగా ఉంటాయని రైల్వే మంత్రి అశ్విని వైష• వ్ తెలిపారు. గౌహతి నుంచి కోల్‌కతా వరకు విమాన ఛార్జీలు 6 నుంచి 8 వేలు, 10 వేల రూపాయల వరకు ఉంటాయని, అయితే వందే భారత్ స్లీపర్ రైలులో హౌరా నుంచి గౌహతి వరకు డోర్లు అమర్చారు. రైలులో కవచ్ భద్రతా వ్యవస్థ, అత్యవసర టాక్-బ్యాక్ సిస్టమ్ ఉన్నాయి, ఇది భద్రతను మరింత పెంచుతుంది. అదనంగా, లోకో పైలట్ కోసం ఆధునిక నియంత్రణ, భద్రతా వ్యవస్థతో కూడిన అధునాతన డ్రైవర్ క్యాబిన్ హ•ాందిస్తున్నారు. రైలులో ఆటోమేటిక్ బాహ్య డోర్లు హ•ామర్చారు. భారతదేశ కలల ప్రాజెక్టు అయిన బుల్లెట్ రైలు పట్టాలెక్కేందుకు సిద్ధమవుతోంది. కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష• వ్ హ•ాంచింగ్ తేదీని ప్రకటించారు. హ•2027 ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం రోజున బుల్లెట్ ట్రైన్ తన ప్రయాణాన్ని ప్రారంభించనుంది. ముంబై-అహ్మదాబాద్ హైస్పీడ్ రైల్కారిడార్‌లో తొలి బుల్లెట్ రైలు కార్యకలాపాలను ప్రారంభించేందుకు ప్రభుత్వం ముహూర్తం ఖరారు చేసింది. హ•2027 స్వాతంత్ర్య దినోత్సవం నాటికి దేశానికి తొలి బుల్లెట్ రైలు వస్తుంది.. ఆ రోజే టికెట్ కొనుక్కోవడానికి సిద్ధంగా ఉండండి అని రైల్వే మంత్రి ప్రకటించారు. తొలుత ఈ ప్రాజెక్టు 50 కిలోమీటర్లకే పరిమితం అవుతుందని భావించినప్పటికీ, పనుల వేగం ద ృష్ట్యా గుజరాత్‌లోని హ•ూరత్ నుంచి వాపి వరకు సుమారు 100 కిలోమీటర్ల మేర ఈ ప్రారంభ ప్రయాణం సాగనుంది. మొత్తం 508 కిలోమీటర్ల పొడవైన ఈ ప్రాజెక్టును కేంద్రం ఐదు దశల్లో పూర్తి చేయనుంది. ప్రస్తుతం ముంబై-అహ్మదాబాద్ మధ్య ప్రయాణానికి దాదాపు 6 నుండి 8 గంటల సమయం పడుతుండగా, బుల్లెట్ రైలు అందుబాటులోకి వస్తే ఆ సమయం కేవలం హ• గంట 58 నిమిషాలకు హ•గ్గిపోనుంది . అన్ని స్టేషన్లలో ఆగినప్పటికీ 2 గంటల 17 నిమిషాల్లో ప్రయాణం పూర్తవుతుంది. గంటకు హ•20 కిలోమీటర్ల వేగంతో హ•ూసుకుపోయే ఈ రైళ్ల కోసం అత్యాధునిక జపనీస్ షింకన్సెన్ హ•ాంకేతికతను వాడుతున్నారు. హ•ఈ కారిడార్‌లో 12 స్టేషన్లు ఉండగా, అందులో 8 గుజరాత్‌లో, 4 మహారాష్ట్రలో ఉన్నాయి. ఇప్పటివరకు ఉన్న నివేదికల ప్రకారం, సుమారు 326 కిలోమీటర్ల మేర వయాడక్ట్ పనులు, 17 నది వంతెనల నిర్మాణం పూర్తయ్యాయి. ముఖ్యంగా థానే సమీపంలో సముద్రం కింద నిర్మిస్తున్న 21 కిలోమీటర్ల పొడవైన సొరంగం ప్రాజెక్టులో అత్యంత సవాలుతో కూడిన భాగంగా నిలుస్తోంది. జపాన్ ప్రభుత్వం దాదాపు 81 శాతం నిధులను తక్కువ వడ్డీకే రుణంగా అందిస్తోంది. మొత్తం 508 కిలోమీటర్ల పొడవైన ఈ ప్రాజెక్టును కేంద్రం ఐదు దశల్లో పూర్తి చేయనుంది.

1. మొదటి దశ: సూరత్ నుండి బిలిమోరా వరకు.
2. హ•ెండో దశ: వాపి నుండి సూరత్ వరకు.
3. హ•ూడో దశ: వాపి నుండి అహ్మదాబాద్ వరకు.
4. హ•ాల్గవ దశ: హ•ానే నుండి అహ్మదాబాద్ వరకు.
5. హ•వరి దశ:లి ముంబై నుండి అహ్మదాబాద్ వరకు పూర్తి కారిడార్.

మొత్తం 508 కిలోమీటర్ల మేర పూర్తిస్థాయిలో బుల్లెట్ రైలు సేవలు హ•సెంబర్ 202 నాటికి అందుబాటులోకి రానున్నాయి.

## తెలంగాణ విద్యా విధానంలో భాగస్వామ్యం చేయాలి

మొదటిపేజీ తరువాయి..

దుద్దిళ్ల శ్రీధర్ బాబును సీఈవో బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి కోరారు. మంత్రి శ్రీధర్ బాబును కలిసి 'నూతన విద్యావిధానంలో టి-సాట్ భాగస్వామ్యం' పేరుతో టి-సాట్ రూపొందించిన విధి విధానాల ప్రణాళిక డాక్యుమెంట్ ను సీఈవో అందచేశారు. విద్యా శాఖకు సంబంధించి ప్రాథమిక, ఉన్నత, సాంకేతిక విద్యతో పాటు యూనివర్సిటీ స్థాయిలోనూ టి-సాట్ డిజిటల్ కంటెంట్ అందిస్తోందని సీఈవో వేణుగోపాల్ రెడ్డి మంత్రికి తెలిపారు. విద్యా ఛానళ్ల ప్రసారాల్లో 39 వేల వీడియోలు కలిగి 140 మిలియన్ వ్యూస్ తో దేశంలోనే టి-సాట్ మొదటి స్థానంలో నిలిచి, తెలంగాణలోని సుమారు 80 శాతం చదువరులకు వివిధ రకాల కార్యక్రమాలతో చేరువైందని వివరించారు. ఆధునిక సమాజంలో పూర్తిగా డిజిటల్ మీదే విద్యా వ్యవస్థ ఆదారపడే అవకాశాలున్నందున భవిష్యత్ ను ఆలోచించి టి-సాట్ ప్రత్యేక ప్రణాళికను రూపొందించిందని వేణుగోపాల్ రెడ్డి మంత్రికి వివరించారు. ఇటీవలి కాలంలో 'ఆన్వల్ స్టూడెంట్ కాంపిటిషన్స్-2025' పేరుతో టి-సాట్ నిర్వహించిన పోటీలు గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు, అధికార యంత్రాంగాన్ని భాగస్వాములను చేయడమే అందుకు ఉదాహారణ అని గుర్తుచేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించబోయే నూతన విద్యా విధానంలో టి-సాట్ ను సైతం భాగస్వామిని చేస్తే డిజిటల్ కంటెంట్ అందించడంలో రాష్ట్ర ప్రభుత్వానికి టి-సాట్ డిజిటల్ సహకారాన్ని అందించడానికి సిద్దంగా ఉందన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఐటి శాఖ పరిధిలో ఉన్న టి-సాట్ నూతన విద్యావిధాన రూపకల్పనంలో భాగస్వామిని చేసేలా చూడాలని కోరారు. మంత్రిని కలిసిన సందర్భంగా సీఈవో వేణుగోపాల్ రెడ్డి వెంట టి-సాట్ ఎగ్జుక్యూటీవ్ డైరెక్టర్ ఎండీ సాదిక్ ఉన్నారు.

## భద్రతా లోపాలున్నా విమానాలు నడిపిన పైలట్లు


మొదటిపేజీ తరువాయి..

వాటిని పట్టించుకోకుండా విమానాలను నడిపినందుకు ఈ నోటీసులు పంపింది. దీనిపై రెండు వారాల్లోగా వివరణ ఇవ్వాలని ఆదేశించింది. ముఖ్యంగా ఢిల్లీ నుంచి టోక్యో వెళ్లిన %ూ×%-357, తిరుగు ప్రయాణంలో టోక్యో నుంచి ఢిల్లీ వచ్చిన %ూ×%-358 విమానాల నిర్వహణలో లోపాలు జరిగినట్లు డీజీసీఏ గుర్తించింది. ఈ విమానాలకు సంబంధించిన 'మినిమమ్ ఎక్విప్‌మెంట్ లిస్ట్' నిబంధనలకు అనుగుణంగా లేదని పేర్కొంది. ఇది కేవలం ఒక్కసారి జరిగిన పొరపాటు కాదని, గతంలోనూ వేరే సెక్టార్లలో ఇలాంటి ఉల్లంఘనలే జరిగాయని డీజీసీఏ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎయిర్‌క్రాఫ్ట్ రూల్స్, సివిల్ ఏవియేషన్ నిబంధనల ప్రకారం.. బాధ్యులైన పైలట్లపై ఎందుకు చర్యలు తీసుకోకూడదో చెప్పాలని ప్రశ్నించింది. మరోవైపు గత నెలలో ఢిల్లీ-ముంబై విమానం హ•ంజిన్ సమస్యతో వెనక్కి వచ్చిన ఘటనపైనా డీజీసీఏ విచారణ జరుపుతోంది. ఆ విమానం టేకాఫ్ అయిన కాసేపటికే రెండో ఇంజిన్‌లో ఆయిల్ ప్రెజర్ జీరోకి పడిపోవడంతో పైలట్లు వెంటనే ఆ ఇంజిన్‌ను షట్ డౌన్ చేసి ఢిల్లీలో సురక్షితంగా ల్యాండ్ చేశారు. బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ విమానాల్లో వరుసగా సాంకేతిక లోపాలు తలెత్తుతున్నా వాటిని నడపడంపై డీజీసీఏ ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఈ ఘటనలన్నింటిపైనా డైరెక్టర్ ఎయిర్ సేఫ్టీ పర్యవేక్షణలో లోతైన దర్యాప్తు కొనసాగుతోంది.

## పోలీసులకు న్యూ ఇయర్ పురస్కారాలు ప్రకటన

మొదటిపేజీ తరువాయి..

సర్వోన్నత సేవా పతకానికి ఇంటెలిజెన్స్ విభాగంలో సబ్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న మహేష్ కుమార్ లఖాని ఎంపికయ్యారు. ఇందుకు గాను ఆయనకు రూ.5 లక్షల రివార్డు అందజేయనున్నారు. ఈ మేరకు హెూం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆనంద్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇతర పోలీసు అధికారులకు 7 శౌర్య పతకాలు, 53 కఠిన సేవా పతకాలు, 16 మహోన్నత సేవా పతకాలు, 94 ఉత్తమ సేవా పతకాలు, 459 సేవా పతకాలను ప్రభుత్వం ప్రకటించింది.



## పాలమూరుపై ఉత్తమ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్

మొదటిపేజీ తరువాయి..

చేసినట్లు భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం చెప్పిందన్నారు. నీటి వాటాలపై అసెంబ్లీలో శుక్రవారం చర్చ జరగనున్న దృష్ట్యా 'నీళ్లు-నిజాలు' అంశంపై ప్రజాప్రతినిధులకు అవగాహన కోసం మంత్రి ఉత్తమ్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, పలువురు మంత్రులు పాల్గొన్నారు. ఏపీ చేపట్టిన రాయలసీమ ఎత్తిపోతల ప్రాజెక్టు, ఇతరపథకాలపై ఉత్తమ్ వివరణ ఇచ్చారు. పాలమూరు ప్రాజెక్టు కోసం గత ప్రభుత్వం రూ. 27 వేల కోట్లు ఖర్చు చేసినా ఒక్క ఎకరానికి కూడా నీళ్లు ఇవ్వలేదు. ఇప్పుడు ఆ ప్రాజెక్టు పూర్తి చేయడానికి రూ.80 వేల కోట్లకుపైగా కావాలి. రూ.80వేల కోట్ల ప్రాజెక్టుపై రూ.27వేల కోట్లు ఖర్చు చేస్తే 90 శాతం పూర్తయినట్టా? మేం వచ్చాక రూ.7 వేల కోట్లు ఖర్చు చేశాం. కాంగ్రెస్ ప్రభుత్వం తట్టెడు మట్టి తీయలేదని ప్రతిపక్షం దుష్ప్రచారం చేస్తోందని ఉత్తమ్ మండిపడ్డారు.

## ఎమ్మెల్యేకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కార్యదర్శి, సర్పంచ్

– మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చిన బీజేపీ కార్యదర్శి, సర్పంచ్



నిర్మల్, జనవరి 01 (ప్రజాజ్యోతి) : హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర బీజేఎల్పి నేత, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సరం సందర్భంగా పుష్ప గుచ్ఛం అందించి శాలువాతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బిజెపి జిల్లా కార్యాలయ కార్యదర్శి, సర్పంచ్ రాచకొండ సాగర్, సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ అంకం శ్రీనివాస్ తదితరులు ఉన్నారు. గ్రామ అభివృద్ధి పనుల కొరకై మరియు పలు అంశాలపై చర్చించడం జరిగింది. వారు సానుకూలంగా స్పందిస్తూ గ్రామాభివృద్ధి కొరకు తోడ్పాటును అందిస్తారని తెలపడం జరిగింది.

# జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలుతెలిపిన జిల్లా ఎస్పీ






నిర్మల్, జనవరి 01 (ప్రజాజ్యోతి) : నిర్మల్ జిల్లా పోలీసు కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల పాల్గొని కేకులు కట్ చేసి పోలీసు అధికారులు, సిబ్బందికి ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గత సంవత్సరంలో జిల్లా పోలీసు శాఖ సమర్థవంతంగా విధులు నిర్వర్తించి శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజల మన్ననలు పొందిందని అన్నారు.నూతన సంవత్సరంలో కూడా ప్రజలకు మరింత చేరువయ్యే పోలీసింగ్, నేర నియంత్రణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, మహిళలు మరియు పిల్లల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు.

పోలీసు అధికారులు, సిబ్బంది అంకితభావంతో విధులు నిర్వహిస్తూ జిల్లా అభివృద్ధికి, ప్రజల శాంతి భద్రతలకు తోడ్పడాలని ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల తో పాటు, అడిషనల్ ఎస్పీ ఉపేందర్ రెడ్డి, భైంసా ఏ ఎస్పీ రాజేష్ మీనా, నిర్మల్ ఏ ఎస్పీ సాయి కిరణ్, సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ ఐలు, డిపిఓ, సిబ్బంది పాల్గొన్నారు.

## సీనియర్ ఎస్పీగా పదోన్నతి పొందిన జిల్లా ఎస్పీ

– అభినందించి శుభాకాంక్షలు తెలియజేసిన పలువురు ఉన్నతాదికారులు, అధికారులు, సిబ్బంది



నిర్మల్, జనవరి 01 (ప్రజాజ్యోతి) : నిర్మల్ జిల్లా ఎస్పీగా విధులు నిర్వహిస్తున్న డా.జి.జానకి షర్మిల సీనియర్ ఎస్పీ గా పదోన్నతి పొందిన సందర్భంగా జిల్లా పోలీసు యంత్రాంగం, పలువురు ఉన్నతాధికారులు, అధికారులు మరియు సిబ్బంది జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజాభద్రత, పోలీస్ వ్యవస్థలో చేపట్టిన సమర్థవంతమైన చర్యలను ప్రశంసిస్తూ, భవిష్యత్తులో కూడా మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు, ప్రజల భద్రతకు, పటిష్ట చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రజలకు అందుబాటులో ఉండే పోలీసింగ్ విధానాన్ని కొనసాగిస్తూ, మహిళలు, పిల్లలు, వృద్ధుల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని, నేర నియంత్రణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత విస్తృతంగా వినియోగిస్తామని పేర్కొన్నారు. జిల్లా ప్రజల సహకారంతోనే శాంతియుత వాతావరణాన్ని కొనసాగించగలమని, చట్ట విరుద్ధ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని డా. జి.జానకి షర్మిల స్పష్టం చేశారు.

## ఐఎన్టీయూసీ నాయకులు ఎల్లప్పుడూ కార్మిక వర్గానికి అండగా నిలవాలి

– సమస్యల పరిష్కారానికి మరింత అంకితభావంతో కృషి చేయాలి

– బి.జనక్ ప్రసాద్ ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్



మంచిర్యాల, 1, జనవరి (ప్రజా జ్యోతి) : ఐఎన్టీయూసీ నాయకులు ఎల్లప్పుడూ సింగ ఒణి కార్మిక వర్గానికి అండగా నిలిచి, వారి సమస్యల పరిష్కారానికి మరింత అంకితభావంతో కృషి చేయాలని ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్, తెలంగాణ రాష్ట్ర మినిమమ్ వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ సూచించారు. నూతన సంవత్సరం సందర్భంగా గురువారం ఐఎన్టీయూసీ సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు సారథ్యంలో, ఐఎన్టీయూసీ నాయకులు, శ్రేణులు బి.జనక్ ప్రసాద్‌ను అయన స్వగృహం రసూల్‌పల్లిలో సాదరంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ కూడా ఐఎన్టీయూసీ నాయకులకు, అధికారులకు, కార్మికులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, కార్మికుల ప్రయోజనాలే ప్రధాన లక్ష్యంగా, ఐఎన్టీయూసీ శ్రేణులు సమిష్టిగా యూనియన్ బలోపేతానికి నిరంతరం కృషి చేయాలన్నారు. అలాగే, ఈ నూతన సంవత్సరంలో కార్మికుల అపరిష్కృత దీర్ఘకాలిక సమస్యలపై ప్రభుత్వంతో సానుకూల చర్చలు నిర్వహించి, సాధ్యమైనంత త్వరగా పరిష్కారానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

# కోర్టు భవన నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలి

బార్ అసోసియేషన్ అధ్యక్షులు మంత్రరాజం సురేష్



ఖానాపూర్ జనవరి 1 (ప్రజాజ్యోతి) : ఖానాపూర్ పట్టణంలో అద్దె భవనంలో అరకొర వసతులతో కొనసాగుతున్నదున, సొంత కోర్టు భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఖానాపూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మంత్రరాజ్యం సురేష్ సంబంధిత గురువారం వినతి పత్రం సమర్పించారు అలాగే రెగ్యులర్గా జడ్జిని కూడా నియమించాలని ఈ సందర్భంగా కోరారు.నిర్మల్ పోర్ట్ ఫోలియో, హై కోర్టు జడ్జి జస్టిస్ సుజనా, హై కోర్టు జస్టిస్ కోర్టు భవనాల నిర్మాణం కమిటీ మెంబెర్ జస్టిస్ విజయసేన రెడ్డి లతో బార్ అసోసియేషన్ అధ్యక్షులు మంత్రారాజం సురేష్ క్లుప్తంగా స్థలము ఇతరత్రా సదుపాయాలు సిబ్బంది వివరాలను వివరించారు. సిబ్బంది సంఖ్య కేసుల సంఖ్య పెరిగడం, విద్యుత్ పవర్ జనరేటర్ ఇ-కోర్టుల పరికరాలు వంటి పరికరాలు మంజూరు కావడం వల్ల ఇరుకైన అద్దె భవన నిర్వాహణలో తీవ్రమైన ఇబ్బందులు కలుగుతున్నాయని అన్నారు కక్షిదారులు ఉండడానికి ప్రస్తుత బిల్డింగ్ సరిపోనన్దున దీని కారణంగా ఇప్పుడు ఎపిపిఓ ఛాంబర్ కోసం ఒక అదనపు గదిని బార్ అసోసియేషన్ వ్యక్తిగతంగా నెలవారీ అద్దెను చెల్లిస్తోంది. ఇ-కోర్టుల యంత్రాన్ని కూడా నిష్క్రియలో ఉంచారు. ఇంకా కక్షిదారులు ప్రస్తుత ప్రైవేట్ భవనంలో సమస్యలను ఎదుర్కొంటున్నారు. అందువల్ల ప్రస్తుతం విశాలమైన భూమిలో కోర్టు శాశ్వత భవనం నిర్మాణం చాలా అవసరమని అన్నారుఅన్నారు న్యాయవ్యవస్థ బార్ అసోసియేషన్ అనేక ప్రయత్నాల మేరకు, జిల్లా కలెక్టర్ ప్రో నెం: %జూ%1/4621/2015 తేదీ 14-06-2023 ప్రకారం ఖానాపూర్ టౌన్ వద్ద ఉన్న కొంపురం భీమ్ చౌరస్తాలో గల డబుల్ బెడ్ రూమ్ కాలనీలో 5 ఎకరాల భూమిని కేటాయించడం జరిగింది అన్నారు అలాగే ఖానాపూర్ తహసీల్దారు ఎల్ఆర్ నెం: బి/409/2023 తేదీ 08-12-2023 ప్రకారం సరిహద్దులను



నిర్ణయించడం జరిగిందని తెలిపారు అట్టి 5 ఎకరాల బహిరంగ భూమిలో సజావుగా సాగడానికి కక్షిదారుల ప్రజల ప్రయోజనాల దృష్ట్యా కేటాయించిన 5 ఎకరాల భూమిలో జూనియర్ సివిల్ జడ్జి శాశ్వత ప్రభుత్వ భవనాన్ని నిర్మించడానికి నిధులను మంజూరు చేయడానికితగిన చర్యలు తీసుకోవాలని విన్నపించగా సానుకూలముగా స్పందించారని సురేష్ అన్నారు ఈ కార్యక్రమంలో న్యాయవాదులు నేరెళ్ల సత్యనారాయణ రామోజీ వేణుగోపాల్ ఎర్ర రవి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నూతన సంవత్సరంలో మంచి పారిశ్రామిక సంబంధాలను నెలకొల్పాలి

– రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధిస్తూ,కార్మికులకు సంక్షేమ కార్యక్రమాలు అందించాలి

– తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు



మంచిర్యాల, 1, జనవరి (ప్రజా జ్యోతి) : ఈ నూతన సంవత్సరంలో మంచి పారిశ్రామిక సంబంధాలను నెలకొల్పుతూ, రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధిస్తూ, కార్మికులకు అందియవలసిన సంక్షేమ కార్యక్రమాలు అందించాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టిబిజికేఎస్) నాయకులు యాజమాన్యాన్ని కోరారు. నూతన సంవత్సరం సందర్భంగా గురువారం తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం యూనియన్ ఆధ్వర్యంలో శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ ఎం.శ్రీనివాస్ ను మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. శ్రీరాంపూర్ ఏరియాలో ఈ 2026 సంవత్సరంలో అధిక ఉత్పత్తి సాధించి ఇచ్చిన టార్గెట్‌ను అధిగమించాలని ఈ సందర్భంగా జి.ఎంను కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి, ఏరియా వైస్ ప్రెసిడెంట్ బండి రమేష్, సెంట్రల్ జాయింట్ సెక్రటరీ పానుగంటి సత్తయ్య, సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ అన్వేష్ రెడ్డి ,సెంట్రల్ నాయకులు ఎండి లాల అహ్మద్, బ్రాంచ్ సెక్రటరీలు గడ్డం మహిపాల్ రెడ్డి,వెంగల కుమారస్వామిలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# సమ్మక్క - సారక్క జాతర ఏర్పాటు పనుల్లో ఎటువంటి సమస్య ఉండకుండా చేయాలి

మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు





మంచిర్యాల, 1, జనవరి (ప్రజాజ్యోతి) : మంచిర్యాల నియోజకవర్గం మంచిర్యాల పట్టణంలో ఈ నెల 28,29,30 తేదీలలో జరిగే సమ్మక్క - సారక్క జాతర సందర్భంగా మంచిర్యాల గోదావరి నది వద్ద ఏర్పాటు పనుల్లో ఎటువంటి సమస్య ఉండకుండా చేయాలని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు అన్నారు. మంచిర్యాల గోదావరి నది తీరాన మూడు రోజుల పాటు జరిగే సమ్మక్క సారలక్క జాతర ఏర్పాట్ల పనులపై సంబంధిత వివిధ శాఖల అధికారులతో మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు గురువారం సమీక్ష సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ, వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది ఉండదని తెలిపారు. అధికారులకు పలు సూచనలను ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు..

## సింగరేణియులకు 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు





మంచిర్యాల, 1, జనవరి (ప్రజా జ్యోతి): కొత్త సంవత్సరంలో సింగరేణి మరిన్ని విజయాలు సాధించాలని ,ప్రతి ఒక్కరూ ఉత్పత్తి ,ఉత్పాదకత పెంపుదలకు కృషి చేయాలని సింగరేణి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ( కోల్ మూమెంట్ ) బి.వెంకన్న పిలుపునిచ్చారు. కేకును కత్తిరించి సింగరేణియులకు తమ శుభాకాంక్షలు తెలిపారు.

2026 నూతన సంవత్సరం సందర్భంగా హైదరాబాద్ సింగరేణి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో, జనరల్ మేనేజర్ కోఆర్డినేషన్, మార్కె టింగ్‌లు పాల్గొన్నారు. అలాగే కొత్తగూడెం ప్రధాన కార్యాలయంలో సంస్థ డైరెక్టర్లు ఎల్వి సూర్య నారాయణ, కె.వెంకటేశ్వర్లు. టి శ్రీనివాస్ కేకును కత్తిరించి ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు.

# కేజీబీవీ ఎస్ఓలపై చర్యలు తీసుకోవాలి

- కేజీబీవీ గురుకులాలపై ప్రత్యేక దృష్టి అవసరం
- వాంకిడి కేజీబీవీ ఎస్ఓను బదిలీ చేయాలి
- కేజీబీవీల్లో నిర్లక్ష్యంతో విద్యార్థుల అవస్థలు
- డివైఎఫ్ఐ-కెవిపిఎస్ ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్‌కు వినతి

ఆసిఫాబాద్ టౌన్ జనవరి 01 ప్రజా జ్యోతి : ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న కేజీబీవీ గురుకుల పాఠశాలల్లో సరైన పర్యవేక్షణ లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని డివైఎఫ్ఐ, కెవిపిఎస్ నాయకులు ఆరోపించారు. కేజీబీవీలపై ఉన్నత ప్రత్యేక అధికారి పర్యవేక్షణ లోపించడంతో ఎస్ఓలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. పాఠశాలల్లో నిర్దేశిత మెనూ అమలు చేయకపోవడం, నాణ్యమైన పౌష్టికాహారం అందించకపోవడంతో విద్యార్థులు అనారోగ్యానికి గురై ఆస్పత్రిపాలవుతున్నారని పేర్కొన్నారు. కొన్ని చోట్ల జ్వరాలతో విద్యార్థులు మృతి చెందుతున్న ఘటనలు కూడా చోటుచేసుకున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వాంకిడి మండలంలోని కేజీబీవీ ఎస్ఓ విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ మానసికంగా మాటలతో వేధిస్తున్నారని ఆరోపిస్తూ గత నెలలో విద్యార్థులు తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించినట్లు తెలిపారు. సంబంధిత ఎస్ఓను తొలగించి బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు డివైఎఫ్ఐ, కెవిపిఎస్ ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి గారికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గొడిసెల కార్తీక్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్, జిల్లా నాయకులు వడ్లూరి మల్లేష్ పాల్గొన్నారు.



## ఏఐటియుసి ఆర్ కే-5 ఫిట్ అసిస్టెంట్ సెక్రటరీగా రంగిశెట్టి శ్రీనివాస్




మంచిర్యాల, 1, జనవరి (ప్రజా జ్యోతి) : సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఆర్కే ఫై గని అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీగా రంగశెట్టి శ్రీనివాస్‌ను నియమించారు. గత కొంతకాలంగా ఐఎన్టీయూసీలో కీలకంగా పనిచేసిన రంగశెట్టి శ్రీనివాస్ గురువారం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు సీతారామయ్య సమక్షంలో చేరారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి గుర్తింపు కార్మిక సంఘంగా యాజమాన్యంతో చర్చించి కార్మికులకు సాధించిన హక్కులకు, కార్మికుల హక్కులకై యూనియన్ చేసే పోరాటాలకు ఆకర్షితులై యూనియన్ లో చేరడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్కే ఫై అసిస్టెంట్ ఫిట్ కార్యదర్శిగా నియమించడం జరిగిందని కార్మికుల సమస్యలపై నిరంతరంగా కృషి చేయాలని వారు ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ముస్కే సమ్మయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎస్కే బాజీ సైదా, సహాయ కార్యదర్శి మోత్కూరి కొమురయ్య, జిఎం కమిటీ చర్చల ప్రతినిధి బద్రి, ఫిట్ కార్యదర్శి గునిగంటి నర్సింగరావు నాయకులు సందీప్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మోసం చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకొని, న్యాయం చేయాలి



జన్నారం, జనవరి 1 (ప్రజాజ్యోతి) : ఆర్థికంగా మోసం చేయడమే కాకుండా ఉద్యోగం ఇప్పిస్తానని డబ్బులు తీసుకున్న వ్యక్తిపై చర్యలు తీసుకొని తనకు న్యాయం జరిగేలా చూడాలని జన్నారం మండల కేంద్రానికి చెందిన నందాల ప్రదీప్ కోరారు. మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ కార్యాలయంలో గురువారం రోజు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గంపల సృజన్ అనే వ్యక్తి 6 నెలల క్రితం పరిచయమయ్యాడు.నా స్నేహితుడిగా నమ్మిన ఆయన ఆర్థిక అవసరం ఉందని నా వద్ద చెప్పి నా క్రెడిట్ కార్డు ద్వారా రూపాయలు నాలుగు లక్షలు వాడుకున్నాడు.దానికి ప్రతి నెల రూపాయలు 50,000 కడుతున్నానని, అంతేకాకుండా మరొక క్రెడిట్ కార్డు ద్వారా రూపాయలు లక్ష వాడుకున్నాడు. ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా తిరిగి ఇవ్వలేదని అన్నాడు. అలాగే కెనడాల ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి గంపల సృజన్ మరియు ఇతరులు కలిసి తన వద్ద నుండి రూపాయలు 80 వేలు తీసుకున్నారని, ఆ ఉద్యోగం ఇప్పటివరకు రాలేదని, అలాగే ఆ డబ్బులు కూడా తిరిగి చెల్లించలేదని అన్నారు. ఇట్టి విషయంపై రామగుండం కమిషనరేట్ సైబర్ క్రైమ్ లో ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. డబ్బులు ఇవ్వమని ఎన్నిసార్లు అడిగినప్పటికీ స్పందించకుండా తప్పించుకుని తిరగడమే కాకుండా తన తప్పును కప్పిపుచ్చుకోవడానికి నాపై తప్పుడు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసును ఆన్లైన్లో పిటిషన్ దాఖలు చేశాడు. ఈ విషయం పైన కూడా స్థానిక పోలీస్ స్టేషన్లో మరియు ఆన్లైన్ సిటిజన్ పోర్టల్ ద్వారా చీటింగ్ మరియు మోసంపై ఫిర్యాదు చేశానని తెలిపారు. ప్రస్తుతం గంపల సృజన్ అనే వ్యక్తి పరారీలో ఉన్నాడని దర్యాప్తుకు సహకరించడం లేదని అన్నాడు. గంపల సృజన్ అనే వ్యక్తి తీసుకున్న డబ్బులకు సంబంధించి బ్యాంకు లావాదేవీలు, వివరాలు, క్రెడిట్ కార్డ్, ఈఎంఐ స్టేట్మెంట్లు ,చెల్లింపు రసీదులు, మరియు ఫిర్యాదు ఆధారాలు ఉన్నాయని అన్నారు. గంపల సృజన్ అనే వ్యక్తి తనను ఆర్థికంగా మోసం చేయడమే కాకుండా ఉద్యోగం ఇప్పిస్తానని మోసం చేయడం వల్ల తాను తీవ్ర ఆర్థిక నష్టానికి మానసిక ఒత్తిడికి మరియు సామాజిక వేధింపులకు గురవుతున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. తను మోసం చేసిన గంపల సృజన్ అనే వ్యక్తిని పట్టుకునేలా చేసి, తనకు న్యాయం జరిగేలా చూడాలని నందాల ప్రదీప్ మీడియాను కోరారు.

## ఈ నూతన సంవత్సరంలో సింగరేణి విశ్రాంత ఉద్యోగుల హక్కుల సమస్యల పరిష్కారానికి పోరాటాలు చేయాలి

– మంచిర్యాల జిల్లా సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సరం వేడుకలు

– పాల్గొన్న మాజీ కార్మిక శాఖ మంత్రి బోడ జనార్దన్



మంచిర్యాల, 1, జనవరి (ప్రజా జ్యోతి): ఈ నూతన సంవత్సరం లో సింగరేణి విశ్రాంత ఉద్యోగుల హక్కుల సమస్యల పరిష్కారానికి పోరాటాలు చేయాలని మంచిర్యాల జిల్లా సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు పిలుపు నిచ్చారు . నూతన సంవత్సరం- 2026 సందర్భంగా సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలను గురువారం నిర్వహించారు .మంచిర్యాల జిల్లా కేంద్రంలో సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో 2026 నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా 2025 పాత సంవత్సరనికి విడుకోలు పలుకుతూ 2026 నూతన సంవత్సరనికి స్వాగతం తెలుపుతూ కేక్ కట్ చేసి ఒకరికొకరు ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకుని కేక్ తినిపించుకున్నారు. ఈ సందర్భంగా పలువురు విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు మాట్లాడుతూ, ఈ నూతన సంవత్సరం లో సింగరేణి విశ్రాంత ఉద్యోగుల హక్కు ల సాధన కు సమస్యల పరిష్కారానికి పోరాటాలు చేయాలని విశ్రాంత కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా మాజీ కార్మిక శాఖ మంత్రి బోడ జనార్దన్ , అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి పూదరి నర్సయ్య, నాయకులు బోడ రాజమౌళి , బూర్ల జ్ఞాని , లక్ష్మీ నారాయణ గౌడ్ , రాధ కృష్ణ , రాజేశం , నారాయణ , జి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సింగరేణి విశ్రాంత ఉద్యోగుల ఐక్యత వర్ధిలాలని, కరువు భత్యం తో కూడిన 50 శాతం కోల్ మైన్స్ పెన్షన్ పెంచేవరకు పోరాడుదామని ,2016 నుండే పెరిగిన గ్రాడ్యుటీ ఇవ్వాలని, సిపిఆర్ఎంఎస్ హెల్త్ కార్డు వైద్యానికి సింగరేణి ఉద్యోగులకు కూడా 25 లక్షల వరకు చెల్లించాలని నినాదాలు చేశారు.

## జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను పకడ్బందీగా నిర్వహించాలి

- జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల పోస్టర్, కరపత్రికలు, స్టిక్కర్ లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి ప్రతినిధి, జనవరి 1 (ప్రజా జ్యోతి): జనవరి ఒకటి నుంచి ప్రారంభం కానున్న జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాలను వనపర్తి జిల్లాలో అత్యంత సవ్యంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం కలెక్టర్ తన ఛాంబర్ లో జిల్లా రోడ్డు రవాణా అధికారులతో కలిసి జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల అవగాహన గోడ పత్రికలు, కర దీపికలు, స్టిక్కర్ లను కలెక్టర్ ఆవిష్కరించారు. జనవరి 1 నుంచి నెల రోజుల పాటు నిర్వహించే రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు షెడ్యూల్ ప్రకారం సవ్యంగా నిర్వహించాలని





సూచించారు. రోజుకో కార్యక్రమం చొప్పున ప్రతి రోజు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. పాఠశాలలు, కళాశాలలు, ప్రధాన కూడళ్లలో రోడ్డు భద్రత ట్రాఫిక్ నిబంధనల పై విద్యార్థులు, యువత, వాహనదారులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆటో డ్రైవర్లు, లారీ డ్రైవర్లు, పాఠశాలల మేనేజ్మెంట్ బస్సు డ్రైవర్లకు రోజుకొక సంఘం వారిగా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. జనవరి 8న కలెక్టరేట్ నుండి ట్యాంక్ బండ్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించి లఘు నాటికలు ఏర్పాటుకు ప్రణాళికలు చేశారు. జనవరి 9వ తేదీన జిల్లాలోని అందరు లారీ డ్రైవర్లకు, 13న ఆటో డ్రైవర్లకు, జనవరి 19న తుఫాన్, ఇతర లైట్ గూడ్స్ వెహికల్ డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు, చికిత్స క్యాంప్ లు నిర్వహించేందుకు షెడ్యూల్ ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ద్విచక్ర వాహన దారులకు హెల్మెంట్ ధరించడం వల్ల కలిగే ప్రయోజనాల పై ఒకరోజు అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను ప్రణాళిక ప్రకారం నిర్వహించి అవగాహన సదస్సులు విజయవంతం చేయాలని కలెక్టర్ రోడ్డు రవాణ అధికారిని ఆదేశించారు. జిల్లా రోడ్డు రవాణా అధికారి మానస, జిల్లా పౌర సంబంధాల అధికారి పి. సీతారాం, వెహికిల్ ఇన్స్పెక్టర్, సిబ్బంది తదితరులు పోస్టర్ ఆవిష్కరణలో పాల్గొన్నారు.

## "తాగునీటి సమస్యను పరిష్కరించాలి.

-వెల్లటూర్. గ్రామ పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం బీజేపీ, టీఆర్ఎస్ నాయకులు

-9, 10వ వార్డుల్లో నీటి ఎద్దడి ప్రజల సమస్యలపై ప్రతిపక్షం గళం

చిన్నంబావి,జనవరి 1 (ప్రజాజ్యోతి) చిన్నంబావి మండల కేంద్రంలోని వెల్లటూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని 9వ, 10వ వార్డుల్లో నెలకొన్న తాగునీటి సమస్యను.తక్షణమే.పరిష్కరించాలని ప్రతిపక్ష నాయకులు డిమాండ్ చేశారు.గ్రామ ప్రజల సమస్యలపై ప్రతిపక్షం ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తూనే ఉంటుందని అన్నారు ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు.ఈ మేరకు బీజేపీ రాష్ట్ర నాయకులు కురువ చిన్న మల్లయ్య, బీఆర్ఎస్ నాయకులు



పరమళ్ల ప్రకాష్ గురువారం గ్రామ పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం.అందజేశారు.గ్రామంలో పాత బోరు పూర్తిగా పాడైపోవడంతో ప్రజలు తాగునీటికోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.సమస్యకు శాశ్వత పరిష్కారంగా పాత బోరును డ్రిల్లింగ్ చేపట్టి మినీ వాటర్ ట్యాంక్ నిర్మించి గ్రామ ప్రజలకు తాగునీరు అందించాలని కోరారు.వినతిపత్రాన్ని స్వీకరించిన గ్రామ పంచాయతీ కార్యదర్శి ఈ అంశాన్ని గ్రామ సర్పంచ్ దృష్టికి తీసుకువెళ్లి త్వరలోనే సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు కురువ చిన్న మల్లయ్య మాట్లాడుతూ.తాగునీరు లేక గ్రామం ప్రజల నెలలుగా సమస్య ఉన్నా అధికారులు పాలకులు పట్టించుకోవడం లేదని.విమర్శించారు. బీఆర్ఎస్ నాయకుడు పరమళ్ల ప్రకాష్ మాట్లాడుతూ. అధికారులు వెంటనే స్పందించి నీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జోగు మదిలెట్టి, బండారి వెంకటేష్, బోరెల్లి రవికుమార్, పి. కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పార్టీ శ్రేణులు

మహబూబ్‌నగర్ జనవరి 01 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్ నగర్ నగరంలోని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సర శుభాకాంక్షలతో పార్టీ శ్రేణులు, సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్లు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్



ఆనంద్ కుమార్ గౌడ్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ పుష్పగుచ్ఛం అందించారు. పార్టీ బలోపేతం, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యలపై ఈ సందర్భంగా సంక్షిప్తంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## డ్రైవింగ్ ను సామాజిక బాధ్యతగా గుర్తిస్తేనే ప్రమాదాల నివారణ:జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

గద్వాల జనవరి01(ప్రజా జ్యోతి ప్రతినిధి): వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ ను వ్యక్తిగత అనుభవంగా కాకుండా సామాజిక బాధ్యతగా గుర్తించినప్పుడే ప్రమాదాలను నివారించవచ్చని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ అన్నారు.జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని రవాణా శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన కరపత్రాలను గురువారం కలెక్టర్ తన ఛాంబర్ లో సంబంధిత అధికారులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,రహదారి ప్రమాదాల బారినపడిన వారిపై ఆధారపడ్డ కుటుంబ సభ్యులు ఇంటి యజమాని మరణిస్తే ఎంత ఆవేదనకు గురవుతారో ఆలోచించాలన్నారు.ఏటా అనారోగ్యాల కారణంగా మరణించే వారి సంఖ్య కన్నా రహదారి ప్రమాదాల్లో మృతి చెందే వారే ఎక్కువగా ఉంటుండడం ఆందోళన కలిగిస్తోందన్నారు.రహదారి భద్రతపై చాలామందికి అవగాహన లేకపోవడం, నిర్లక్ష్య డ్రైవింగ్ తో ప్రమాదాల బారిన పడుతున్నారని తెలిపారు.



రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం ఏటా జనవరి నెల మొత్తం వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తోందన్నారు.ప్రజలు రహదారి నియమాలను పాటిస్తూ,సురక్షిత ప్రయాణాలు చేసేందుకు రోడ్డు భద్రత మాసోత్సవాలు దోహదపడతాయని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఆర్టీఓ కృష్ణారెడ్డి,ఎంవీఐ రాములు, వెంకట్రామి రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లపై ప్రతి ప్రాణం విలువైనదే — అవగాహనతోనే ప్రమాదాలకు చెక్

- జనవరి నెలంతా రోడ్డు భద్రత మాసోత్సవాలు
- ప్రజల్లో జాగృతి పెంపే లక్ష్యం

మహబూబ్‌నగర్ జనవరి 01 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో 37వ రోడ్డు భద్రతా మాసోత్సవాలను అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మధుసూదన్ నాయక్ పచ్చజెండా ఊపి అధికారికంగా ప్రారంభించారు. రోడ్డు భద్రతా నినాదాలు, పోస్టర్లతో అలంకరించిన ప్రచార వాహనాన్ని ప్రారంభించిన అనంతరం, ఆయన మాట్లాడారు. రవాణా శాఖ ఆధ్వర్యంలో జనవరి 1 నుంచి 31 వరకు నెలరోజులపాటు రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రాంతీయ, జాతీయ రహదారులపై ప్రయాణించే ప్రజలకు ప్రమాదాల నివారణపై చైతన్యం కల్పించడం ఈ మాసోత్సవాల ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. రోడ్డు భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం వల్ల ప్రతి ఏడాది వేలాది మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, కార్ డ్రైవర్లు సీటుబెల్ట్ తప్పనిసరిగా ఉపయోగించాలంటూ సూచించారు.

ఈ సందర్భంగా రోడ్డు భద్రతా నినాదాలతో కూడిన కరపత్రాలను అదనపు కలెక్టర్ విడుదల చేశారు. ఆర్‌టీఓ అధికారి రఘు ఆధ్వర్యంలో అధికారులు రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేశారు. ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించి ప్రమాదాలను నివారించాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి వాహనదారుడు హెల్మెట్, సీటుబెల్ట్ వినియోగంతో పాటు డ్రైవింగ్ లైసెన్స్, ఫిట్‌నెస్ సర్టిఫికేట్, ట్యాక్స్ రసీదు, బీమా పత్రాలు తప్పనిసరిగా వెంట ఉంచుకోవాలని సూచించారు. మైనర్ పిల్లలకు వాహనాలు నడపనివ్వవద్దని తల్లిదండ్రులను ఆయన కోరారు.





ఈ కార్యక్రమంలో డీటీఓ రఘు కుమార్, ఎంవిఐ వాసుదేవరావు, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రుబీనా పర్వీన్, ఖాజా అలిమొద్దిన్ ఖాన్, రఘు బాబు, ప్రవీణ్ కుమార్, రవాణా శాఖ సిబ్బంది, కలెక్టరేట్ సిబ్బంది, వాహనదారులు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## "ప్రజాసేవ పథంలో కొత్త సంకల్పం - నూతన సంవత్సర వేడుకల్లో మెరిపించిన మహబూబ్‌నగర్ జిల్లా పోలీస్ శాఖ"

- సీనియర్ ఎస్పీగా పదోన్నతి పొందిన డి. జానకి ఐపీఎస్‌కు సిబ్బంది శుభాకాంక్షలు

మహబూబ్‌నగర్ జనవరి 01 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్‌నగర్ జిల్లా పోలీస్ కవాతు మైదానంలో నూతన సంవత్సర వేడుకలను గురువారం జిల్లా పోలీస్ శాఖ ఘనంగా నిర్వహించింది. జిల్లా ఎస్పీ దరా వత్ జానకి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సబ్‌స్టాఫ్, సిబ్బంది భారీ ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గత సంవత్సరంలో జిల్లా పోలీస్ శాఖ ఎదుర్కొన్న సవాళ్లు, సాధించిన విజయాలను పునస్మరించుకున్నారు. కొత్త సంవత్సరంలో మరింత క్రమశిక్షణ, నిబద్ధత, బాధ్యతతో విధులు నిర్వహించాలని పోలీసు సిబ్బందికి పిలుపునిచ్చారు. ప్రజలకు నిష్పక్షపాతంగా, పారదర్శకంగా సేవలు అందించడం పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని, శాంతిభద్రతల పరిరక్షణలో అప్రమత్తతతో వ్యవహరించాలని సూచించారు. ప్రజలతో స్నేహపూర్వక వాతావరణం నెలకొల్పుతూ, వారి సమస్యలపై సానుకూల దృక్పథంతో స్పందించాలని సిబ్బందిని ఆహ్వానించారు. అదే విధంగా, నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని జిల్లా ఎస్పీ డి. జానకి సీనియర్ ఎస్పీగా పదోన్నతి పొందిన నేపథ్యంలో పోలీస్ అధికారులు, సిబ్బంది అందరూ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఆమె నాయకత్వంలో జిల్లా పోలీస్ శాఖ మరింత సమర్థవంతంగా ప్రజాసేవలో ముందుకు సాగుతుందనే నమ్మకం వ్యక్తం చేశారు. జిల్లా అభివృద్ధి, భద్రతలో కీలక పాత్ర పోషిస్తూ, కొత్త సంవత్సరంలో మరింత ప్రజాపక్షంగా పనిచేయాలని జిల్లా పోలీస్ శాఖ సంకల్పం వ్యక్తం చేసింది.





ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎన్.బి. రత్నం, ఏఆర్ అదనపు ఎస్పీ సురేశ్ కుమార్, డీఎస్పీలు వెంకటేశ్వర్లు, రమణారెడ్డి, గిరిబాబు, ఇన్‌స్పెక్టర్లు, సబ్‌ఇన్‌స్పెక్టర్లు మరియు జిల్లా పోలీస్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లాలో రోడ్డు భద్రత మాసోత్సవాలను నిర్వహించాలి

- జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో ప్రతి ఒక్కరు పాల్గొనాలి
-జిల్లాలో జనవరి 1 నుంచి రహదారి భద్రతా మాసోత్సవాలు
- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

నాగర్ కర్నూల్ జనవరి 1( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకుని నాగర్ కర్నూల్ కలెక్టరేట్ లోని తన ఛాంబర్లో జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన కరపత్రాలు, ఫ్లెక్సీలను నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆవిష్కరించారు. నాగర్‌కర్నూల్ కలెక్టరేట్‌లోని తన చాంబర్లో జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రహదారి భద్రతా కరపత్రాలను జిల్లా కలెక్టర్ గురువారం ఆవిష్కరించి, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా రోడ్డు భద్రత మాసోత్సవాలు నిర్వహిస్తున్నామని, జనవరి 1 నుంచి 31 వరకు రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామాల్లో రోడ్డు భద్రతపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించేలా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని సూచించారు. రవాణా శాఖ సూచనలను ప్రజలు తప్పనిసరిగా పాటించాలన్నారు. వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించడం ద్వారా అనేక విలువైన ప్రాణాలను కాపాడవచ్చనిఅ




న్నారు.ముఖ్యంగా హెల్మెట్ ధరించడం, మద్యం సేవించి వాహనం నడపకూడదు, రాంగ్ రూట్‌లో ప్రయాణించరాదు, అతివేగం నివారించాలన్నారు. జిల్లాలో ఫిట్నెస్ లేని వాహనాలపై, లైసెన్సులు లేకుండా వాహనాలు నడిపే చోదకులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆర్టీవోను కలెక్టర్ ఆదేశించారు. అలాగే పాఠశాలలు, కళాశాలల్లో రహదారి భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలను పూర్తిస్థాయిలో నివారించే విధంగా అధికారులు సమిష్టిగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు సహా ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా అధికారి చిన్న బాలు, రవాణా అధికారి కార్యాలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలిపిన డిపిఆర్ఓ

గద్వాల జనవరి 01(ప్రజా జ్యోతి ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ ని గురువారం డి పి ఆర్ ఓ అరేపుద్దీన్ ఆధ్వర్యంలో సిబ్బంది కలిసి పూల బొకే అందజేసి 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ



సందర్భంగా కలెక్టర్ వారిని అభినందిస్తూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉన్న సమాచార శాఖ మరింత బలవపేతంగా పనిచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో డిపిఆర్ఓ సిబ్బంది నాగేశ్వరి,రోహిత్,జావేద్,నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

## మహబూబ్‌నగర్ ఎస్పీ డి. జానకి ఐపీఎస్‌కు సెలక్షన్ గ్రేడ్ పదోన్నతి

2013 బ్యాచ్ ఐపీఎస్ అధికారి - జూనియర్ అడ్మిన్ గ్రేడ్ నుంచి పదోన్నతి, నేటి నుంచే అమల్లోకి

మహబూబ్‌నగర్ జనవరి 01 ( ప్రజా జ్యోతి బ్యూరో ) తెలంగాణ రాష్ట్ర 2013 బ్యాచ్‌కు చెందిన ఐపీఎస్ అధికారి, ప్రస్తుతం మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీగా విధులు నిర్వహిస్తున్న దరావత్ జానకి జూనియర్ అడ్మినిస్ట్రేటివ్ గ్రేడ్ నుంచి సెలక్షన్ గ్రేడ్‌కు పదోన్నతి లభించింది. ఈ పదోన్నతి 01-01-2026 నుండి అమలులోకి



వచ్చినట్లు అధికారిక ఉత్తర్వులు వెలువడ్డాయి, దీంతో గురు వారం నుంచే ఎస్పీ జానకి సెలక్షన్ గ్రేడ్ హోదాలో జిల్లా ఎస్పీగా తన బాధ్యతలను కొనసాగిస్తున్నారు. జిల్లా పోలీస్ వ్యవస్థలో సమర్థవంతమైన పరిపాలన, క్రమశిక్షణతో కూడిన సేవలందిస్తున్న అధికారి గా దరావత్ జానకి కు ఈ పదోన్నతి లభించింది.

## సెలెక్షన్ గ్రేడ్ కు పదోన్నతి పొందిన జోగులాంబ గద్వాల ఎస్పీ టి.శ్రీనివాసరావు

గద్వాల జనవరి 01(ప్రజా జ్యోతి ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర 2013 బ్యాచ్‌కు చెందిన ఐపీఎస్ అధికారి,జోగుళాంబ గద్వాల్ జిల్లా ఎస్పీగా విధులు నిర్వహిస్తున్న టి. శ్రీనివాసరావుకి జూనియర్ అడ్మినిస్ట్రేటివ్ గ్రేడ్ నుండి సెలక్షన్ గ్రేడ్‌కు పదోన్నతి లభించింది.ఈ పదోన్నతి గురువారం అనగా 01-01-2026 నుండి అమలులోకి వచ్చినట్లు అధికారిక ఉత్తర్వులు వెలువడ్డాయి.ఈ సందర్భంగా గురువారం నుంచే జిల్లా ఎస్పీ సెలక్షన్ గ్రేడ్ హోదాలో విధులు నిర్వహిస్తారు.ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో



నిర్వహించిన అభినందన కార్యక్రమంలో అదనపు ఎస్పీ కె.శంకర్, గద్వాల్ డిఎస్పీ వై.మొగులయ్య,ఏఆర్ డిఎస్పీ నరేందర్ రావు,ఏవో సతీష్ కుమార్, ఆర్ఐలు వెంకట్,హరీష్,గద్వాల్–అల్లంపూర్–శాంతినగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్లు టంగుటూరి శ్రీను,రవిబాబు,టాటా బాబు,స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రెడ్డి, సీసీఎస్ ఇన్స్పెక్టర్ రవి,భరోసా ఎస్సై తారక,ఐటీ సెల్,సైబర్,డిసీఆర్బి,స్పెషల్ బ్రాంచ్, క్లూస్ టీం తదితర విభాగాల అధికారులు,సిబ్బంది,అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్సైలు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## సమన్వయంతో ప్రజా సేవలకు కట్టుబడి పని చేయాలి: ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్‌నగర్ జనవరి 01 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్‌నగర్ నగరంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని, ఆర్డీవో నవీన్ ఆధ్వర్యంలో అధికారులు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా



కలుసుకుని పుష్పగుచ్ఛం అందజేస్తూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రభుత్వ పథకాలను ప్రజలకు సమర్థవంతంగా చేరవేసే విషయంలో అధికారుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ప్రజాప్రయోజనాలను కేంద్రంగా చేసుకుని సమన్వయంతో పనిచేయడం ద్వారా మాత్రమే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. అధికారులు బాధ్యతాభావంతో విధులు నిర్వర్తించాలని సూచించారు. తదుపరి మాట్లాడిన ఆర్డీవో నవీన్, ఎమ్మెల్యే మార్గదర్శకత్వంలో ప్రభుత్వ కార్యక్రమాలను మరింత ప్రభావవంతంగా అమలు చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. ప్రజలకు వేగవంతమైన, పారదర్శక పరిపాలన అందించడమే తమ లక్ష్యమని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు బి. శ్రీనివాసులు, ఘన్సీరాం, నయాబ్ తహసీల్దార్లు దేవేందర్, శ్యాంసుందర్ రెడ్డి, ఆర్ఐ సుదర్శన్, సర్వేయర్ రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ సిద్దిపేట జాతీయ రహదారిపై అధికారుల నిర్లక్ష్యం

- నత్తనడకన సాగుతున్న రోడ్డు పనులు
- ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు.. ప్రమాదాలు మరణాలు
- బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మన్నూర్తి శ్రీకాంత్ యాదవ్



**ఎల్కతుర్తి జనవరి 01 (ప్రజా జ్యోతి) :** ఎల్కతుర్తి మీదుగా వెళ్లే మెదక్ సిద్దిపేట జాతీయ రహదారి గత కొద్ది నెలలుగా అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారిందని ఎల్కతుర్తి బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మన్నూర్తి శ్రీకాంత్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ, రహదారి విస్తరణ మరమ్మతు పనులు నత్తనడకన కొనసాగుతుండడంతో నడిరోడ్డుపై కంకర విస్తరించి వాహనాదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రోడ్డు పనులు పూర్తి చేయకుండా నిర్లక్ష్యంగా వదిలివేయడంతో ద్విచక్ర వాహనాలు ఆటోలు కార్లు తరచూ ప్రమాదాల బారిన పడుతున్నాయని ఇప్పటికే పలువురు గాయపడడంతో పాటు ప్రాణాలు కోల్పోయిన ఘటనలు కూడా చోటు చేసుకున్నాయని ఆరోపించారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో సరైన సూచిక బోర్డులు హెచ్చరికలు లేకపోవడం వల్ల ప్రమాదాల సంఖ్య రోజురోజుకు పెరుగుతోందని అన్నారు. ఈ రహదారిపై నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తున్నప్పటికీ సంబంధిత ఆర్ అండ్ బి అధికారులు పనులపై పర్యవేక్షణ చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. ఇదే పరిస్థితి కొనసాగితే రానున్న రోజుల్లో మరిన్ని ప్రాణ నష్టాలు జరిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

తక్షణమే రోడ్డు పనులు వేగవంతం చేసి నడిరోడ్డుపై ఉన్న కంకరను తొలగించి ప్రయాణికుల భద్రతకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆర్ అండ్ బి అధికారులను మన్నూర్తి శ్రీకాంత్ యాదవ్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజలతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## కొత్తూరు పాఠశాలను సందర్శించిన గ్రామ సర్పంచ్

**– కందికట్ల స్వప్న సంతోష్**



**రాయపర్తి జనవరి 1 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని కొత్తూరు గ్రామ సర్పంచ్ కందికట్ల స్వప్న సంతోష్ పాఠశాలకు కు మధ్యాహ్న భోజన విషయంలో వచ్చిన సమస్యను పరిష్కరించడానికి పాఠశాలకు విచ్చేసి స్కూల్లో తరగతి బోధన జరుగుతున్న తీరును పరిశీలించారు. ఉపాధ్యాయులకు విద్యార్థులకు తమ సూచనలు సలహాలు చేశారు ఇట్టి కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు చిర్రనాగరాజు, దొమ్మటి రమేష్ గారు తాటికాయల భాస్కర్ నాగరాణి గారు మరియు ఉపాధ్యాయ బృందం గ్రామ పెద్దలు మహిళా సంఘాల సభ్యులు పాల్గొనడం జరిగింది.

## నూతన సంవత్సరం ప్రజలందరికీ జీవితాలలో వెలుగులు తీసుకురావాలి

**– మాజీ ఎంపీపీ అనిమిరెడ్డి**



**రాయపర్తి జనవరి 1 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలోగురువారం ఈ కొత్త సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగులు తీసుకురావాలని కోరుకుంటూ రాయపర్తి బీఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయంలో మండల పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మండల ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి అనంతరం రాయపర్తి మండల అధికారులు అయిన తహసీల్దార్, ఎస్ఐను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపినా రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, గజావెల్లి ప్రసాద్, ముద్రబోయిన సుధాకర్, ఎండీ అక్బర్, కాసబోయిన రాజు, సంకినేని ఎల్లస్వామి, చందు సతీష్, ఎండీ యూసఫ్, బండారి అశోక్, జీవన్, ఐత రవి, చందు లక్ష్మన్, గారే నరేష్, ఐత జంపి, గారే విష్ణు, కిషన్, పిల్లి రమాకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టిఆర్ఎస్ సోషల్ మీడియా నాయకులు శ్రీధర్ జన్మదిన వేడుకలు



**రాయపర్తి జనవరి 1 ప్రజా జ్యోతి :** రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు గురువారం బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా నాయకులు, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ప్రియా శిష్యుడు నేతవత్ శ్రీధర్ జన్మదినం సందర్భంగా బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, గజావెల్లి ప్రసాద్, ముద్రబోయిన సుధాకర్, ఎండీ అక్బర్, కస్రబోయిన రాజు, సంకినేని ఎల్లస్వామి, చందు సతీష్, ఎండీ యూసఫ్, బండారి అశోక్, జీవన్, ఐత రవి, చందు లక్ష్మన్, ఉబ్బని కిషోర్, గారే నరేష్, ఐత జంపి, గారే విష్ణు, కిషన్, పిల్లి రమాకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## మైలారంలో నూతన యానమార్ ట్రాక్టర్‌ను ప్రారంభించిన యాదవ రెడ్డి



**రాయపర్తి జనవరి 1 ప్రజా జ్యోతి :** రాయపర్తి మండలం మైలారం గ్రామంలోగురువారం బీఆర్ఎస్ మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి కి చెందిన నూతన యాన్ మార్ ట్రాక్టర్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ పరుపాటి యాదవ రెడ్డి, రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, మండల పార్టీ నాయకులు గజావెల్లి ప్రసాద్, ఆశ్రఫ్ పాషా, సంకినేని ఎల్లస్వామి, కోలా సంపత్, చందు లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్**







**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జనవరి 01 (ప్రజా జ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో నూతన సంవత్సరం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ పోలీస్ సిబ్బందిని ఉద్దేశించి ప్రసంగించారు. పోలీస్ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు నూతన సంవత్సరంలో ఆరోగ్యంతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆయన శుభాకాంక్షలు తెలిపారు.ప్రజలకు జవాబుదారీతనంతో వ్యవహరించడమే పోలీస్ విధి అని పేర్కొంటూ, సీనియర్ అధికారులుగా ప్రజల అంచనాలకు అనుగుణంగా పనిచేయాలని సూచించారు. సమాజంలో మంచి, చెడు వ్యక్తులు ఉన్నప్పటికీ, నిర్దోషులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇబ్బంది పెట్టకుండా చట్టబద్ధంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా టీమ్‌వర్క్‌తో, ఒక కుటుంబంలా ఐక్యతతో, పూర్తి కమిట్‌మెంట్‌తో విధులు నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నరేష్ కుమార్, భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు, కాటారం డీఎస్పీ సూర్యనారాయణ, వర్టికల్ డీఎస్పీ నారాయణ, సీఐలు, ఆర్ఐలు, అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్సైలు, డీపీఓ సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత మహోత్సవాల వాల్ పోస్టర్ ఆవిష్కరణ - జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జనవరి 01 (ప్రజా జ్యోతి) :** జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన రోడ్డు భద్రత మహోత్సవాల వాల్ పోస్టర్, కరపత్రికలను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ గురువారం ఐడిఓసి కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు. రోడ్డు భద్రతను సరదాగా తీసుకోవద్దని, చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణాంతక ప్రమాదాలకు దారితీస్తుందని హెచ్చరించారు. ముఖ్యంగా అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించడం వంటి చర్యలు ప్రమాదాలకు ప్రధాన కారణాలు అవుతున్నాయని పేర్కొన్నారు.వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం, వేగ నియంత్రణ, రహదారి సంకేతాల పాటన వంటి భద్రతా నియమాలను అనుసరించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం జనవరి మాసం మొత్తాన్ని జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు నిర్వహిస్తోందని తెలిపారు. రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఓ సంధాని మహ్మద్, ఎక్సైజ్ ఈఎస్ శ్రీనివాస్, ఇరిగేషన్ ఈఈ ప్రసాద్, ఉద్యాన అధికారి సునీల్, యువజన సర్వీసులు శాఖ అధికారి రఘు, ట్రైని డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి,రవాణా శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు

**: జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 01 (ప్రజాజ్యోతి) :** జిల్లా ప్రజలకు నూతన ఆంగ్ల సంవత్సరాది శుభాకాంక్షలను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ గురువారం తెలియజేశారు. ఆంగ్ల నూతన సంవత్సరం ప్రారంభం అయిన సందర్బంగా వివిధ శాఖలకు చెందిన అధికారులు, వారి సిబ్బంది కలెక్టర్ ని కలిసి పేద విద్యార్థులకు అవసరమగు వస్తువులను కలెక్టర్ కి అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాను అభివృద్ధి పథంలో నిలిపేందుకు, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో తోడ్పాటు అందిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు, మీడియా ప్రతినిధులకు, ప్రజల కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు.



## గాడి పెల్లి పెంటయ్య పార్థివ దేహానికి కాంగ్రెస్ నాయకుల నివాళి

**– ఈదుల కంటి రవీందర్ రెడ్డి**



**రాయపర్తి జనవరి 1 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం,మైలారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గాడిపెల్లి పెంటయ్య ,ఆనారోగ్యంతో మరణించగా వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించిన రాయపర్తి మండల కాంగ్రెస్ పార్ట అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి,బ్లాక్ అధ్యక్షుడు హామ్య నాయక్, వర్ధన్నపేట ఏఎంసి వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, మాజీ టి పి సి సి కార్యదర్శి బిల్లా సుధీర్ రేడ్డి గ్రామ సర్పంచ్ చిర్ర వేణు ఉపసర్పంచ్ లేతాకుల రత్నాకర్ రెడ్డి నాయకులు బీరం వెంకటరెడ్డి వార్డు మెంబర్ చిర్ర వెన్నెల అంబేద్కర్ గాడి పెల్లి వెంకన్న సోషల్ మీడియా కోఆర్డినేటర్ చిర్ర శ్రీధర్ గబ్బెట యాకయ్య,బచ్చలి యాకయ్య మరియు స్థానిక కార్యకర్తల తదితరులు పాల్గొన్నారు.

## భద్రకాళి అమ్మవారిని దర్శించిన ఎమ్మెల్యే నాయిని



**హనుమకొండ జిల్లా ప్రతి నిధి, జనవరి 1, (ప్రజాజ్యోతి) :** నూతన సంవత్సరం–2026 సందర్భంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి సకుటుంబ సమేతంగా భద్రకాళి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో సంప్రదాయ బద్ధంగా ఘన స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనానంతరం తీర్థప్రసాదాలు అందజేసి మంత్రోచ్ఛారణతో ఆశీర్వాదాలు ఇచ్చారు. అమ్మవారి కృపాకటాక్షాలతో నూతన సంవత్సరం జిల్లా ప్రజలందరికీ అష్టైశ్వర్యాలు, సుఖశాంతులు కలగాలని, ప్రజా ప్రభుత్వ పాలనలో ప్రజలకు మరింత మెరుగైన పాలన అందించే శక్తిని అమ్మవారు ప్రసాదించాలని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

## కేటీఆర్, హరీశ్‌రావుకు శుభాకాంక్షలు తెలిపిన నాగుర్ల



**పరకాల, జనవరి 1, (ప్రజాజ్యోతి) :** ఆంగ్ల నూతన సంవత్సరం–2026 సందర్భంగా బి.ఆర్.ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావులను తెలంగాణ భవన్‌లో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు, మాజీ వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, బి.ఆర్.ఎస్ నాయకులు బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన సోద



**పరకాల,జనవరి 1, (ప్రజా జ్యోతి) :** పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డికి పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. హనుమకొండలోని ఆయన నివాసంలో మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పరకాల మున్సిపల్ మాజీ కౌన్సిలర్ నల్లెల్ల అనిల్ కుమార్, పసుల రమేష్, బండి సదానందం గౌడ్, మార్క రఘుపతి గౌడ్, ఏకు రాజు, పంచగిరి జయమ్మ, దామ అనిల్, ఎండి ఆలీ తదితర నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన గ్రాండ్‌మాస్టర్ అర్జున్



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, జనవరి 1, (ప్రజాజ్యోతి) :** అంతర్జాతీయ చెస్ వేదికపై భారతదేశానికి గర్వకారణంగా నిలుస్తున్న గ్రాండ్‌మాస్టర్ అర్జున్ ఇరిగేసి హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఫిడే వరల్డ్ ర్యాపిడ్ చెస్ ఛాంపియన్‌షిప్‌లో కాంస్య పతకం సాధించి దేశానికి కీర్తి తీసుకువచ్చిన అర్జున్ ఇరిగేసిని జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించి, భవిష్యత్తులో మరిన్ని అంతర్జాతీయ విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అర్జున్ ఇరిగేసి తల్లిదండ్రులు డా.ఇరిగేసి శ్రీనివాస్ రావు జ్యోతి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఇ.వి. శ్రీనివాస్ రావు పాల్గొన్నారు.

## హరిహర క్షేత్రంలో 14వ వార్షికోత్సవం..

**18 కలశాలతో మహా పడిపూజ**



**పరకాల, జనవరి 1, (ప్రజా జ్యోతి) :** పరకాల పట్టణంలోని హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఆలయంలో 14వ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా 18 కలశాలతో మహా పడిపూజ జరగనుంది. ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమానికి పరకాల పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మహా పడిపూజలో పాల్గొని అయ్యప్ప స్వామి ఆశీస్సులు పొందాలని కమిటీ కోరింది. పడిపూజ అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే నాయిని దంపతులు



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, జనవరి 1, (ప్రజాజ్యోతి) :** 2026 నూతన ఆంగ్ల సంవత్సరాన్ని పురస్కరించుకుని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి దంపతులు హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా ప్రజల సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల అమలులో జిల్లా యంత్రాంగం చేపడుతున్న చర్యలను అభినందించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రజాప్రతినిధులు–అధికారుల సమన్వయం మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక మండలి సభ్యులు ఈ.వి. శ్రీనివాస్ రావు పాల్గొన్నారు.

## 22 వార్డుల ముసాయిదా ఎన్నికల జాబిత




**పరకాల, జనవరి 1, (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పరకాల పట్టణంలోని 22 వార్డులకు సంబంధించి ముసాయిదా ఎన్నికల జాబితాను సిద్ధం చేసి మున్సిపల్ కార్యాలయ నోటీసు బోర్డుపై ప్రచురించినట్లు పరకాల మున్సిపల్ కమిషనర్ సోమిరెడ్డి అంజయ్య తెలిపారు. జాబితాపై ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే లిఖితపూర్వకంగా సమర్పించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ టిపిఓ సుష్మతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## కున్సోత్ రమేష్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటు

**మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి**



**రాయపర్తి జనవరి 01 ప్రజా జ్యోతి :** పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి ఆదేశాల మేరకు గురువారం రాయపర్తి మండలంలోని వాంకుడోత్ తండాలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కునూసూత్ రమేష్ ఆనారోగ్యంతో మరణించగా వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన. టీపీసీసీ మాజీ సెక్రటరీ బిల్లా సుధీర్ రెడ్డి.రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి.బ్లాక్ అధ్యక్షుడు హామ్య నాయక్,కృష్ణా రెడ్డి మాచర్ల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కు పుష్పగుచ్ఛం అందించిన రమేష్

ఆలేరు జనవరి 1( ప్రజాజ్యోతి):
నూతన సంవత్సర సందర్భంగా ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని పటేల్ గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు భీమ గాని రమేష్ గురువారం మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఆలేరు మండల అధ్యక్షులు వెంకటేశ్వరరాజు తదితరులు పాల్గొన్నారు



## పెనుయేలు సంస్థ సేవలు అభినందనీయం

### సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్

మునగాల, జనవరి 1 (ప్రజాజ్యోతి):
మునగాల మండల కేంద్రంలో అతిపెద్ద క్రైస్తవ సంస్థగా గుర్తింపు పొందిన పెనుయేలు వర్షిప్ సెంటర్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు బిషప్ డాక్టర్ జె. సుదర్శనం నిర్వహిస్తున్న సామాజిక, ఆధ్యాత్మిక సేవలు ఎంతో అభినందనీయమని మునగాల గ్రామ సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్ అన్నారు.గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన పెనుయేలు



కుటుంబ నూతన సంవత్సర వేడుకలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, నూతన సంవత్సరంలో క్రైస్తవులందరూ సుఖసంతోషాలతో ఉండాలని, ఆత్మీయంగా కూడా ఎదగాల్సిన అవసరం ఉందని సూచించారు.సూర్యాపేట జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ మీడియా కన్వీనర్ జె.జె. సామ్యూల్ సన్ క్రైస్తవుల తరఫున ప్రస్తావించిన సమస్యలను పరిష్కరించేందుకు తాను కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. మండల కేంద్రంలో క్రైస్తవ భవన్ నిర్మాణానికి, క్రైస్తవుల స్మశాన వాటికకు ప్రహరీ గోడ నిర్మాణానికి, అలాగే రానున్న ఎన్నికల్లో మండలంలోని క్రైస్తవులకు కో%--%ఆప్షన్ పదవి కల్పించేందుకు ప్రయత్నిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెనుయేలు సంస్థ అధ్యక్షులు జె.జె. సామ్యూల్ సన్, జె. ప్రవీణ్, ఎం. రాజేష్, జి. ప్రభాకర్, లూకా, సుధాకర్, ఉదయ్, డాక్టర్ యశ్రోన్, సుదర్శన్, ఎలీషా, సమూయేలు, సంఘ పెద్దలు, సంఘ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాదాపు 2000 మందికి పైగా క్రైస్తవులకు అన్నదానం నిర్వహించారు.

## గ్రామ అభివృద్ధే ముఖ్య లక్ష్యం

### సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్

మునగాల, జనవరి 01 (ప్రజాజ్యోతి):
మునగాల గ్రామ అభివృద్ధే తన ముఖ్య లక్ష్యమని, దాని కోసం అహర్నిశలు కృషి చేస్తానని మునగాల గ్రామ సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్ మరోసారి నిరూపించారు. గ్రామంలోని సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు వార్డుల వారీగా 'నమస్తే మునగాల' కార్యక్రమాన్ని





నిర్వహించడమే కాకుండా, నూతన సంవత్సర తొలి రోజున పాలకవర్గంతో సాధారణ సమావేశాన్ని నిర్వహించి గ్రామాభివృద్ధిపై చర్చించారు. ఈ సమావేశం ద్వారా గ్రామ అభివృద్ధికి తన వంతు ముద్ర వేశారు. అనుక్షణం గ్రామ అభివృద్ధి కోసమే పరితపిస్తూ, ప్రజల సమస్యల పరిష్కారానికి ఇలాంటి సమావేశాలు నిర్వహించడం అభినందనీయమని పలువురు ప్రశంసల వర్షం కురిపించారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గంలోని వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కోసూరి సందీప్ పుట్టినరోజు సందర్భంగా అన్నదానం

సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 01(ప్రజాజ్యోతి):
సూర్యాపేట జిల్లా కేంద్రం మామిళ్ల గడ్డకు చెందిన యువ వ్యాపారవేత్త గోసూరి సందీప్ పుట్టినరోజు సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ ఫ్లైఓవర్ వద్ద గురువారం 300 మంది పేదలకు అన్నదాన వితరణ నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదానం నిర్వాహకులు మాట్లాడుతూ అన్నదానం మహాదానమని ప్రతి ఒక్కరూ సేవా భావాన్ని అలవరుచుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కోసూరి బాలయ్య,కోసూరి కరుణ,కోసూరి సైదులు,దస్తగిరి,పృథ్వి,షేక్ సైదులు పాషా,ఉపేందర్,బత్తుల సాయి,అభి,తదితరులు పాల్గొన్నారు.



# బాలెంల గ్రామాన్ని మోడ్రన్ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దేందుకు కృషి

### నూతన సంవత్సరం బాలెంలలో స్వఛ్ఛ భారత్ ఏర్పాటు చేయడం అభినందనీయం

### తెలంగాణ రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 01(ప్రజాజ్యోతి):
బాలెంల గ్రామాన్ని మోడ్రన్ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దేందుకు కృషి






చేస్తానని తెలంగాణ రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు.నూతన సంవత్సరం సందర్భంగా బాలెంల గ్రామంలో



స్వఛ్ఛభారత్ కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు. సూర్యాపేట మండలంలోని బాలెంల గ్రామంలో సర్పంచ్ గాలి మమత నగేష్ ఆధ్వర్యంలో స్వఛ్ఛభారత్ పరిశుభ్రత కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఎన్నో సంవత్సరంలో స్వఛ్ఛభారత్ పరిశుభ్రత కార్యక్రమాన్ని మా సొంత గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామ సర్పంచ్ గాలి మమత నగేష్ అభినందనలు తెలియజేస్తూ మరియు నూతనంగా ఎన్నికైనటువంటి గ్రామ సర్పంచులకు వార్డు సభ్యులకు మరియు బాలెంలగ్రామ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ స్వఛ్ఛభారత్ పరిశుభ్రత కార్యక్రమం ప్రారంభించి గ్రామంలోని మురుగు కాలువలు చెత్తాచెదారం లేకుండా అన్ని వీధులను శుభ్రం చేసి బాలెంల గ్రామాన్ని ఉత్తమమైన గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతామని తెలియజేశారు పాఠశాలలో 50 వేల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పటేల్ శ్రీధర్ రెడ్డి, బాలెంల గ్రామ కార్యదర్శి రాజు, డా. రామ్మూర్తి యాదవ్, గట్టు శ్రీనివాస్, షఫీ అలీ, భైరబోయిన శ్రీనివాస్, తండు శ్రీనివాస్ గౌడ్, యాట ఉపేందర్, మారపల్లి ప్రభాకర్, పటేల్ నర్సింహా రెడ్డి, గాలి నగేష్, మామిడి జంపయ్య, మామిడి తిరుమలయ్య, వార్డ్ మెంబర్లు, కాంగ్రెస్ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈరసరపు యాదగిరి గౌడ్ సేవలు ఎనలేనివి

గుండాల, జనవరి 01 (ప్రజా జ్యోతి):
గుండాల మండల కేంద్రంలో ఆలేరు





బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈరసరపు యాదగిరి గౌడ్ జన్మదినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సోదరుడు బీర్ల శంకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుండాల మండల ముద్దుబిడ్డ ఈరసరపు యాదగిరి గౌడ్ ప్రజా సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తున్న నాయకుడని కొనియాడారు.ఆలేరు నియోజకవర్గంలో ముఖ్యంగా గుండాల మండలానికి యాదగిరి గౌడ్ అందిస్తున్న సేవలు ఎనలేనివని తెలిపారు."బీర్ల ఐలయ్యకు ఇద్దరు సోదరులు మాత్రమే కాకుండా, మూడవ సోదరుడిగా ఈరసరపు యాదగిరి గౌడ్ ఉన్నారు" అంటూ ప్రశంసించారు. గత 25 సంవత్సరాలుగా బీర్ల ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారని పేర్కొన్నారు. ఆలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మోటకొండూర్, ఆలేరు మండలాల నుంచి వచ్చిన పార్టీ కార్యకర్తలు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాదగిరి గౌడ్‌ను గజమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు ధ్యాప కృష్ణ రెడ్డి, హజ్ కమిటీ నాయకులు ఎండి షరఫుద్దీన్, సిరాజుద్దీన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏలూరు రాంరెడ్డి, గుండాల గ్రామ సర్పంచ్ దేవన బోయిన ఐలయ్య, ఉపసర్పంచ్ ఆవుల ప్రసాద్, రామారం సర్పంచ్ మచ్చ నాగిరెడ్డి, మర్పడిగా సర్పంచ్ గూడబ్ కుమార్, గంగాపురం సర్పంచ్ కాశీ మంజుల ఆంజనేయులు, నూనెగూడెం సర్పంచ్ మద్దెపురం కొండమ్మ పరశురాములు, బండ కొత్తపల్లి సర్పంచ్ గద్వాల ఉపేందర్, వస్తా కొండూరు సర్పంచ్ లింగాల అనిల్ కుమార్, కొమ్మాయిపల్లి సర్పంచ్ తాండ్ర నారాయణస్వామి, మండల పార్టీ నాయకులు పొడి శెట్టి వెంకన్న, భాస్కర్, రామచంద్రయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు అన్నెపర్తి యాదగిరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని ఈరసరపు యాదగిరి గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## రాష్ట్ర స్థాయి సైన్ ఫెయిర్ కు స్మార్ట్ అగ్రికల్చర్ ప్రాజెక్ట్ ఎంపిక

సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 01(ప్రజాజ్యోతి):
సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నెంబర్ 2 విద్యార్థి వై.సాయి కృష్ణ గైడ్ టీచర్ అంకతి వెంకన్న ఆధ్వర్యంలో ఇటీవల హుజూర్ నగర్ లో జరిగిన సైన్ ఫెయిర్ లో ప్రదర్శించిన స్మార్ట్ అగ్రికల్చర్ ప్రాజెక్ట్ రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ కు ఎంపికైంది.ఈ



సందర్భంగా ఉపాధ్యాయులు అంకతి వెంకన్న ప్రాజెక్ట్ పనితీరును వివరించారు.వర్షాలు తక్కువగా కురిసినప్పుడు,నీటి కొరత ఉన్నప్పుడు నీటిని పొదుపుగా వాడుకోవడంతో పాటు విద్యుత్ శక్తిని పొదుపు చేయడం కోసం ఈ ప్రాజెక్టు తయారు చేయడం జరిగిందని అన్నారు.వ్యవసాయ క్షేత్రంలో తేమ ఉన్నట్లయితే మోటార్ ఆటోమేటిక్ గా ఆఫ్ అవుతుందని, వ్యవసాయ క్షేత్రంలోని సాయిల్ లో తేమ లేకుండా ఉంటే మోటర్ ఆటోమేటిగ్ గా ఆన్ అవుతుందన్నారు.దీనివల్ల నీటి,విద్యుత్ వృధాను నివారించవచ్చని తెలిపారు.ఈ ప్రాజెక్టు వల్ల రైతుల యొక్క సమయాన్ని పొదుపు చేయడంతోపాటు ఇతర పనులకు వినియోగించుకోవచ్చని అన్నారు.ఈ నెల 7నుండి కామారెడ్డిలో జరుగనున్న రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్ లో ఈ ప్రాజెక్టును ప్రదర్శించనున్నట్లు తెలిపారు.

## న్యాయమూర్తులు- న్యాయవాదుల సమ్మేళనంగా నూతన సంవత్సరం

### కోదాడ కోర్టులో నూతన ఏడాదికి శుభారంభం

కోదాడ టౌన్,జనవరి 01(ప్రజా జ్యోతి):
బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోదాడ కోర్టు ఆవరణలో నూతన సంవత్సర



వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి కె. సురేష్ న్యాయవాద సింబల్,న్యాయదేవత బొమ్మతో రూపొందించిన కేక్‌ను కట్ చేసి న్యాయవాదులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ గతంలో జరిగిన లోపాలను సరిదిద్దుకుని నూతన సంవత్సరంలో వృత్తిపరంగా మరింత ముందుకు సాగాలని సూచించారు. అనంతరం జూనియర్ సివిల్ జడ్జి ఎం.డి. ఉమర్ మాట్లాడుతూ. న్యాయవాద వృత్తిలో నిరంతర అధ్యయనం ఎంతో అవసరమని, కక్షిదారుల పక్షాన న్యాయపోరాటంలో ముందుండాలని అన్నారు. అదే సమయంలో ఆరోగ్యం పట్ల శ్రద్ధ



వహించాలని సూచించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన బార్ అసోసియేషన్ అధ్యక్షులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి నూతన సంవత్సరం అందరికీ శుభప్రదంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం న్యాయమూర్తులను బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పూల బొకేలు, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మేకల వెంకట్రావు, దేవబత్తిని నాగార్జునరావు, పాలేటి నాగేశ్వరరావు, తమ్మినేని హనుమంతరావు, రంజాన్ పాషా, సాధు శరత్ బాబు, శ్రీనివాసుల శ్రీనివాస్, చింతకుంట్ల రామిరెడ్డి, గట్ల నర్సింహారావు, కె.ఎల్.ఎన్. ప్రసాద్, వి. రంగారావు, అదనపు ప్రభుత్వ అభియోగ అధికారి సిలివేరు వెంకటేశ్వర్లు, ప్రభుత్వ అభియోగ అధికారి సంపేట సుధాకర్, ఎస్కే రహీం, బెల్లంకొండ గోవర్ధన్, రాజు, పాషా, వెంకటేశ్వర్లు, తాటి మురళి, హేమలత, రియాజ్, పెద్దబ్బాయి, ఆవుల మల్లిఖార్జున్, బాలనర్సయ్య, శిల్ప, బండి వీరభద్రరావు, పిడతల హనుమంతరావు, రేణు, సంధ్య, సాక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంటెస్టెడ్ కౌన్సిలర్ కి సన్మానం

ఆలేరు జనవరి 1 ( ప్రజా జ్యోతి ):
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో ఆరో వార్డులో నూతనంగా ఎన్నికైన యూత్ అధ్యక్షులుగా మరల సాయి , ఉ



పాధ్యక్షులుగా వల్లపు క్రాంతి , ఎన్నికైన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసి కాంటస్టేడ్ కౌన్సిలర్ అంగడి ఆంజనేయులు తో సమావేశం నిర్వహించి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మరల భాష, వల్లపు వెంకటేష్, రాగల విజయ్, దండుగుల అశోక్, గొలుసుల ఉపేందర్, వెంకటేష్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ ను కలిసిన కాంగ్రెస్ నేతలు

ఆలేరు జనవరి 1 ( ప్రజా జ్యోతి ):
నూతన సంవత్సరం ప్రారంభం అయిన సందర్భంగా ఆలేరు పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నేతలు గురువారం ప్రభుత్వ విప్ ను కలిసి



నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. శాలువాతో సన్మానించి ఫ్లవర్ బొకే ని అందించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ఆలేరు ప్రజలందరికీ మంచి జరగాలని భగవంతుని కోరుకుంటున్నాను అని చెప్పారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు కాంగ్రెస్ కార్యకర్తలు కలిసికట్టుగా పని చేయాలన్నారు. ఆలేరు నియోజకవర్గ ప్రజలకు కాంగ్రెస్ కార్యకర్తలకు అఖిలపక్ష నాయకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు. తెలిపారు. ఉదయాన్నే చల్లని చలిలో ఆలేరు. ఎండి సలీం మాజీ సర్పంచ్ చింతకింది మురళి బిజిన భాస్కర్ దూడల రాజు గౌడ్ తనను కలవడానికి రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఆలేర్ పట్టణంలో పార్టీని బలోపేతం చేయాలని సూచించారు.

## ఎంఎల్సీ శంకరన్న కు ఘన సన్మానం

మిర్యాలగూడ, జనవరి 01,( ప్రజాజ్యోతి ):




తెలంగాణ రాష్ట్ర ఆదివాసీ కాంగ్రెస్ రాష్ట్ర చైర్మన్ గా నియామకం అయినా శాసన మండలి సభ్యుడు,మాజీ డీసీసీ అధ్యక్షుడు కేతవత్ శంకర్ నాయక్ ను బంజారా ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో మిర్యాలగూడ లో గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శంకర్ నాయక్ మాట్లాడుతూ గిరిజనుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.గిరిజన తెగలోని అన్ని వర్గాల ప్రజల సమస్యలను తెలుసుకొని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకవెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.ముఖ్యంగా బంజారా ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను శాసన మండలిలో చర్చించి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి చొరవ తీసుకుంటానని హామీనిచ్చారు.అనంతరం 2026 నూతన సంవత్సరం కేక్ ను కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సైదా నాయక్,లక్ష్మణ్ నాయక్,రవి నాయక్, వెంకన్న నాయక్,మాజీ మండల విద్యాధికారి బాలాజీ నాయక్, ప్రధానోపాధ్యాయులు ధర్మ నాయక్,గోపి నాయక్,బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్,మక్లా నాయక్, నెహ్రూ నాయక్,శ్రీనివాస్ రావు, కృష్ణ కాంత్,సైదులు తదితరులు పాల్గొన్నారు.

# మూడోసారి నమ్మకం ఉంచి గెలిపించిన గౌరారం గ్రామస్తులకు రుణపడి ఉంటా

ఇందల్వాయి( ప్రజా జ్యోతి న్యూస్) జనవరి. 1
ఇందల్వాయి మండల కేంద్రంలోని గౌరారం గ్రామానికి చెందిన ముదిరాజ్ ముద్దుబిడ్డ ఇమ్మడి గోపి మూడోసారి ఘన విజయం సాధించిన సందర్భంగా గ్రామంలో హర్షిత రేఖలు . ఈ సందర్భంగా గౌరవ గ్రామానికి చెందిన ముదిరాజ్ కులస్తులు ఆయనను ఘనంగా



సన్మానించారు. ముదిరాజ్ కుల పెద్దలు యువకులు కలిసి ఇమ్మడి గోపిని శాలువతో పూలమాలేసి సత్కరిం చి స్వీట్లు తినిపిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. మూడోసారి కూడా సర్పంచిగా ఎన్నిక కావడం ఆయన ప్రజల మధ్య ఉన్న నమ్మకానికి నిదర్శనమని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇమ్మడి గోపి మాట్లాడుతూ తనపై మరోసారి విశ్వాసం ఉంచిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. గౌరవరం గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని ముందుకు సాగుతానని ఆమె ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గౌరారం ముదిరాజ్ కులస్తులు మరియు పెద్దలు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# యానంపల్లి ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్గా ఎల్ సురేందర్ బాధ్యతలు స్వీకరణ

ఇందల్వాయి( ప్రజా జ్యోతి న్యూస్) జనవరి. 1
ఇందల్వాయి మండల కేంద్రంలోని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రవి మోహన్ బట్ ఆధీనంలో. నిర్మల్ నుంచి ఇందల్వాయి రేంజ్ పరిధిలోనియానంపల్లి ఫారెస్ట్ అడవి శాఖ సెక్షన్ ఆఫీసర్గా ఎల్ సురేందర్ బాధ్యతలు స్వీకరించినారు 1.1.2026 నాడు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ వద్ద




అధికారికంగా చార్జి తీసుకున్న అట్లు రవి మోహన్ బట్ తెలిపారు. యానంపల్లి సెక్షన్ పరిధిలో అడవి సంరక్షణ అక్రమ దుండగుల తరలింపు నిరోధయం వాన ప్రాణాల పరిరక్షణతో పాటు ప్రభుత్వ అడవి విధానాలను క్షేత్రస్థాయిలో సమర్థంగా అమలు చేయడమే తన ప్రధాన లక్ష్యమని ఎల్ సురేందర్ ఈ సందర్భంగా తెలిపారు. అడవి శాఖ అభివృద్ధి కార్యక్రమాల్లో స్థానిక ప్రజలు సహకారంతో ముందుకు సాగుతానని అడవి సంపద పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతానని ఆయన పేర్కొన్నారు.

# మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మోత్కూర్ నవీన్ గౌడ్

ఇందల్వాయి ( ప్రజా జ్యోతి న్యూస్) జనవరి. 1
ఇందల్వాయి మండల కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ నాయకులకు రైతులకు నాతోటి సోదరులకు సోదరిమణులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్



పార్టీమండల అధ్యక్షుడు మోత్కూరి నవీన్ గౌడ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన నూతన సంవత్సరం ప్రతి కుటుంబానికి ఆరోగ్యం ఆనందం శాంతి అభివృద్ధి తీసుకురావాలని ఆకాంక్షించారు రైతులకు మంచి పంటలు గ్రామాలకు సంపద సంతోషాలు నింపాలని ఆయన కోరుకున్నారు. మండల అభివృద్ధి ప్రజల క్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు నవీన్ గౌడ్ రానున్న రోజుల్లో ప్రజల సమస్యలు పరిష్కారానికి మరింత కృషి చేస్తామని హామీ ఇచ్చారు మండలంలోని అన్ని గ్రామాలు అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు గ్రామాల పెద్దలకు ప్రతి ఒక్కరికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

# రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన

కామారెడ్డి ప్రతినిధి జనవరి 01. (ప్రజాజ్యోతి):
మాచారెడ్డి మండల కేంద్రంతో పాటు పాల్వంచ మండలంలో గల ప్రైవేట్ పాఠశాలలు సెయింట్ జాన్స్. ఆర్ ఆర్ హై స్కూల్,శ్రీ కాకతీయ,అబాకస్ పాఠశాలలో రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు విద్యార్థులు తల్లిదండ్రులకు రోడ్డు ప్రమాదాల గురించి హెల్మెట్ ధరించడం గురించి సీట్ బెల్ట్ ధరించడం గురించి విద్యార్థులు తల్లిదండ్రులకు తెలియజేయాలని సూచించారు అలా తెలియజేయడం వల్ల తల్లిదండ్రులు పిల్లల మాటలను గౌరవించి రోడ్డు భద్రత నియమాలను పాటిస్తారని తెలిపారు రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మరియు కామారెడ్డి జిల్లా రవాణా శాఖ అధికారులైన రఫీ, ఇర్షాద్ ఏఎంవిఐ పాల్గొని విద్యార్థులకు ట్రాఫిక్ సిగ్నల్స్ రోడ్డు ప్రమాదాలు రోడ్డు భద్రతా వారోత్సవాల గురించి వివరించారు అలాగే పాఠశాలల యాజమాన్యాలకు విద్యార్థుల భద్రత గురించి బస్సుల గురించి పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఆర్ నరేందర్ రెడ్డి , సెయింట్ జాన్స్ శ్రీకాంత్ గౌడ్,శ్రీ కాకతీయ రాంరెడ్డి అబాకస్ రఘు తదితరులు పాల్గొన్నారు.




# భీమాకోరేగావ్ యుద్ధ వీరుల స్ఫూర్తితో అణిచివేత, ఆధిపత్యానికి వ్యతిరేకంగా పోరాడుదాం

ఆర్మూర్,జనవరి 1(ప్రజాజ్యోతి):
ఆర్మూర్ దళిత, అణగారిన ప్రజల హరించివేయబడిన న్యాయమైన హక్కులు,ఆత్మగౌరవం కొరకు భీమా కోరేగావ్ మహర్ యుద్ధ వీరుల పోరాటస్ఫూర్తితో పోరాడుదామని దళిత సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. గురువారం ఆర్మూర్ మండల కేంద్రంలో భీమా కోరేగావ్ 208వ శౌర్య దివస్‌ని ఆల్ మాల స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు అంగరి ప్రదీప్ ఆధ్వర్యంలో భీమాకోరేగావ్ విజయ్ దివస్‌ను ఘనంగా నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ చౌక్‌లో వివిధ దళిత సంఘాల నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం భీమా కోరేగావ్‌లో 1818 జనవరి 1న జరిగిన యుద్ధంలో వీరమరణం పొంది అమరులైన మహర్ సైనికుల అమరవీరుల స్తూపం వద్ద ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాదిగ సంఘాల యునైటెడ్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు కొక్కెర భూమన్న, సామాజిక ఉద్యమకారుడు ములనివాసి మాల,అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు డి లింగన్న,వికాస్ లు మాట్లాడుతూ రెండవ బాజీరావు పీష్వాల సైన్యంపై మహర్ రెజిమెంట్ పోరాట యోధుల యుద్ధ విజయానికి చిహ్నమే భీమాకోరేగావ్ శౌర్య దివాస్ అని 500మంది మహర్ వీరులు, 28వేల మంది పీష్వా బ్రాహ్మణ సైన్యంతో మహారాష్ట్ర లోని పునా పట్టణానికి 30 కిలోమీటర్ల దూరంలో కోరేగావ్



గ్రామంలో భీమా నది ఒడ్డున భీకర యుద్ధం చేసి విజయం సాధంచారని వివరించారు.మహర్ వీరుల స్ఫూర్తితో మనువాదనికి వ్యతిరేకంగా పోరాడుతామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు అనంతరం బుద్ధవందన చేసి యోధులకు జోహార్లు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాల మహానాడు సెక్రెటరీ పులి గంగాధర్,చిటుమాల నగేష్,మాదిగ సంఘాల యునైటెడ్ ఫ్రంట్ నాయకులు గంగోని స్వామి, ఎర్రోళ్ల మల్కాన్న, సాయన్న,రొడ్డ గంగాధర్,సాయిరాం,రాజు,మాన్వి,నాయకులు ఇందరపు రాజు,బుద్ధిస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ యూనివర్సిటీ డైరీ-క్యాలెండర్ ఆవిష్కరణ

## నూతన సంవత్సరంలో వర్సిటీ ప్రతిష్ట పెంపొందించాలి: వైస్ ఛాన్సలర్ ఆచార్య టి. యాదగిరి రావు

నిజామాబాద్ రూరల్, జనవరి, 1 (ప్రజా జ్యోతి):
నూతన సంవత్సరం ఉద్యోగులందరి జీవితాల్లో




సుఖసంతోషాలు, శాంతి నెలకొనాలని తెలంగాణ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య టి. యాదగిరి రావు ఆకాంక్షించారు. ఈ ఏడాది ఉద్యోగులు మరింత ఐక్యంగా, సమన్వయంతో పనిచేసి విశ్వవిద్యాలయ ప్రతిష్టను మరింత పెంచాలని ఆయన కోరారు.గురువారం తన చాంబర్‌లో రిజిస్ట్రార్ యాదగిరితో కలిసి తెలంగాణ యూనివర్సిటీ నూతన డైరీ, క్యాలెండర్‌లను ఆయన ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్సిటీ సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ ఏడాది విడుదల చేసిన డైరీలోవిశ్వవిద్యాలయానికి సంబంధించిన ముఖ్యమైన సమాచారం, విద్యా కార్యక్రమాల వివరాలు, అకడమిక్ క్యాలెండర్‌తో పాటు ఉద్యోగులకు ఉపయోగపడే అనేక అంశాలు పొందుపరిచినట్లు తెలిపారు.
"ఇది కేవలం ఒక డైరీ మాత్రమే కాదు... మన సమిష్టి కృషికి, మన ప్రగతికి, నిరంతర శ్రమకు ప్రతీక" అని ఆయన పేర్కొన్నారు. టీచింగ్, నాన్‌టీచింగ్ సిబ్బంది సమన్వయంతో, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో తెలంగాణ యూనివర్సిటీని రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలపాలనే లక్ష్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. డైరీ రూపకల్పనలో కృషి చేసిన పబ్లికేషన్ సెల్ సిబ్బందిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలోపబ్లికేషన్ సెల్ డైరెక్టర్ డా. సత్యనారాయణ రెడ్డి, ఆడిట్ సెల్ డైరెక్టర్ ఆచార్య జి. చంద్రశేఖర్,పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య కే. సంపత్ కుమార్,యూజీసీ కోఆర్డినేటర్ ఆంజనేయులు,డీన్లు ఆచార్య లావణ్య, ఆచార్య అపర్ణ, ఆచార్య రాంబాబు, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సిహెచ్. ఆరతి, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, ఔట్సోర్సింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాల ఆధ్వర్యంలో సర్పంచ్-ఉపసర్పంచ్ సన్మానం

రాజంపేట జనవరి 01 (ప్రజా జ్యోతి):
రాజంపేట మండల కేంద్రంలోని రాజంపేట గ్రామంలో మహిళా సాధికారత దిశగా ఒక విశేష కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ



కార్యక్రమంలో మహిళా సంఘ సభ్యులు, నాలుగు గ్రామ సంఘాలకు చెందిన పాలకవర్గ సభ్యులు పాల్గొని గ్రామాభివృద్ధికి నిరంతరం సహకరిస్తున్న ప్రజాప్రతినిధులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాజంపేట గ్రామ సర్పంచ్ శ్రీకాంత్, ఉపసర్పంచ్ మీర్ ఇమ్రాన్ ఆలీని మహిళా సంఘాల తరఫున శాలువాలతో ఘనంగా సన్మానించారు. మహిళల అభ్యున్నతి, గ్రామ అభివృద్ధి కార్యక్రమాలకు వారు అందిస్తున్న సహకారాన్ని గుర్తిస్తూ ఈ సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎంపీడీవో బాలకృష్ణ మాట్లాడుతూ, గ్రామీణాభివృద్ధిలో మహిళా సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలను గ్రామస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడంలో మహిళల పాత్ర అభినందనీయమని తెలిపారు. మహిళల సామాజిక, ఆర్థిక అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామ కార్యదర్శి అశోక్ కుమార్, మహిళా సంఘాల కార్యకలాపాలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు సితారి లక్ష్మి , డీపీఎం సురేష్ కుమార్, ఏపీఎం రాజారెడ్డి, సీసీ సాయిబాబా, గంగ ప్రసాద్, వీఓఏలు అన్నపూర్ణ, భవాని, స్వప్న, శ్యామల, లక్ష్మి , గ్రామ సంఘాల పాలకవర్గ సభ్యులు



తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీకాంత్ మాట్లాడుతూ గ్రామంలోని మహిళా సంఘాలకు తన పూర్తి మద్దతు ఎల్లవేళలా ఉంటుందని తెలిపారు. మహిళల అభివృద్ధి, సంక్షేమంతో పాటు అవసరమైన శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తూ వారికి రాష్ట్రస్థాయిలో గుర్తింపు వచ్చేలా సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఉపసర్పంచ్ మీర్ ఇమ్రాన్ ఆలీ మాట్లాడుతూ మహిళా సంఘాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని, గ్రామాభివృద్ధిలో మహిళల భాగస్వామ్యాన్ని మరింత పెంచేందుకు తన సహకారం ఎప్పుడూ ఉంటుందని అన్నారు. చివరగా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన పాత్రికేయ మిత్రులకు మహిళా సంఘాల తరఫున ధన్యవాదాలు తెలిపారు.

# ముదిరాజ్ యువజన సంఘం నూతన కమిటీ ఎన్నిక

గాంధారి, జనవరి 1 (ప్రజాజ్యోతి):
గాంధారి పట్టణ ముదిరాజ్ యువజన సంఘం నూతన కమిటీ ఎన్నికలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి కామారెడ్డి జిల్లా ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు డా. భట్టు విట్టల్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా ఉపాధ్యక్షులు తూర్పు రాజులు ముదిరాజ్, గాంధారి మండల అధ్యక్షులు రెడ్డి రాజు ముదిరాజ్, మండల నాయకులు సంగని బాలయ్య ముదిరాజ్, లైని రమేష్ ముదిరాజ్, నీల రవి ముదిరాజ్, సంగని బాబా ముదిరాజ్, అరిగె అంజయ్య ముదిరాజ్‌లు కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ముదిరాజ్ యూత్ గాంధారి పట్టణ అధ్యక్షులుగా లైని ప్రశాంత్ ముదిరాజ్ నియమించారు. ఉపాధ్యక్షులుగా సంగని నందు ముదిరాజ్, అరిగె వెంకటేష్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శిగా ముదుపు సాయిబాబా ముదిరాజ్, ప్రధాన సలహాదారుగా గుర్జాల్ సతీష్ ముదిరాజ్



ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో గాంధారి పట్టణ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు సంగని ప్రవీణ్ కుమార్ ముదిరాజ్, కామెల్లి కృష్ణ ముదిరాజ్‌తో పాటు పలువురు ముదిరాజ్ సంఘ సభ్యులు, యువకులు పాల్గొని నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఫేషియల్ రికగ్నిషన్‌తో హాజరు తప్పనిసరి

## కాంప్లెక్స్ హెచ్‌ఎంలతో ఎంఈవో శ్రీహరి కఠిన రివ్యూ

గాంధారి, జనవరి 1 (ప్రజాజ్యోతి):
గాంధారి మండలంలోని ఐదు కాంప్లెక్స్‌ల ప్రధానోపాధ్యాయులు మరియు రిసోర్స్ పర్సన్‌లతో మండల విద్యా అధికారి వి. శ్రీహరి గురువారం మండల విద్యా వనరుల కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్ ద్వారా ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు తప్పనిసరిగా నమోదు చేయాలని ఆయన స్పష్టం చేశారు.ఉపాధ్యాయులందరూ సమయపాలన కచ్చితంగా పాటించాలని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యార్థుల విద్యా నైపుణ్యాల అభివృద్ధి, అభ్యాస ఫలితాల్లో పురోగతి సాధించే దిశగా ప్రతి ప్రధానోపాధ్యాయుడు బాధ్యతగా పనిచేయాలని సూచించారు.ఈ సమావేశంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సుజాత, శ్రీనివాస్, రంగారావ్, కుమారస్వామి, మండల సిబ్బంది గంగా ప్రసాద్, షాహెద్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.



# జాషువా టబర్నికల్ చర్చిలో నూతన సంవత్సరం వేడుకలు ఘనంగా జరిగాయి

## శాంతి, ప్రేమతో నూతన జీవితం ప్రారంభించాలి: పాస్టర్ దేవదాస్

నిజామాబాద్ రూరల్, జనవరి, 1(ప్రజాజ్యోతి):
సిరికొండ మండల కేంద్రంలో గల జాషువా టబర్నికల్ చర్చిలో గురువారం నూతన సంవత్సరం వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థన సభలు, ఆధ్యాత్మిక సందేశాలతో చర్చి ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది. ప్రార్థన సభలో పాస్టర్ దేవదాస్ విశ్వాసులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, దేవుడు హబక్కూకు గ్రంథంలో "సంవత్స





రాలు గడుస్తున్న వేళ నీ కార్యములను నూతనపరచుము" అని చెప్పిన వాక్యాన్ని గుర్తు చేశారు. అలాగే కోరింతీయులకు రాసిన రెండో పత్రికలో "ఎవడైనను క్రీస్తు యందు ఉన్న యెడల వాడు నూతన సృష్టి" అని దేవుడు తెలియజేశారని వివరించారు. ప్రతి మనిషి గతాన్ని పక్కనపెట్టి నూతనంగా జీవించి ఆనందించాలని దేవుడు కోరుకుంటున్నాడని పాస్టర్ దేవదాస్ తెలిపారు. నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితంలో మార్పు, ఆశ, విశ్వాసంతో కూడిన ఆరంభంగా ఉండాలని అన్నారు. ముఖ్యంగా శాంతి, సమాధానం, ప్రేమ, అనురాగం, ఆప్యాయతలతో కూడిన జీవితం గడపాలని భక్తులకు హితవు పలికారు.నూతన సంవత్సరం సందర్భంగా దేశం, రాష్ట్రం, గ్రామ ప్రజలందరికీ శ్రేయస్సు కలగాలని, కుటుంబాల్లో ఐక్యత, సుఖసంతోషాలు నిలవాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు, యువత, మహిళలు, వృద్ధులు సహా పెద్ద సంఖ్యలో విశ్వాసులు పాల్గొని ప్రార్థనల్లో పాల్గొన్నారు.ఈ వేడుకలు విశ్వాసుల్లో నూతన ఉత్సాహం, ఆధ్యాత్మిక ప్రేరణను కలిగించాయని చర్చి నిర్వాహకులు తెలిపారు.

# అత్యవసర సమయంలో రక్తం ఇచ్చి ప్రాణ దాతలు కండి

సదాశివనగర్ జనవరి 1 (ప్రజాజ్యోతి):
సదాశివనగర్ మండలం లింగంపల్లి గ్రామానికి చెందిన సంధ్యారాణి డెలివరీ నిమిత్తం కామారెడ్డి జిల్లా జనరల్ ఆసుపత్రికి వెళ్లగా పరిస్థితి ఇంకొంచెం



మెరుగైన సేవల నిమిత్తం అక్కడి వైద్యులు ఆమెను హైదరాబాద్ గాంధీ ఆసుపత్రికి అత్యవసరంగా రిఫర్ చేయడం జరిగింది. గాంధీ ఆసుపత్రిలో సంధ్యారాణికి తక్షణమే రక్తం అవసరమని వైద్యులు తెలియపారు. ఈ విషయం తెలుసుకున్న (ఐ.ఎస్.ఆర్.డి) సభ్యులు ధర్మారావుపేట్ గ్రామానికి చెందిన స్వాలెంకి శ్రీకర్ వెంటనే స్పందించి రక్తదానం చేసి ఆమె ప్రసూతి నిమిత్తం బయటపడేలా సహాయం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వైద్యులు మరియు కుటుంబ సభ్యులు శ్రీకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. "అత్యవసర సమయంలో రక్తదానం చేయడం ద్వారా మనం ఒకరి జీవితాన్ని కాపాడినవాళ్లం అవుతాం. ప్రతి ఒక్కరూ అత్యవసర సమయంలో ముందుకు వచ్చి రక్తదానం చేయాలి" అని వారు పిలుపునిచ్చారు.

# ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా శివాలయంలో పూజలు

రాజంపేట జనవరి 01 (ప్రజా జ్యోతి):
భారతీయ జనతా పార్టీ కామారెడ్డి శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణారెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని రాజంపేట బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో శ్రీ శ్రీ కైలాస కోటగిరి దేవస్థానం శివయ్య సన్నిధిలో గురువారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమ



ణారెడ్డి ఆరోగ్యవంతంగా ఉండి ఇలాంటి ఎన్నో విజయాలు సాధించాలని, కామారెడ్డి నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతున్న ఆయనకు భవిష్యత్తులో ఇంకా ఎన్నో ఉన్నత పదవులు లభించాలని బీజేపీ నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని పూజలు నిర్వహించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# పొందుర్తి సర్పంచ్‌కు మర్యాదపూర్వక సత్కారం

రాజంపేట జనవరి 01 (ప్రజా జ్యోతి):



రాజంపేట మండల పరిధిలోని పొందుర్తి గ్రామంలో గురువారం నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ గరుగుల బాబును గ్రామానికి చెందిన రామ్మోహన్రావు, రాములు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూలగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ గరుగుల బాబు మాట్లాడుతూ తనపై నమ్మకంతో గ్రామ ప్రజలు తనను గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల నమ్మకాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ నిలబెట్టుకుంటానని, గ్రామ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరినీ కలుపుకుని పనిచేస్తూ పొందుర్తి గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, అభిమానులు తదితరులు పాల్గొని నూతన సర్పంచ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజలందరూ ఆనందంగా సుఖ సంతోషాలతో,పాడి పంటలతో ఉండాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ (ప్రజాజ్యోతి ) జనవరి 01 :
నూతన సంవత్సరాన్ని పురస్కరిం చుకొని జిల్లా కేంద్రంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. జిల్లా కలెక్టర్ గురువారం వెంకటేశ్వర





స్వామి ఆలయంలో కుటుంబ సమేతంగా దర్శించుకు న్నారు. ఆలయానికి వచ్చిన కలెక్టర్‌ను అధికారులు స్వాగతం పలికారు. ప్రత్యేకపూజ కార్యక్రమాలు నిర్వహించారు. కలెక్టర్‌తో పాటు ఆలయ అధికారులు, అర్చకులు ఉన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రజలందరూ ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు కలగాలని భగవంతుని ప్రార్థించినట్లు చెప్పారు.

# శాంతిభద్రతల పరిరక్షణలో జిల్లా పోలీస్ సిబ్బంది కృషి అభినందనీయం

## జిల్లా ఎస్పీ డివి శ్రీనివాస్ రావు

### జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

మెదక్ (ప్రజాజ్యోతి ) జనవరి 01 : మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో నూతన సంవత్సరం సందర్భంగా వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస్ రావు ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, గత సంవత్సరంలో ఎన్నికల బందోబస్తు, కేసుల ఛేదన, శాంతిభద్రతల పరిరక్షణ,



ప్రజా భద్రత చర్యల అమలులో జిల్లా పోలీస్ సిబ్బంది చూపిన అంకితభావం అభినందనీయమని పేర్కొన్నారు. క్లిష్ట పరిస్థితుల్లోనూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించిన అధికారులు, సిబ్బందిని ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ నూతన సంవత్సరంలో కూడా అదే ఉత్సాహంతో ప్రజలకు సమర్థవంతమైన, వేగవంతమైన, పారదర్శక సేవలు అందిస్తూ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి నేర నియంత్రణకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెదక్ అదనపు ఎస్పీ మహేందర్, డీఎస్పీలు ప్రసన్న కుమార్, నరేందర్ గౌడ్, రంగా నాయక్, సుభాష్ చంద్ర బోస్, జిల్లా సీఐలు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ సిద్ధిరామేశ్వర స్వామి సన్నిధిలో జిల్లా ఎస్పీ ప్రత్యేక పూజలు

హవేలి ఘనపూర్ (ప్రజా జ్యోతి) జనవరి 1
మండల పరిధిలోని ముత్తాయికోట స్వయంభు శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయంలో జిల్లా ఎస్పీ డీవి శ్రీనివాసరావు గారు కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ



అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వదించారు. అనంతరం భక్తులతో కలిసి స్వామివారి దర్శనం చేసుకుని జిల్లాలో శాంతిభద్రతలు మెరుగుపడాలని ప్రార్థించారు నూతన సంవత్సరంలో జిల్లా ప్రజలు సుఖ సంతోషాలతో శాంతియుత వాతావరణం లో జీవించాలని కోరారు.

# మహాబత్పూర్ సర్పంచ్ కు సన్మానం

రాయికోడ్ జనవరి 1 (ప్రజాజ్యోతి)
మండల పరిధిలోని మహాబత్పూర్ లో ఇటీవల సర్పంచ్ ఎన్నికలలో ఎల్గోయి లక్ష్మణ్ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు. ఈ సందర్భంగా కార్యకర్తలు, అభిమానులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి శాలువాలు, పూలమాలతో ఘనంగా సన్మానించారు. వారు గ్రామస్తులకు, అభిమానులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాన్ని ఉన్నత స్థాయికి, అభివృద్ధి పతంగా నడిపిస్తాన్నారు.నాపై నమ్మకంతో ఓటు వేసిన గ్రామ సమస్యల, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



# జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మదేవేందర్ రెడ్డి

హవేలి ఘనపూర్( ప్రజా జ్యోతి) జనవరి:01
హవెలిఘనపూర్ గ్రామ ఉప సర్పంచ్ వడ్ల.రాజు జన్మదిన వేడుకలు గురువారం హవెలిఘనపూర్ మండల కేంద్రంలో ఘనంగానిర్వహించారు. ఈ జన్మదినం వేడుకల్లో మాజీ డిప్యూటీ స్పీకర్,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు యం.పద్మ దేవేందర్ రెడ్డి పాల్గొని మండల నాయకులతో కలసి ఉప సర్పంచ్ రాజతో కేక్ కట్ చేయించి తినిపించే జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా పద్మ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ...గ్రామ పాలకవర్గం మంచి పేరు తెచ్చుకునేలా పనిచేయాలని సూచించారు. ఇప్పుడు ఉన్నది ప్రతిపక్ష పార్టీలో అయినా రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమే అని అన్నారు. నిరంతరం గ్రామంలో తిరుగుతూ సమస్యలు పరిష్కరిస్తూ,గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని సర్పంచ్ వార్డు సభ్యులకు సూచించారు. ఇందుకు తమ వంతు సంపూర్ణ సహకారం ఉంటుందన్నారు.ఈ సందర్భంగా మండల నాయకులు పద్మ



దేవేందర్ రెడ్డి గారికి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో హవెలిఘనపూర్, గ్రామ సర్పంచ్ మేకల సాయిలు, వార్డు సభ్యులు లావణ్య, దండు స్వప్న, కమ్మరి ఆంజనేయులు, రాణి, గణపతి,బత్తుల వెంకటేశం, కుర్మ అంజమ్మ, మన్నె శ్రీనివాస్, ఎర్ర దేవయ్య,మెదక్ మండల పార్టీ అధ్యక్షులు ఎం అంజా గౌడ్, నాయకులు కొత్తపల్లి. కిష్టయ్య, రామచంద్రా రెడ్డి, కిష్టయ్య, కుర్మ పోచయ్య, లక్ష్మీనారాయణ, మోహన్ గౌడ్,సత్యం గౌడ్,నరేందర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, సిద్ధు, ఎల్లప్ప, అజయ్, వడ్ల. నాగరాజు, నల్ల రాజు, రమేష్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ముత్యంరెడ్డి ఆశయాలను నెరవేర్చడమే లక్ష్యం

## – తొగుట మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకు విజయ్ రెడ్డి

## – తుక్కాపూర్ లో స్వర్గీయ మాజీ మంత్రి చెరుకు ముత్యంరెడ్డి 80 వ జన్మదిన వేడుకలు

తొగుట, జనవరి 01(ప్రజాజ్యోతి):
మాజీ మంత్రి, దుబ్బాక మాజీ ఎమ్మెల్యే





స్వర్గీయ చెరుకు ముత్యంరెడ్డి ఆశయాల సాధనే లక్ష్యంగా పనిచేస్తామని తొగుట మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకు విజయ్ రెడ్డి స్పష్టం చేశారు.
దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు స్వర్గీయ ముత్యంరెడ్డి 80 వ జన్మదిన వేడుకలను తుకాపూర్ స్మృతి వనంలో ముత్యం రెడ్డి సతీమణి చెరుకు విజయలక్ష్మి, దుబ్బాక నియోజకవర్గ ఆత్మా కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి లతో కలిసి చెరుకు విజయ్ రెడ్డి ముత్యంరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.
అనంతరం వారు మాట్లాడుతూ నాలుగు సార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి మంత్రిగా పూర్వ దొమ్మాట, ప్రస్తుత దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి స్వర్గీయ చెరుకు ముత్యంరెడ్డి వల్లే సాధ్యమైందని, మారుమూల నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడానికి ముత్యంరెడ్డి చేసిన సేవలు నేటికి సజీవంగా ఉన్నాయని, గ్రామీణ రోడ్లు, మార్కెట్ యార్డులు, మహిళా సంఘాల భవనాలు, మోడల్ స్కూళ్లు, గోదాములు, సబ్ స్టేషన్లు, దుబ్బాక బస్ డిపో వంటి ఎన్నో రకాల వసతులను ప్రజలకు దగ్గరచేసి అభివృద్ధికి మారుపేరులా ముత్యంరెడ్డి నిలిచారని, ప్రస్తుత ప్రజా ప్రభుత్వం ఏర్పడగానే ముత్యంరెడ్డి తనయుడు దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఎన్నో అభివృద్ధి పనులు మంజూరు చేయించి తండ్రి ఆశయాల సాధన కోసం అడుగులు వేస్తున్నారని, గ్రామాల్లో సీసీ రోడ్లు, కమ్యూనిటీ భవనాలు, డ్రైనేజీలు, పాఠశాల కాంపౌండ్ వాళ్లు, నీటి వసతి సౌకర్యాలు, పాఠశాల అదనపు తరగతి గదులు వంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ముత్యం ఆశయాలు నెరవేరుస్తున్నారని, రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రి వివేక్ వెంకటస్వామి, దామోదర రాజనర్సింహ ల సహకారంతో మరిన్ని అభివృద్ధి పనులు మంజూరు చేయించుకొని దుబ్బాక నియోజక వర్గ వ్యాప్తంగా అభివృద్ధి చేసి చూపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ముత్యంరెడ్డి సతీమణి చెరుకు విజయలక్ష్మి మాట్లాడుతూ ముత్యంరెడ్డి ఆశయాల సాధనకు దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు సైనికులుగా కష్టపడి చెరుకు శ్రీనివాస్ రెడ్డి కి సహకారం అందించాలని, కార్యకర్తల సహకారంతో దుబ్బాక నియోజకవర్గాన్ని అభివృద్ధి లో ముందుంచుతారని, నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా ఉండి చెరుకు శ్రీనివాస్ రెడ్డి కి సహకారం అందించాలని కోరారు. అంతకుముందు స్వర్గీయ చెరుకు ముత్యంరెడ్డి జన్మదినం సందర్భంగా తొగుట మండలంలోని రాంపూర్ చౌరస్తా, మెట్టు చౌరస్తా, లలో ముత్యంరెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆక్కం స్వామి, సర్పంచులు తొగుట, లింగాపూర్, లింగంపేట, రాంపూర్, తుక్కాపూర్, కాన్గల్, ఎల్లారెడ్డిపేట, శోభా కొండల్ రెడ్డి, గాంధారి లత నరేందర్ రెడ్డి, గొడుగు, జయమ్మ నర్సింలు, చిక్కుడు కళావతి స్వామి, లాచోళ్ల రవీందర్, పిట్ల సత్తయ్య, రాంపూర్ రమేష్, నాయకులు, ఎన్నం భూపాల్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, చిలివేరి రాంరెడ్డి, కొండల్ రెడ్డి, భూపాల్ రెడ్డి, నరసింహారెడ్డి, ఉప్పలయ్య, రామస్వామి, చిక్కుడు స్వామి, సోంపేట ప్రసాద్ రెడ్డి, ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,



సర్పంచులు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు, డైరెక్టర్లు,ఉపసర్పంచులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**తుక్కాపూర్ గ్రామ మహిళలకు చీరల పంపిణీ**

మాజీ మంత్రి చెరుకు ముత్యంరెడ్డి 80 వ జయంతి సందర్భంగా తన స్వగ్రామం తుక్కాపూర్ గ్రామ మహిళలకు దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి సుమారు 250 మందికి ముత్యం రెడ్డి సతీమణి చెరుకు విజయలక్ష్మి చేతుల మీదుగా చీరలు పంపిణీ చేశారు. గ్రామ అభివృద్ధికి తన సహకారం సంపూర్ణంగా ఉంటుందని, గ్రామంలో ఎలాంటి ఇబ్బందుకు ఉన్నా ప్రభుత్వ సహకారంతో సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగు తుందన్నారు. గ్రామస్థులు కలిసి కట్టుగా ఉండి సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు మెంబర్ ల సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు.

# యూరియా కార్డులతో రైతులకు సులభతరంగా యూరియా

## – తొగుట రైతు వేదికలో రైతులకు యూరియా కార్డుల అందజేత

తొగుట, జనవరి 01(ప్రజాజ్యోతి):
యాసంగి పంట సాగుకు యూరియా ఇబ్బందులు లేకుండా చూసుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం యూరియా కార్డుల తో సులభతరం చేయడం జరిగిందని తొగుట మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకు విజయ్ రెడ్డి, దుబ్బాక నియోజకవర్గ ఆత్మా కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి లు తెలిపారు. గురువారం తొగుట రైతు వేదికలో రైతు లకు యూరియా కార్డులను అందజేసిన అనంతరం వారు మాట్లాడుతూ ఈ యూరియా కార్డుల పంపిణి వల్ల రైతులకు యూరియా అందించడంలో దళారుల నిర్మూలనతో పాటు పంట సాగు చేసిన రైతులకు మాత్రమే యూరియా అందుతుందని తెలిపారు . ఈ యూరియా కార్డులు అన్ని గ్రామాలలో వ్యవసాయ విస్తరణ అధికారుల ఆధ్వర్యంలో పంపిణి చేయుట జరుగుతుందని తెలిపారు. రైతులు యూరియా విక్రయ కేంద్రాలలో సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో



యూరియా అవసరమైనప్పుడు, ప్రభుత్వం అందించిన యూరియా కార్డులతో పాటు ఆధార్ కార్డు, పట్టా పాస్ బుక్ లతో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మరియు ఆత్మ కమిటీ డైరెక్టర్లు, వ్యవసాయ అధికారి, విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సరంలో విషాదం

## రోడ్డు ప్రమాదం లో వ్యక్తి మృతి

సిద్దిపేట అర్బన్, జనవరి 1 (ప్రజాజ్యోతి):
నూతన సంవత్సర0 రోజున ఓ ఇంట విషాదం



చోటు చేసుకుంది. సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి గ్రామానికి చెందిన పయ్యావుల పరుశరాములు( 32) అనే వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంఘటన బుధవారం రాత్రి చోటుచేసుకుంది. గురువారం త్రీటౌన్ సిఐ విద్యాసాగర్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన పరుశ రాములు ఆర్చి ఫార్మా కంపెనీలో ఉద్యోగిగా పని చేస్తున్నాడని, డిసెంబర్ 31న రాత్రి సమయంలో గ్రామ సర్పంచ్ చింతల శ్రీనివాస్ ఇంటి నుండి తిరిగి తన ఇంటికి మోటార్ సైకిల్ పై వెళుచుండగా నంగునూరు నుండి సిద్దిపేటకు వస్తున్న కంప్రెషర్ ట్రాక్టర్ అతి వేగంగా వచ్చి ఢీకొనడంతో తీవ్ర గాయాలు అయినట్లు తెలిపారు.



గాయపడిన వ్యక్తిని 3 టౌన్ ఎస్సై వెంకటేశ్వర్లు సహకారంతో సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందినట్లు తెలిపారు. మద్యం మత్తులో ట్రాక్టర్ డ్రైవర్ అతి వేగంగా వాహనం నడపడంతోనే ఈ ప్రమాదం చోటు చేసుకుందని డ్రైవర్ యాదగిరి పై కేసు నమోదు చేసి అరెస్టు చేసి రిమాండ్కు పంపించినట్లు తెలిపారు. ట్రాక్టర్ డ్రైవర్ కు బ్రీత్ ఎనలైజర్ చేయగా మద్యం సేవించినట్లు తేలిందని పోలీసులు తెలిపారు మృతునికి భార్య రాణి ఇద్దరు పిల్లలు ఉన్నారని భార్య రాణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని అన్నారు.

# ప్రభుత్వ అధికారులకు గ్రీటింగ్ పంపిన వాడన్ రాజిరెడ్డి విద్యార్థుల బృందం

నారాయణఖేడ్ జనవరి 1 (ప్రజా జ్యోతి)
సంగారెడ్డి జిల్లా మనూర్ మండలం కేంద్రంలోని ఎస్సీ హాస్టల్ వాడన్ రాజిరెడ్డి, విద్యార్థుల బృందం నూతన సంవత్సరం గ్రీటింగ్ కార్డ్స్ ను తాసిల్ కార్యాలయం, ఎంపీడీవో





కార్యాలయం, పోలీస్ కార్యాలయం, వెలుగు కార్యాలయం, వివిధ ప్రభుత్వ కార్యాలయంలో అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి, గ్రీటింగ్ కార్డును అందజేసి, స్వీట్లు తినిపించి గత సంవత్సరం చెడు జ్ఞాపకాలు వదిలేసి, తీపి జ్ఞాపకాలు నెమరేసుకుంటూ ప్రజా సేవలో నూతన ఉత్తేజంతో సేవలందించాలని దృఢ సంకల్పంతోవాడబ్ రాజిరెడ్డి, విద్యార్థుల బృందంతో కార్యాలయం చుట్టూ తిరుగుతూ శుభాకాంక్షలు చెప్పడం అధికారులు చాలా సంతోషపడ్డారని వాడన్ రాజిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖ అధికారులు, హాస్టల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# మోతిమాత అమ్మవారి జాతర సందర్భంగా ఏర్పాట్లు సిద్ధం

జహీరాబాద్, జనవరి 01( ప్రజా జ్యోతి న్యూస్)
నియోజకవర్గం మొగడంపల్లి మండల్ మోతిమాత టెంపుల్ లో జాతర సందర్భంగా బంజారా సోదరులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. తెలంగాణలోనే అతిపెద్ద జాతరగా





పేరుగాంచిన ఈ మోతిమాత జాతరకు కర్ణాటక తెలంగాణ ఆంధ్రప్రదేశ్ మహారాష్ట్ర ఒరిస్సా రాష్ట్రాల నుంచి లక్షలాది మంది భక్తులు అమ్మవారి దర్శనం కోసం తరలివస్తున్నారు. మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహించే ఈ జాతరలో భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక క్యూలైన్లు భద్రతా చర్యలు తాగునీరు వైద్య శిబిరాలు పారిశుధ్య ఏర్పాట్లు చేపట్టగా రోజువారీగా కి టికెట్లు తీసుకుని అమ్మవారి దర్శనం చేసుకుంటూ భక్తులు మొక్కులు చెల్లించుకుంటున్నారు. జాతర సందర్భంగా మోతిమాత ఆలయం వద్ద భక్తజనంతో కిటకిటలాడుతూ భక్తిశ్రద్ధ లతో పూజలు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

# ఘనంగ తౌర్నల్ లో నూతన సంవత్సర వేడుకలు

## కేక్ కట్ చేసి తినిపించిన సర్పంచ్ సంగమేశ్వర్ పాటిల్

నారాయణఖేడ్ జనవరి 1( ప్రజా జ్యోతి)
సంగారెడ్డి జిల్లా మనూర్ మండలం లోని తౌర్నల్ గ్రామంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ సంగమేశ్వర్ పాటిల్ పాల్గొని



కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు కేక్ ను తినిపించి సంబరాలు జరుపుకు న్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆంబోజి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మల్లికార్జున్ పాటిల్, గ్రామ సెక్రెటరీ సంగీత, కోటరీ నర్సింలు, బీమబిత్ర గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసిన మాజీ సర్పంచ్

సిద్దిపేట అర్బన్, జనవరి 1 (ప్రజాజ్యోతి):
సిద్దిపేట అర్బన్ మండలం బక్రీ చెప్యాల గ్రామంలో మాజీ సర్పంచ్ పురుమాండ్ల శ్యాం సుందర్ రెడ్డి ఆధ్వర్యంలో వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్యామ్ సుందర్ రెడ్డి మాట్లాడుతూ చలి తీవ్రత ఎక్కువగా ఉన్నందున వృద్ధులు చలి బారిన పడకుండా ఉండాలన్న ఆకాంక్షతో దుప్పట్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. తెల్లవారుజామున,రాత్రి సమయాలలో వృద్ధులు బయటికి రాకూడదని చలి తీవ్రత పట్ల జాగ్రత్తగా ఉండాలని వృద్ధులకు పిల్లలకు తగిన సలహాలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జక్కుల శ్రీలత శ్రీనివాస్ మాజీ ఎంపీటీసీ బోనాల రంగం తదితరులు పాల్గొన్నారు.



# పియం శ్రీవిద్యను అంగన్వాడీలోనే కొనసాగించాలి



- దశాబ్దాల కాలం నుండి చేస్తున్న సేవ వృధా కానివ్వం
- చెన్గెస్ పూర్, ఓగిపూర్‌లో పియం శ్రీవిద్యను రద్దు చేయాలి
- సిఐటియు ప్రజా సంఘాల డిమాండ్

**తాండూరు జనవరి 1(ప్రజా జ్యోతి :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన ప్రీ ప్రైమరీ విద్య వ్యవస్థను ప్రభుత్వ పాఠశాలలో కాకుండా అంగన్వాడీ కేంద్రాల్లోనే కొనసాగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సిఐటియు ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఎన్నో దశాబ్దాలుగా అంగన్వాడీ కేంద్రాల ద్వారా సేవలందిస్తున్న టీచర్లకు అన్యాయం చేసేవిధంగా తాండూర్ మండలం చెన్గేష్ పూర్, ఓగిపూర్ ప్రాథమిక పాఠశాలలో పీఎం శ్రీవిద్యను ప్రారంభించడం సబాబు కాదన్నారు. రెండు గ్రామాలలో పీఎం శ్రీవిద్యను రద్దు చేయకపోతే సిఐటియు, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. గురువారం రోజు ఆయా గ్రామాలకు చెందిన పాఠశాలల హెచ్ఎం, గ్రామ సర్పంచ్ ప్రవీణ్ గౌడ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నూతన జాతీయ విద్య విధానంలో భాగంగా ప్రీ ప్రైమరీ పీఎం శ్రీవిద్య పథకం ను ప్రవేశ పెట్టి ప్రస్తుతం కొనసాగుతున్న అంగన్వాడి సెంటర్లను నిర్వీర్యం చేయడానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కుట్రలు చేస్తున్నాయని విమర్శించారు. అంగన్వాడీ టీచర్ హెల్పర్స్ కు కనీస వేతనం రూ 26 వేల రూపాయలు ఇవ్వడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించి, రిటైర్మెంట్ బెనిఫిట్స్, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ తాండూర్ మండలము టీచర్స్, చంద్రకళ,సావిత్రమ్మ, పద్మ, నరేంద్రమ్మ, ఇందిరా, సుజాత, లక్ష్మి, పద్మ,సునీత, పార్వతమ్మ, నర్సమ్మ, తదితరులు ఉన్నారు.

# కమ్యూనికేషన్స్ స్కిల్స్ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



- ఉచిత శిక్షణ తరగతులు సద్వినియోగం చేసుకోవాలి
- తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

**తాండూరు జనవరి 1 ప్రజా జ్యోతి :** తాండూరు పట్టణంలో నూతనంగా ఏర్పాటుచేసిన కమ్యూనికేషన్స్ స్కిల్స్ కేంద్రాన్ని తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ తాండూరు నియోజకవర్గంలోని చదువుకున్న నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేల పీపుల్ ట్రీ ఫౌండేషన్ ఏర్పాటు చేసిన ఉచిత కంప్యూటర్ శిక్షణ తరగతులు నిర్వహించడం శుభసూచకమని నిర్వాహకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పారు. ఉచిత శిక్షణ తరగతులలో నమోదైన నిరుద్యోగులకు 30 రోజులపాటు సోలార్ టెక్నీషియన్,విద్యతోపాటు నైపుణ్యత విలువలు కల్గిన శిక్షణ తరగతులు నిర్వహిస్తారన్నారు. ఇట్టి శిక్షణ కాల పరిమితులు ప్రవేశం పొందిన నిరుద్యోగులు ఒక్క రూపాయి కూడ ఖర్చు లేకుండా స్కిల్స్ నేర్చుకోవడానికి ఓ అద్భుతమైన అవకాశం రావడం సంతోషకరమన్నారు. సోలార్ టెక్నీషియన్, కంప్యూటర్ శిక్షణ,ఇంగ్లీష్ కమ్యూనికేషన్ స్కిల్స్ వంటి వాటిపై అనుభవజ్ఞులైన ట్రైనర్స్ ద్వారా శిక్షణ ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తాండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి,మున్సిపల్ మాజీ చైర్పర్సన్ తాటికొండ స్వప్న, పిపుల్స్ ట్రీ ఫౌండేషన్ వికారాబాద్ జిల్లా ఇన్చార్జ్ స్కిల్ ఇండియా ప్రతినిధి పద్మనాభ రెడ్డి, సెంటర్ డైరెక్టర్ అన్నపూర్ణ, ఫీల్డ్ ఆఫీసర్ నాగరాజు, ఆఫీస్ ఇంచార్జ్ భవాని, పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు వ్యాపారస్తులు ఉన్నారు.



# జిల్లా కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ట్రెసా సంఘం ప్రతినిధులు





**ట్రెసా ఆధ్వర్యంలో 2026 డైరీ, క్యాలెండర్ల ఆవిష్కరణ**

**పరిగి, జనవరి 01 (ప్రజాజ్యోతి) :** నూతన ఆంగ్ల సంవత్సరం 2026 సందర్భంగా వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ని ట్రెసా (తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయీస్ సర్వీసెస్ అసోసియేషన్) సంఘం ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తోపాటు అదనపు కలెక్టర్ సుధీర్, డిఆర్ఓ, మంగీలాల్, వికారాబాద్ డివిజన్ ఆర్డిఓ వాసు చంద్ర కు కూడా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ట్రెసా సంఘం తరపున 2026 సంవత్సరానికి సంబంధించిన ట్రెసా డైరీ అలాగే క్యాలెండర్లను అధికారుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ట్రెసా వికారాబాద్ జిల్లా అధ్యక్షులు జి.విజయేందర్, ప్రధాన కార్యదర్శి మునీరుద్దీన్, గౌరవ సలహాదారులు ఏవో ఫరీన్ ఖాతూన్, వైస్ ప్రెసిడెంట్లు దీపక్, నైమత్ అలీ, విజయ్ కుమార్ పాల్గొన్నారు. అలాగే జిల్లా కమిటీ సభ్యులు తహసీల్దార్లు ఆనందరావు, తారాసింగ్, కిషన్, సాజిదా బేగం, భరత్ గౌడ్, వెంకటేశ్వరి, నఫీస్ ఫాతిమా, వహీదా ఖాతూన్, రాంబాబు, ఉప తహసిల్దార్లు సురేష్, అనిత, శ్రీలతతో పాటు ట్రెసా సభ్యులు సురేష్, శ్రీకాంత్, రమేష్, కృష్ణ, అక్బర్ అలీ, పురుషోత్తం, మురళీకృష్ణ, అర్చన తదితర రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.

# తాండూరులో కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం



- రైతులు దళారులతో మోసపోవద్దు
- ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలి
- ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

**తాండూరు జనవరి 1 ప్రజా జ్యోతి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల ఏమాత్రం నిర్లక్ష్యం చేయదని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. కంది పంట చేతికొచ్చే సమయానికి ముందే కందుల కొనుగోలు కేంద్రాన్ని తాండూర్‌లో ప్రారంభిస్తున్నామని చెప్పారు. రైతులకు బాసటగా నిలిచేందుకే ప్రభుత్వం మద్దతు ధర కల్పించి కందులు కొనుగోలు చేస్తుందన్నారు. తాండూర్ వ్యవసాయ మార్కెట్ యార్డ్, నాఫెడ్, సెర్ప్ సంస్థల పర్యవేక్షణలో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు కొనుగోలు కేంద్రాలను అందుబాటులో ఏర్పాటు చేశామన్నారు. అత్యవసరలకు డబ్బులు వస్తాయని దళారుల వద్దకు పోతే మొదటికే మోసం అవుతుందని చెప్పారు. కష్టపడి పండించిన పంటను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో విక్రయించి లాభం పొందాలన్నారు. ప్రతి రైతు ఆర్థికంగా ఎదగాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షుడు ధారాసింగ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్రెడ్డి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి మాజీ వైస్ చైర్మన్ రవి గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగప్ప, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,ఐకెపి డిపిఎం శేఖర్, మహిళా సంఘ ప్రతినిధులు, రైతులు, తదితరులు ఉన్నారు.



## పేదల అన్నదానం కోసం దాతలు ముందుకు రావాలి : జంపన ప్రతాప్

**బోయిన్ పల్లి, జనవరి 1 (ప్రజా జ్యోతి) :** న్యూ బోయినపల్లి బాపూజీనగర్‌లోని శ్రీదేవి ఆలయ కమిటీ సహకారంతో హ్యూమన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రకాష్ బాంటియా జన్మదినం పురస్కరించుకొని గురువారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో కొలువై ఉన్న అమ్మవార్లకు ప్రకాష్ బాంటియా కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం జంపన ప్రతాప్ మాట్లాడుతూ, పేదలకు ఒక పూటైనా భోజనం అందించేందుకు దాతలు మరింతగా ముందుకు రావాలని కోరారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా బాపూజీనగర్ నల్లపోచమ్మ ఆలయ కమిటీ సభ్యులు ప్రేమ్ ముదిరాజ్ మాట్లాడుతూ, దాతలు ప్రకాష్ బాంటియా, పవన్ బాంటియా కుటుంబ సభ్యులతో కలిసి అన్నదానం నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు అజిత్, పుట్టి నర్సింహా, ప్రేమ్ ముదిరాజ్, రామరావు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా ఆలయాన్ని దర్శించుకున్న మాధవ నగర్ కాలనీ అధ్యక్షులు - గోపాల్ ముదిరాజ్



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి :** నూతన సంవత్సరం సందర్భంగా చంపాపేట్ డివిజన్ మాధవ నగర్ కాలనీ నూతన అధ్యక్షులు శ్రీమతి అమల గోపాల్ ముదిరాజ్ దంపతులు. దిల్సుఖ్నగర్ లోని శ్రీ షిరిడి సాయిబాబా దర్శించుకుని కొత్త సంవత్సరంలో మంచి జరగాలని కోరుకుంటూ కుటుంబసమేతంగా ఆలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు కొత్త సంవత్సరంలో సుఖ సంతోషాలతో అభివృద్ధి చెందాలని దేశం రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని వారు కోరుకున్నారు ఈ కార్యక్రమంలో కిరణ్ గుప్తా దీపక్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు

## కేటీఆర్‌కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన చిర్రా రవీందర్ యాదవ్

- చిర్రా రవీందర్ యాదవ్‌కు కండువా కప్పి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కేటీఆర్
- భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని ప్రత్యేకంగా కలిసిన యువనేత చిర్రా రవీందర్ యాదవ్
- కొత్త ఏడాదిలో పార్టీకి అన్ని విజయాలు వరించాలని భగవంతుడికి వేడుకున్న యువనేత
- కేటీఆర్ నాయకత్వంలో గ్రేటర్ హైదరాబాద్ లో సత్తా చాటుతాం
- వచ్చే ఎన్నికల్లో భారాసదే ఘన విజయం
- శేరిలింగంపల్లి యువనాయకులు, భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ వెల్లడి



**శేరిలింగంపల్లి,జనవరి 01 (ప్రజాజ్యోతి) :** భారాస వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ కు శేరిలింగంపల్లి యువ నాయకులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత చిర్రా రవీందర్ యాదవ్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గురువారం కొత్త ఏడాది సందర్భంగా కేటీఆర్ ను ప్రత్యేకంగా రవీందర్ యాదవ్ కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్ కి చిర్రా రవీందర్ యాదవ్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. భారాస సీనియర్ నేత చిర్రా రవీందర్ యాదవ్ కు కేటీఆర్ కండువా కప్పి నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పారు. వెంటనే రవీందర్ యాదవ్ ఈ ఏడాది అన్నీ ఎన్నికల్లో పార్టీ ఘన విజయం సాధించాలని భగవంతుడిని వేడుకున్నట్లుగా వెల్లడించారు. ఈ సందర్భంగా చిర్రా రవీందర్ యాదవ్ ను కలిసిన స్థానిక భారాస నేతలు, కార్యకర్తలు,శ్రేణులకు, ప్రజలకు నూతన ఏడాది శుభాకాంక్షలను తెలిపారు. అనంతరం చిర్రా రవీందర్ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ.. రానున్న అన్ని ఎన్నికల్లో భారాస ఘన విజయం సాధిస్తుందని వెల్లడించారు. అధినేత కేసీఆర్ మార్గదర్శకంలో, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నాయకత్వంలో గ్రేటర్ హైదరాబాద్ లో భారాస సత్తా చాటుతుందన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన వి. జగదీశ్వర్ గౌడ్



**శేరిలింగంపల్లి, జనవరి 01 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి మన ప్రియతమ నాయకుడు, తెలంగాణ రాష్ట్రం ఆషా జ్యోతి ఏ రేవంత్ రెడ్డిని కలిసిన టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి.జగదీశ్వర్ గౌడ్.నూతన సంవత్సరం పురస్కరించుకుని గురువారం తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్.రేవంత్ అన్న నాయకత్వంలో రాష్ట్రం లో ప్రజా ప్రభుత్వ స్థాపన ద్వారా ప్రజా సమస్యలు పరిష్కారానికి ముందడుగు పడిందని, మున్ముందు తెలంగాణ రాష్ట్ర సంక్షేమం, అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆకాంక్షించారు జగదీశ్వర్ గౌడ్.

## సీఎం రేవంత్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే టిఆర్ఆర్



**పరిగి, జనవరి 01 (ప్రజాజ్యోతి) :** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి (టిఆర్ఆర్) నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్‌లోని సచివాలయంలో ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే కలిసారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

## రోడ్డు భద్రత మా సోత్సవాలను జెండా ఊపి ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్





**వికారాబాద్ ప్రతినిధి, జనవరి 01 (ప్రజా జ్యోతి):** జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే రోడ్డు భద్రత మాతృత్సవాలను వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ జెండా ఊపి ప్రారంభించారు. వికారాబాద్ జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత మాసోత్సవాలను జనవరి 1 నుండి 31 వరకు జరుపుకుంటారు. కార్యక్రమానికి సంబంధించి గురువారం రోడ్డు భద్రత మహోత్సవాలను కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ చేతుల మీదుగా జిల్లాలోని వివిధ శాఖల అధికారులతో కలిసి రవాణా శాఖ ప్రచార రథాన్ని, భద్రతకు సంబంధించిన కరపత్రాలను, గోడపత్రికను ఆవిష్కరించారు. జెండా ఊపి ప్రచార రథాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా లోని వివిధ శాఖల అధికారులు, ఆర్టిఏ మెంబర్ ఎర్రవల్లి జాఫర్ జిల్లా రవాణాశాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ట్రస్మా 2026 క్యాలెండర్ ఆవిష్కరణ



**వికారాబాద్ ప్రతినిధి, జనవరి 01 (ప్రజా జ్యోతి) :** ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ ట్రస్మా ఆధ్వర్యంలో 2026 సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్‌ను గురువారం వికారాబాద్ లోని శ్రీ వివేకవాణి విద్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా స్టేట్ కోర్ కమిటీ సభ్యుడు ఎం. నాగయ్య మాట్లాడుతూ, ప్రతి ఏడాది మాదిరిగానే ఈ సంవత్సరం కూడా క్యాలెండర్ విడుదల చేసినట్లు తెలిపారు. 2026 సంవత్సరం ప్రైవేట్ స్కూల్‌లకు శుభప్రదంగా ఉండాలని, యాజమాన్యాలు ఆర్థికంగా బలపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, నియోజకవర్గ అధ్యక్షుడు చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ సయ్యద్ మద్దూర్ పాషా, ట్రెజరర్ సుధీర్‌తో పాటు ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు, కరస్పాండెంట్లు పాల్గొన్నారు.

## హయత్ నగర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో న్యూ ఇయర్ వేడుకలు



**అబ్దుల్లాపూర్ మెట్టు జనవరి 01 (ప్రజాజ్యోతి) :** హయత్ నగర్ లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో గురువారం 2026 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని న్యూ ఇయర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ హెల్త్ సెంటర్ మెడికల్ సూపరింటెంట్ డాక్టర్ రవీందర్ నాయక్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బందితో కలిసి కొవ్వొత్తులు వెలిగించి కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యూ ఇయర్ సందర్భంగా ఆసుపత్రిలో రోగుల మధ్య వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కు వచ్చే ప్రతి రోగిని ప్రత్యేక శ్రద్ధతో వైద్య పరీక్షలు నిర్వహించి, వారికున్న అనారోగ్య సమస్యలను తెలుసుకుని వారు త్వరగా కోలుకునేలా మందులను అందించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది ఒకరికొకరు కేక్ తినిపించుకుంటూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎం ఓ డాక్టర్ పురుషోత్తం, పీడియాట్రిషన్ డాక్టర్ స్వాతి, డాక్టర్ మల్లికార్జున్, డాక్టర్ శ్రీకర్, నర్సింగ్ సూపరింటెంట్ కౌసల్య, అలివేలు మంగమ్మ, కవిత, బాలు నాయక్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దేవిరెడ్డి సుధీర్ రెడ్డి దంపతులకు న్యూ ఇయర్ శుభాకాంక్షలు



**అబ్దుల్లాపూర్ మెట్టు జనవరి 01 (ప్రజాజ్యోతి) :** నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి స్టాప్ దేవి రెడ్డి సుధీర్ రెడ్డి దంపతులను వారి నివాసంలో కలుసుకొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారికి చిరు బహుమానాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్బీనగర్ నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత దేవి రెడ్డి సుధీర్ రెడ్డి నియోజకవర్గం మరింత అభివృద్ధిలోకి తీసుకువెళ్లి ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చి దిద్దుతానన్నారు.

## నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి భూమిపూజ

బీర్ పూర్, జనవరి 1 (ప్రజా జ్యోతి): బీర్ పూర్ మండలంలోని తుంగూర్ గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి జగిత్యాల శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్ భూమిపూజ చేశారు. ఈ భవనాన్ని దాదాపు 20 లక్షల రూపాయల వ్యయంతో



నిర్మించనున్నారు. గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని సర్పంచ్ అర్షకోట రాజగోపాల్ రావు దానం చేశారు. ఆయన స్థలానికి సంబంధించిన పత్రాలను (అఫిడవిట్) ఎమ్మెల్యే చేతుల మీదుగా పంచాయతీరాజ్ డిప్యూటీ ఇంజనీర్ మిలింద్‌కు అందజేశారు.
ఈ కార్యక్రమంలో డి.ఈ మిలింద్, మాజీ కే.డి.సి.సి జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రామచందర్ రావు, సర్పంచ్ అర్షకోట రాజగోపాల్ రావు, ఉప సర్పంచ్ శీలం లింగన్న, వార్డు సభ్యులు, మండల మరియు గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆపి,రోటరీ క్లబ్ జగిత్యాల వారి ఆధ్వర్యం లో ఉచిత కంటి శస్త్ర చికిత్సలు

జగిత్యాల టౌన్, జనవరి 01,ప్రజాజ్యోతి జగిత్యాల పావని కంటి ఆసుపత్రి, ఆపి,రోటరీ క్లబ్ జగిత్యాల వారి ఆధ్వర్యం లో జగిత్యాల నియోజకవర్గానికి చెందిన నిరుపేదలు 13 మందికి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేసిన




జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.అనంతరం ఉచిత కళ్ళ అద్దాలు,మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డా.విజయ్,ముప్పాళ్ళ రామచందర్ రావు,సురేందర్ రావు,శ్రీరామ్ భిక్షపతి, సునీల్, భోగ అరవింద్ ఆసుపత్రి సిబ్బంది నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని సన్మానించిన పిఆర్టియు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ

జగిత్యాల టౌన్,జనవరి 01,ప్రజాజ్యోతి జగిత్యాల పట్టణంలో నూతనంగా ఎన్నికైన టియూడబ్ల్యూజే (ఐజేయు ) అనుబంధం జగిత్యాల ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించిన పిఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్ రావు యాల్ల అమర్నాథ్



రెడ్డి పంచాయతీరాజ్ ఉపాధ్యాయ మాసపత్రిక సంపాదకవర్గ సభ్యులు ఎవిన్ రాజు. పిఆర్టియు టిఎస్ జిల్లా నాయకులు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో పత్రికా రంగానికి ఉన్న ప్రాధాన్యతను వివరించారు. ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే పాత్రికేయుల సేవలు అమూల్యమైనవని, సమాజాభివృద్ధికి మీడియా కీలక పాత్ర పోషిస్తోందని వారు కొనియాడారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎల్లాల రాజేందర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి కందుకూరి శశిధర్ కోశాధికారి బోయిని పెల్లి శ్రీధర్ రావు వారి కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లా కలెక్టర్ కి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపిన పి ఆర్ టి యు టి ఎస్ శాఖ

జగిత్యాల టౌన్, జనవరి 01,ప్రజాజ్యోతి జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా పాలనాధికారి



సత్యప్రసాద్ ను జనవరి 01 గురువారం రోజున కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనందరావు యాల్ల అమర్నాథ్ రెడ్డి ఈ సందర్భంగా వారికి జిల్లా కలెక్టర్ ధన్యవాదాలు తెలియజేశారు

## ఏఎస్ఐ రాజేశుని శ్రీనివాస్‌ను సన్మానించిన జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల టౌన్, జనవరి 01,ప్రజాజ్యోతి జగిత్యాల జిల్లా పోలీస్ శాఖలో స్పెషల్ బ్రాంచ్‌లో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న రాజేశుని శ్రీనివాస్‌ను జగిత్యాల జిల్లా ఎస్పీ ఘనంగా సన్మానించారు.విధి నిర్వహణలో చూపిన నిబద్ధత, కర్తవ్యపరాయణతకు గుర్తింపుగా ఈ సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా జగిత్యాల ఎస్పీ మాట్లాడుతూ రాజేశుని శ్రీనివాస్ పోలీస్ శాఖకు గర్వకారణమని పేర్కొన్నారు. స్పెషల్ బ్రాంచ్‌లో పనిచేస్తూ సమాచార సేకరణ, శాంతిభద్రతల పరిరక్షణలో ఆయన చేసిన సేవలు ప్రశంసనీయమని అన్నారు. ఇలాంటి అధికారులు పోలీస్ శాఖకు ఆదర్శమని తెలిపారు.సన్మాన కార్యక్రమంలో జిల్లా పోలీస్ శాఖకు చెందిన ఉన్నతాధికారులు, స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది




పాల్గొని, ఏఎస్ఐ రాజేశుని శ్రీనివాస్‌కు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై ఉంచిన విశ్వాసానికి కృతజ్ఞతలు తెలుపుతూ, భవిష్యత్తులో కూడా అదే అంకితభావంతో సేవలు అందిస్తానని అన్నారు.

## పలు చర్చ్‌లో ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు

జగిత్యాల టౌన్, జనవరి 01,ప్రజాజ్యోతి జగిత్యాల జిల్లాల్లోని పలు చర్చ్‌లో నూతన సంవత్సర వేడుకలు భక్తిశ్రద్ధలతో ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా జీవితంలో శాంతి, ప్రేమ, ఐక్యత తీసుకురావాలని ఆకాంక్షించారు. గత సంవత్సరంలోని అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకొని, కొత్త సంవత్సరంలో కీర్తనలు వేడుకలకు మరింత శోభను చేకూర్చాయి. కార్యక్రమం అనంతరం చర్చ్ కమిటీ ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ చేయగా,అందరూ ఆనందంగా పాల్గొన్నారు.



నిర్వహించారు. నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ప్రత్యేక ప్రార్థనలు, గీతాలాపనలు నిర్వహించడంతో చర్చ్ పరిసరాలు భక్తిమయంగా మారాయి.ఈ కార్యక్రమంలో పాస్టర్ ప్రత్యేక సందేశాన్ని అందిస్తూ, నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి సదాచరణతో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు.వేడుకల్లో పెద్ద సంఖ్యలో విశ్వాసులు పాల్గొని, పరస్పరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియ చేసుకున్నారు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రార్థనలు, బైబిల్ వచనాల పఠనం, ఈ న్యూ ఇయర్ వేడుకలు సమాజంలో శాంతి, సోదరభావం పెంపొందించాయని పాల్గొన్నవారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో పాస్టర్ జకారయ్య, విలియం దినకర్, కిరణ్, దిలీప్, ప్రశాంత్, అలాగే చర్చి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా అయ్యప్ప పల్లకి సేవ ఏశోభాయాత్ర

**పాల్గొన్న బిఆర్ఎస్ అధ్యక్షులు తోట ఆగయ్య మాజీ జెడ్పిటిసి లక్ష్మణరావు. కృషా రెడ్డి గిరిధర్ రెడ్డి**

ఎల్లారెడ్డిపేట జనవరి 1 (ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో



గురువారం రోజున అయ్యప్ప స్వాములు చే వైభవంగా అయ్యప్ప స్వామి పల్లకి సేవను శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. సేవా కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా టిఆర్ఎస్ అధ్యక్షులు తోట ఆగయ్య, మాజీ జెడ్పీ చైర్మన్ లక్ష్మణరావు, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు లహరి కృషా• రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గిరిధర్ రెడ్డి హాజరయ్యారు. షిరిడి సాయి బాబా ఆలయంలో అయ్యప్ప స్వామి దేవాలయంలో గురుపూజ మరియు మండల మహా పడిపూజ మహొత్సవంను .18వ పడిపూజ కందుకూరి రవి( నారికేల స్వామి )స్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అయ్యప్ప స్వాములు గురు స్వామి రాజు స్వామి, శ్రీనివాస్ గౌడ్ స్వామి, నవీరు స్వామి, భాస్కర్ స్వామి, శ్రీనివాస్ ,గిరిధర్ రెడ్డి స్వామి, మల్లారెడ్డి స్వామి, 200 మంది స్వాములు చక్రస్నానం ,అభిషేకం, మహాన ప్రసాదాన్ని నిర్వహించారు .వివిధ గ్రామాలకు చెందిన భక్తులు హాజరయ్యారు.ఖ

## దుబాయ బాలరాజ్ గౌడ్ గొల్లపల్లి శ్రావణి కి ఆర్థిక సహాయం

**సర్పంచ్ కొండ రమేష్ తెలియజేశారు**

ఎల్లారెడ్డిపేట జనవరి 1( ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గొల్ల పెల్లికి చెందిన విద్యార్థి శ్రావణి తండ్రి లేకపోవడం తన డిగ్రీ చదువుకు కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం సోమార్పేట గ్రామానికి చెందిన దుబాయ్ ఎన్నారై బాలరాజు గౌడ్ శ్రావణి కాలేజీ ఫీజు కొరకు పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించినట్టు తన మిత్రుడు



గొల్లపల్లి సర్పంచి కొండ రమేష్ గౌడ్ కు డబ్బులు అందజేశాడు. ఈ సందర్భంగా బాలరాజ్ గౌడ్ ను కృతజ్ఞతలు తెలియజేశాడు .ఈ కార్యక్రమంలో పాటి దేవయ్య, జబ్బార్, ఆది మల్లయ్య ,కొండ ఆంజనేయులు. అమ్మాయి తల్లిదండ్రులు పాల్గొన్నారు .

## రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

-ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
-రోడ్డు భద్రతా మాసోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి జనవరి – 01(ప్రజా జ్యోతి)
రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు. ఈ నెల 01 వ తేదీ నుంచి 31వ తేదీ వరకు రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా రవాణా శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన భద్రతా నియమాల పోస్టర్లను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. విద్యార్థుల నుంచి వాహనదారుల వరకూ ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు కచ్చితంగా హెల్మెట్ ధరించాలని, కార్ల వాహనదారులు సీటు బెల్ట్ ధరించాలని పిలుపు ఇచ్చారు. ఓవర్ లోడుతో వాహనాలు వెళ్లకూడదని, పరిమితికి మించి ప్రయాణికులను వాహనాల్లో తరలించవద్దని సూచించారు. రోడ్డు భద్రతా నియమాలపై అందరికీ అవగాహన కల్పించేందుకు విద్యార్థులకు వ్యాస, డ్రాయింగ్ పోటీలు నిర్వహించాలని, వివిధ వాహనదారులతో ర్యాలీలు తీయించాలని ఆదేశించారు. రోడ్డు పై వెళ్లే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. రోడ్లపై బ్లాక్ స్పాట్స్ గుర్తించాలని, వాటి నివారణకు ఆర్ అండ్ బీ శాఖ అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని సూచించారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ, మద్యం తాగి డ్రైవింగ్ చేయవద్దని స్పష్టం చేశారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రమాదకర మూలమలుపుల వద్ద



సైన్ బోర్డ్ లు ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్, ఎంవీఐ వంశీధర్, పౌర సరఫరాల శాఖ అధికారి చంద్ర ప్రకాశ్, ఏ ఎంవీఐలు రజనీదేవి, పృథ్వీరాజ్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

## దురలవాట్లకు దూరంగా యువత

షటిల్ టోర్నమెంట్లతో నూతన సంవత్సర వేడుకలు

సుల్తానాబాద్ దర్గా వీధిలో ఆదర్శంగా యువకులు

సుల్తానాబాద్: జనవరి 1 (ప్రజా జ్యోతి) నూతన సంవత్సర వేడుకలను దురలవాట్లకు దూరంగా, ఆరోగ్యకరమైన వాతావరణంలో జరుపుకోవాలనే లక్ష్యంతో సుల్తానాబాద్ పట్టణంలోని దర్గా వీధి యువకులు పదేళ్లుగా కొనసాగిస్తున్న వినూత్న సంప్రదాయాన్ని ఈ ఏడాదీ కొనసాగించారు. డిసెంబర్ 31 రాత్రి మద్యం, అసాంఘిక కార్యకలాపాలకు స్వస్తి పలుకుతూ వీధిలోని యువకులంతా ఒకే వేదికపై కలసి కట్టుగా షటిల్ ఫ్రెండ్లీ టోర్నమెంట్లను నిర్వహించి నూతన సంవత్సరానికి ఆహ్వానం పలికారు. గత పదేళ్లుగా నిరంతరంగా కొనసాగుతున్న ఈ టోర్నమెంట్లు యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడమే కాకుండా పరస్పర స్నేహబంధాలను మరింత బలపరుస్తున్నాయని స్థానికులు పేర్కొంటున్నారు. ఈ ఏడాది కూడా ఉత్సాహంగా నిర్వహించిన షటిల్ పోటీల్లో అనేక మంది యువకులు పాల్గొని తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించారు. చివరగా విజేతలుగా నిలిచిన వారికి నిర్వాహకులు బహుమతులు అందజేశారు. పోటీల అనంతరం వీధి యువకులందరూ కలిసి విందు భోజన కార్యక్రమాన్ని నిర్వహించారు. నూతన సంవత్సరాన్ని ఈ విధంగా ఆరోగ్యకరమైన ఆలోచనలతో, ఐక్యతతో జరుపుకోవడం నేటి యువతకు ఎంతో అవసరమని ఈ సందర్భంగా ఓదెల దేవస్థానం డైరెక్టర్



సామల యమున అన్నారు. దురలవాట్లకు దూరంగా ఉండి క్రీడలు, స్నేహబంధాలు, సామాజిక బాధ్యతతో వేడుకలు జరుపుకోవడం ఇతర ప్రాంతాల యువతకు కూడా స్ఫూర్తిదాయకమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన టోర్నమెంట్ల నిర్వాహకులు పుచ్చు, సలీం, గోరే, నవీద్, సాజిద్, సల్మాన్‌లను పలువురు అభినందించారు. కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు హరికృష్ణతో పాటు పెద్ద సంఖ్యలో యువకులు పాల్గొన్నారు. దర్గా వీధి యువత చేపట్టిన ఈ కార్యక్రమం పట్టణంలో చర్చనీయాంశంగా మారింది.

## కొండాపూర్ ప్రాథమిక పాఠశాలలో మాథ్స్ మేళా ప్రారంభించిన ఏంఈఓ ఆకుల.లక్ష్మి నర్సయ్య

మేడిపల్లి జనవరి 1(ప్రజా జ్యోతి) మండలం లోని కొండాపూర్ ప్రాథమిక పాఠశాలలో గురువారం



మాథ్స్ మేళా కార్యక్రమాన్ని మండల విద్యాధికారి ఆకుల లక్ష్మీ నరసయ్య ప్రారంభించారు. వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో స ృజనాత్మకత పెంపొందించే కార్యక్రమం మాథ్స్ మేళా అని,యూకేజీ నుండి 5 వ తరగతి విద్యార్థులు ప్రదర్శించిన 60 ప్రదర్శితాలను అభినందించారు. ఉన్నత పాఠశాల కాంప్లెక్ ప్రధానోపాధ్యాయులు సత్తార్ ఖలీద్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు రోజా రాణి, నరేంద్ర, నరేష్, వెంకటేష్,%జ్రా% చంద్రశేఖర్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కురుమ సంఘం నూతన కార్యవర్గ ఎన్నికలు ఘనంగా నిర్వహణ

ముస్తాబాద్, జనవరి 1( ప్రజా జ్యోతి ): ముస్తాబాద్ లోనూతనంగా ఏర్పాటు చేసిన కురుమ సంఘానికి సంబంధించిన కార్యవర్గ ఎన్నికలు ఘనంగా నిర్వహించబడ్డాయి. సంఘ సభ్యుల సమక్షంలో నిర్వహించిన ఈ ఎన్నికల్లో అన్ని పదవులకు ఏకగ్రీవంగా ఎన్నికలు జరిగాయి.ఈ ఎన్నికల్లో అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కోశాధికారి (క్యాషియర్), సెక్రటరీ, కార్యదర్శి, సహాయ కార్యదర్శి పదవులకు క్రింది విధంగా



నాయకులను ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా కోడె శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా శీల కనకబీరయ్య, కోశాధికారిగా (క్యాషియర్) కాంతుల ఎల్లం, సెక్రటరీగా కంతుల రాజు, కార్యదర్శిగా శీల చిన్న ఎల్లయ్య, సహాయ కార్యదర్శిగా గంగాల రాజమల్లయ్య గార్లు ఎన్నికయ్యారు.నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ తమపై ఉంచిన విశ్వాసానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, కురుమ సంఘ ఐక్యత, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.ఈ ఎన్నికలను విజయవంతం చేయడంలో సహకరించిన సంఘ సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.

## నారాయణపూర్‌లో సమ్మక్క-సారలమ్మ జాతర దుకాణాల వేలం ఆహ్వానం

సుల్తానాబాద్ జనవరి 1 (ప్రజాజ్యోతి) సుల్తానాబాద్ మండలంలోని నారాయణపూర్ కొదురుపాక గ్రామంలో ఈ నెల 28 నుంచి నిర్వహించనున్న సమ్మక్క – సారలమ్మ జాతర సందర్భంగా వివిధ దుకాణాల వేలానికి జాతర ఉత్సవ కమిటీ ఆహ్వానం పలికింది. ఈ నెల 5వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు నారాయణపూర్ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద కొబ్బరికాయలు, బెల్లం, తలనీలాలు, సీత పానీయం తదితర విభాగాలకు సంబంధించిన దుకాణాల వేలం నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ అవకాశాన్ని ఆసక్తి గల వ్యాపారులు సద్వినియోగం చేసుకోవాలని జాతర ఉత్సవ కమిటీ కోరింది.

## నూతన సంవత్సరం ఓ మంచి పని చేద్దాం

**సర్పంచ్ తన సిబ్బందితో బోర్ రిపేర్ చేయించిన అందే సుభాష్**

ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 1 ప్రజా జ్యోతి ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల తిమ్మాపూర్ గ్రామంలో నూతనంగా ఎన్నికైన పాలకవర్గం సిబ్బంది నూతన సంవత్సర సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ ప్రజల్లో మంచి పని



చేద్దాం వర్షాకాలం అయినా తీవ్ర నీటి ఇబ్బందితో గత ఆరు నెలల నుంచి నీటి కొరత సర్పంచ్ దృష్టికి వెళ్లడంతో వెంటనే నూతన సంవత్సరం పాలకవర్గం పంచాయతీ సిబ్బందితో కలిసి బోరును మోటారు తీపించి రిపేర్ చేపించారు దీంతో మండలమీది వాడ ప్రజలు ఇకనైనా నీటి ఎద్దండి తీరుతుందని సంతోషాన్ని వ్యక్తపరిచారు.ఖ

## ప్రజలతోనే నిత్యం మా పయనం

### నూతన సంవత్సర వేడుకల్లో తూటికుంట్ల గ్రామ సర్పంచ్ తుళ్లూరి లక్ష్మీ నరసయ్య

బోనకల్ జనవరి 01(ప్రజా జ్యోతి):
బోనకల్ మండలం తూటికుంట్ల గ్రామపంచాయతీ పరిధిలో నూతన సంవత్సరం పురస్కరించుకొని స్థానిక యుసిఎం చర్చిలో పౌల్ పాస్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థన నిర్వహించడం జరిగింది. స్థానిక సంస్థల తూటికుంట్ల గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచిగా నూతనంగా ఎన్నిక



కాబడిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు తుళ్లూరి లక్ష్మీనరసయ్య ప్రార్థన కూడికలో పాల్గొని నూతన సంవత్సర కేక్ ని కట్ చేయడం జరిగింది. ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, గ్రామ అభివృద్ధి మా నినాదం అని అన్నారు. సంక్షేమ ఫలాలు ప్రజలందరికీ అందే విధంగా కృషి చేస్తానని అన్నారు. ప్రజలు పంచాయతీ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించినందుకు ఈ సందర్భంగా ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ కంచర్ల అచ్చయ్య, బోనకల్ యూత్ కాంగ్రెస్ నాయకులు కన్నెటి సురేష్, 7వ వార్డ్ మెంబర్ పగిడిపల్లి ఆదినారాయణ,1వ వార్డ్ వార్డ్ మెంబర్ కమతం ఝాన్సీ, 2వ వార్డ్ కంచర్ల సుందరమ్మ, 3వ వార్డ్ నెంబర్ తన్నీరు శ్రీను, 4వ వార్డ్ మెంబర్ పెంట్యాల ప్రవీణ్ ప్రవీణ్, 5వ వార్డ్ నెంబర్ కంచర చిన్నప్ప,6వ మెంబర్ దుంపల సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

## కారేపల్లి కేజీబీవీ కళాశాలలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు.

కారేపల్లి, జనవరి 1 ప్రజా జ్యోతి :
సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి లో గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో బుధవారం ఆంగ్ల సంవత్సరాది2026 వేడుకలు కళాశాల స్పెషల్ అధికారి అధికారి కే. ఝాన్సీ సౌజన్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నూతన



సంవత్సరంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని కోరుతున్నాను. ఈ సంవత్సరం జరగబోయే పరీక్షలలో విద్యార్థులు అందరూ మొదటి స్థానంలో ఉత్తీర్ణులై పాఠశాలకు, మీ తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది కవిత, షాహిన్, సుల్తానా, ఝాన్సీ, విజయ, మమత, అన్నపూర్ణ, విజయలక్ష్మి , పార్వతి, రమ, శ్రీలత, వసంత, కృష్ణవేణి, సమీనా, ఆంటోనీ తదితరులు పాల్గొన్నారు.

## గేటు కారేపల్లి లో నూతన సంవత్సర సంబరాలు

కారేపల్లి, జనవరి 1, ప్రజా జ్యోతి:
సింగరేణి మండల పరిధిలోని గేట్ కా రేపల్లి గ్రామ పంచాయితీ సర్పంచ్ పూసం ఎల్లయ్య, కార్యదర్శి కే. అనుష ల ఆధ్వర్యంలో బుధవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాలకమండలి ఆధ్వర్యంలో నూతన సంవత్సర 2026 కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకొని ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం సర్పంచ్, కార్యదర్శి మాట్లాడుతూ నూతన పాలకవర్గం గ్రామ అభివృద్ధికి పాటుపడాలని మండలంలో అన్ని గ్రామ



పంచాయతీల కంటే మన గేటు కారేపల్లి అభివృద్ధిలో ముందంజలో ఉండాలని గ్రామస్తుల, గ్రామ పెద్దల, అధికారుల, స్థానిక ఎమ్మెల్యే సహాయ సహకారాలతో అందరం కలిసికట్టుగా రాజకీయాలకతీతంగా గ్రామ అభివృద్ధికి పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగనవాడి సిబ్బంది, గ్రామస్తులు, యువత, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సింగరేణి ప్రధాన కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

ప్రజా జ్యోతి, సింగరేణి, జనవరి 1:
సింగరేణి ప్రధాన కార్యాలయ ఆవరణలో గురువారం నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సంస్థ డైరెక్టర్ (ఆపరేషన్స్) శ్రీ ఎల్.వి.సూర్యనారాయణ , విశిష్ట అతిదిలుగా డైరెక్టర్ (పి&పి) కే.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముందుగా కార్పొరేట్ పరిధి లోని అధికారులకు, ఉద్యోగులకు, కుటుంబ సభ్యులకు, సెక్యూరిటీ డిపార్ట్మెంట్, యూనియన్ నాయకులకు మరియు కాంట్రాక్టు కార్మికులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు. 2025-26 ఆర్థిక సంవత్సరములో కంపనీ కి నిర్దేశించిన 72 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకొని ఇప్పటి



వరకు 43 మిలియన్ టన్నులు మాత్రమే ఉత్పత్తి చేసామని, మిగిలిన మూడు నెలల కాలంలో అందరి సమిష్టి కృషితో పనిచేసి, పనిగంటలను సద్వినియోగం చేసుకుని, మన నిర్దేశిత లక్ష్యాలు సాధించడం కోసం ప్రతీ గని కార్మికుడు, సూపర్ వైజర్, అధికారి కృషి చేయాలని తెలిపారు. 2025 సంవత్సరం లో సంస్థ చరిత్రలో ఎన్నడూలేని విధముగా అతి తక్కువ గని ప్రమాదాలు జరిగాయని భవిష్యత్తులో నాణ్యమైన బొగ్గు ఉత్పత్తితో పాటు రక్షణ సూత్రాలు పాటిస్తూ పాటు 'ప్రమాదరహిత సింగరేణి'గా అవతరించాలని కోరారు. అలాగే మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే 2030 నాటికి మన కంపెనీ 100 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని చేరుకుంటుందని, చేరుకోవాలని, అందుకు ప్రతీ సింగరేణీయుడు ముఖ్యంగా యువ కార్మికులు గట్టి దీక్షతో పనిచేయాలని, వివిధ వ్యాపార విస్తరణ చర్యల్లో విజయవంతంగా ముందుకు పోతున్న మన సంస్థ ఇలాగే అభివృద్ధి పథంలో మరో వందేళ్లపాటు కొనసాగాలని, దీని కోసం ప్రతీ కార్మికుడు, అధికారి తమను తాము సమర్థవంతంగా తీర్చిదిద్దుకోవాలని, ఇచ్చిన పని గంటలను సద్వినియోగం చేస్తూ, ఉత్పత్తి, ఉత్పాదకతతో పాటు రక్షణకు తోడ్పడాలని తెలిపారు. సింగరేణి యులు మరియు వారి కుటుంబ సభ్యులందరూ ఆయురారోగ్యలతో, సుఖ శాంతులతో వర్ధిల్లాలని తెలియజేసి కేక్ కట్ చేసి మిఠాయిలు అందజేశారు. జిఎం (పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ శ్రీ జి.వి.కిరణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమములో డైరెక్టర్ (ఆపరేషన్స్) శ్రీ ఎల్.వి.సూర్యనారాయణ , డైరెక్టర్ డైరక్టర్(పి&పి) శ్రీ కే.వెంకటేశ్వర్లు , గుర్తింపు సంఘం (ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రటరీ శ్రీ ఎస్.వి. రమణ మూర్తి , ప్రాతినిధ్య సంఘం (ఐఎన్టియూసి) సీనియర్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ సి.త్యాగరాజన్ , సిఎంఓఏఐ ప్రెసిడెంట్ శ్రీ టి.లక్ష్మీ పతి గౌడ్ , కార్పోరేట్ లోని వివిధ విభాగాల జనరల్ మేనేజర్లు, అధికారులు, ఉద్యోగులు, మహిళా ఉద్యోగులు, సెక్యూరిటీ సిబ్బంధి మరియు కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

# ప్రమాదాల నివారణలో డ్రైవర్లే కీలక పాత్ర ఎస్ ఐ ప్రదీప్

### సత్తుపల్లి డిపోలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు ప్రారంభం

సత్తుపల్లి జనవరి01(ప్రజా జ్యోతి)
ప్రతి వాహనదారుడు ఏకాగ్రతతో, జాగ్రత్తతో వాహనం నడుపుతూ రోడ్డు నియమాలు పాటించిన ట్లయితే రోడ్డు ప్రమాదాలు నివారించ వచ్చునని సత్తుపల్లి ఎస్ ఐ ప్రదీప్ గురువారం అన్నారు.జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాలలో భాగంగా ఆర్టీసీ డిపోలో డ్రైవర్లకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. వాహనాలు అజాగ్రత్తగా నడపవద్దని, ప్రమాదాలు నివారణ ప్రతి ఒక్కరు బాధ్యత అని అన్నారు. ముఖ్యంగా పెద్ద వాహనాలు నడిపే డ్రైవర్లు చాలా ఏకాగ్రతగా వాహనాలు నడిపినట్లయితే, ప్రమాదాలు జరిగే అవకాశం తక్కువగా ఉంటుంది అని అన్నారు. రోడ్డు నియమాలు విధిగా పాటించాలి అని,ఈ సందర్భంగా డ్రైవర్లకు సూచించారు. ప్రతి డ్రైవరు తనకు కుటుంబం ఉంది నా చేతిలో ఎంతోమంది ప్రాణాలు ఉన్నాయి అనే ఆలోచనతోటి అతి జాగ్రత్తగా డ్రైవింగ్ చేస్తే ప్రమాదాలు పూర్తిగా నివారించవచ్చని, సెల్ఫోన్ పూర్తిగా పక్కన పెట్టాలని, ఎంతో జాగ్రత్త అవసరమని తెలియజేశారు.డిపో మేనేజర్ ఊటుకూరి సునీత మాట్లాడుతూ సరి అయిన నిద్ర,సరి అయిన ఆహారం తీసుకుని ప్రతి ఒక్క డ్రైవరు నియమాలు పాటిస్తూ, విధులు నిర్వహించాలని ఆమె సూచించారు. భద్రంగా డ్రైవ్ చేయండి సురక్షితంగా ఉండండి. కుడివైపు నుండి మాత్రమే వాహనాన్ని దాటాలి అని ఈ సందర్భంగా అన్నారు.
తాగి వాహనాన్ని నడపడం చాలా నేరమని,ప్రతి ఒక్క డ్రైవర్ మద్యపానం తీసుకొని వాహనాన్ని నడపకూడదు అని సూచించారు. మనము జాగ్రత్తగా వాహనాన్ని నడుపుతూ ఎదురుగా వస్తున్న వాహనాన్ని కూడా జాగ్రత్తగా గమనించాలి అని ఈ సందర్భంగా డ్రైవర్లకు సూచించారు. ప్రమాదాల నివారణలు డ్రైవర్ల పాత్ర చాలా ముఖ్యమని ఏకాగ్రతతో వాహనాన్ని నడిపి ప్రమాదాల నివారణకు కృషి చేయాలని డ్రైవర్ ను ఈ సందర్భంగా ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పి విజయ శ్రీ, వెల్ఫేర్ కమిటీ మెంబర్ సైదిరెడ్డి,డ్రైవర్లు,ఏడీసీలు సిబ్బంది పాల్గొన్నారు.




# నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరికి మంచి జరగాలి

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి.. నూతన సంవత్సరపు వేడుకలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరికి మంచి జరగాలని



జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో రెవెన్యూ, కలెక్టరేట్ సిబ్బంది, వివిధ శాఖల అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకలలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. రెవెన్యూ సంఘం, ఇతర అధికారుల ఆధ్వర్యంలో నూతన సంవత్సరం సందర్భంగా కలెక్టర్ కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి★ టి.ఎన్.జి.ఓ., టి.జి.ఓ., తహసిల్దార్ సంఘం, పంచాయతీ కార్యదర్శుల సంఘాలకు చెందిన సంఘాల క్యాలెండర్, డైరీలను ఆవిష్కరించారు.నూతన సంవత్సరం సందర్భంగా శుభాకాంక్షలు తెలుపడానికి వచ్చిన వివిధ వర్గాలకు చెందిన అధికారులు, సిబ్బంది నుంచి కలెక్టర్ కేవలం నోట్ బుక్స్, పెన్స్, చదువుకునే పిల్లలకు అవసరమయ్యే స్టేషనరీ వస్తువులు మాత్రమే తీసుకున్నారు.ఖమ్మం బాల సదనంకు చెందిన పిల్లలు,ఎస్సి, బీసీ, మైనారిటీ గురుకులాల పిల్లలు జిల్లా కలెక్టర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.పిల్లలు సొంతంగా తయారు చేసిన గ్రీటింగ్ కార్డులను కలెక్టర్ పరిశీలించి అభినందించారు.అదనపు కలెక్టర్లు, డిఆర్ఓ, చాంబర్ ఆఫ్ కామర్స్ కమిటీ, బ్రహ్మకు మారీలు, జూబ్లీ క్లబ్ కమిటీ, రైస్ మిల్స్ అసోసియేషన్,పోలీస్ శాఖ, ఉన్నతాధికారులు,రాజకీయ పార్టీల ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు కలెక్టర్ ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరికి మంచి జరగాలని,నూతనంగా ఎంపికైన సర్పంచులు, వార్డు సభ్యులు ఆధ్వర్యంలో గ్రామ పాలన బాగుండాలని, నూతన సంవత్సరంలో ఖమ్మం నగర వ్యాప్తంగా రోడ్డు పనులు,





వివిధ అభివృద్ధి పనులు పూర్తి కావాలని,అభివృద్ధిలో దూసుకు పోవాలని అన్నారు. నూతన సంవత్సరంలో జిల్లా సర్వతోముఖాభివృద్ధితో ఆదర్శంగా నిలుస్తుందని కలెక్టర్ ఆకాంక్షించారు.

## కాలంతో పాటు కదలడం మానవ లక్షణం..

### దర్శక, నిర్మాతలు ఎస్వీ. కృష్ణారెడ్డి, అచ్చిరెడ్డి

తల్లాడ, జనవరి 1 (ప్రజా జ్యోతి న్యూస్):
సరికొత్త సంకల్ప సాధన దిశగా కొత్త సంవత్సరంలో అడుగులు వేయాలని సుప్రసిద్ధ సినీ దర్శక, నిర్మాతలు ఎస్వీ కృష్ణారెడ్డి,కె.అచ్చిరెడ్డి ఆకాంక్షించారు. తల్లాడ మండలం, అన్నారుగూడెం గ్రామానికి చెందిన దాసరి పద్మ స్మారక యువజన సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో





రూపొందించిన 2026 సంవత్సర క్యాలెండర్ ను గురువారం ప్రముఖ సినీ దర్శకుడు రేలంగి నరసింహారావుతో కలిసి వారు ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కొత్త సంవత్సరం ఎప్పుడైనా గడిచిన కాలం అనుభవాలతో భవిష్యత్తులోకి అడిగిడుతుందని, కాలం మును ముందుకే నడుస్తుందన్నారు .కాలంతో పాటు కదలడం మానవ లక్షణమని,చైతన్య సాకారమైన కాల పరిణామాలకు అనుగుణంగా లక్ష్యాన్ని సాధించేందుకు ప్రయత్నించాలని వారు హితవుపలికారు. ప్రతి ఒక్కరి జీవితంలో మంచి మార్పుకు నూతన సంవత్సరం నాంది పలకాలని వారు కోరారు. చలనచిత్రరంగంలో దర్శక దిగ్గజం, బహుముఖ ప్రజ్ఞాశాలి, సామాజిక సేవస్ఫూర్తి ప్రదాతలైన దర్శకరత్న దాసరి నారాయణరావు- పద్మ దంపతుల స్మారకార్థం దాసరి పద్మ స్మారక యువజన సాంస్కృతిక సమాఖ్యను స్థాపించి గుమ్మా నరేష్ చేస్తున్న నిరంతర సేవా కార్యక్రమాలు అభినందనీయమని కొనియాడారు. కార్యక్రమంలో ప్రముఖ సినీ దర్శకులు రేలంగి నరసింహారావు, గుడా రామకృష్ణ, అడపాల వెంకటేశ్వరావు, దాసరి పద్మ స్మారక యువజన సాంస్కృతిక సమాఖ్య అధ్యక్షుడు గుమ్మా నరేష్, సమన్వయకర్త దుగ్గిదేవర అజయ్ కుమార్, కార్యదర్శి తిగుళ్ళనరసింహారావు, రాయల శ్రీనివాసరావు (చంటి), కె.లక్ష్మణ్ పాల్గొన్నారు.

## మారుమూల ప్రాంతాల్లో రెడ్‌క్రాస్ సేవలు ఎంతో విలువైనవి

### కలెక్టరు చేతుల మీదుగా రగ్గులు, డ్రస్ మెటీరియల్స్ పంపిణీ ప్రారంభం

భద్రాచలం, జనవరి 1,ప్రజాజ్యోతి :
ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మారుమూల గిరిజన ప్రాంతాల్లో రెడ్‌క్రాస్ సంస్థ అందిస్తున్న సేవలు ఎంతో విలువైనవి అని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పేర్కొన్నారు. భద్రాచలం డివిజన్‌లోని మారుమూల ప్రాంతాల్లో రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో చేపట్టిన రగ్గులు, డ్రస్ మెటీరియల్స్ పంపిణీ కార్యక్రమాన్ని గురువారం కలెక్టర్ ప్రారంభించారు. ఈ



సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అనేక ఏళ్లుగా రెడ్‌క్రాస్ గిరిజన గ్రామాల్లో సేవలందిస్తూ తమ దాతృత్వాన్ని చాటుతుందని, వైద్యశిబిరాలు, కంటి ఆపరేషన్లు, పేద విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ , వరదల సమయంలో ఆహారం, నిత్యవసరాల పంపిణీ వంటి సేవలందిస్తోందని పేర్కొన్నారు. అనంతరం రూ. 10 లక్షలు విలువ చేసే 250 టార్పాలిన్లు, 700 మందికి డ్రస్ మెటీరియల్స్ పంపిణీని రెడ్‌క్రాస్ జిల్లా కోఆర్డినేటరు డాక్టర్ ఎస్ఎల్ కాంతారావుతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డా ఎస్. ఎల్.కాంతారావు, వై.సూర్యనారాయణ, జి. రాజారెడ్డి, డావి. కామేశ్వరరావు, ప్రొఫెసర్.పి.పద్మ, ఆరుద్ర సత్యనారాయణ, ఆదినారాయణ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# 325 జర్నలిస్టు కుటుంబాల నివాస హక్కు కోసం రాజీలేని పోరాటం

### రాజ్యాంగపు నాలుగో స్తంభానికి గూడు లేదనటం భావ్యమా
### నూతన సంవత్సరంలో మంత్రుల మనసులు మారాలని ఆకాంక్ష
### న్యాయం జరిగే వరకు ఉద్యమం ఆగదని టిడబ్ల్యూజేఎఫ్ స్పష్టం

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:
ప్రజాస్వామ్యానికి కాపలాదారులుగా నిలిచే జర్నలిస్టులకే నేడు నివాస భద్రత లేకపోవడం అత్యంత దురదృష్టకరమని, ఖమ్మంలోని 325 జర్నలిస్టు కుటుంబాల నివాస హక్కు సాధించే వరకు రాజీలేని పోరాటం కొనసాగుతుందని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ టిడబ్ల్యూజే ఎఫ్ హెచ్-2843 ఖమ్మం జిల్లా అధ్యక్షుడు టి. సంతోష్ చక్రవర్తి స్పష్టం చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో నూతన సంవత్సరాన్ని స్వాగతిస్తూ నిర్వహించిన కేక్ కటింగ్ కార్యక్రమంలో ఆయన జర్నలిస్టులను ఉద్దేశించి మాట్లాడారు.నూతన సంవత్సరం కేవలం క్యాలెండర్ మార్పు మాత్రమే కాదని, జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం, భద్రత కోసం మరింత దృఢమైన ఉద్యమాలకు నాంది కావాలని ఆయన అన్నారు. ఖమ్మం జిల్లాలో అర్హులైన 325 మంది జర్నలిస్టులకు 200 గజాల చొప్పున ఇళ్ల స్థలాలు కేటాయించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని, ఈ అంశాన్ని నిర్లక్ష్యం చేయడం సహించేది లేదని హెచ్చరించారు.ఇళ్ల స్థలాల అంశంలో పాలకులను,అధికారులను నిత్యం ప్రశ్నిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు.జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం సాగుతున్న పోరాటం రాజకీయ ప్రయోజనాల కోసం కాదని,వ్యక్తిగత లాభాల కోసం కూడా కాదని సంతోష్ చక్రవర్తి స్పష్టంగా తెలిపారు. ఇది సమాజానికి సేవ చేస్తున్న జర్నలిస్టుల జీవన భద్రత, వారి కుటుంబాల భవిష్యత్తు కోసం సాగిస్తున్న న్యాయపోరాటమని అన్నారు. ప్రభుత్వాలు మారినా,పాలకులు మారినా జర్నలిస్టుల సమస్యలు పరిష్కారమవకుండా కొనసాగితే ప్రశ్నించడం జర్నలిస్టు వృత్తి బాధ్యతేనని వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో భాగంగా టిడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కోశాధికారి అర్వపల్లి నగేష్ జన్మదిన వేడుకలను కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా నగేష్ కి జిల్లా అధ్యక్షుడు నూతన సంవత్సర శుభాకాంక్షలతో






పాటు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. జర్నలిస్టుల హక్కుల సాధన కోసం ఐక్యంగా,సంఘటితంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని టిడబ్ల్యూజేఎఫ్ నాయకత్వం స్పష్టం చేసింది.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ, కోశాధికారి అర్వపల్లి నగేష్, ఉపాధ్యక్షులు అంతోటి శ్రీనివాస్, అమరబోయిన ఉపేందర్, కాసోజు శ్రీధర్,సుధాగాని కరుణాకర్, కప్పల మధు గౌడ్,కందరపోయిన నాగకృష్ణ, సంతోష్ , సతీష్ , కొదుమూరి భద్రయ్య, ఎలుగోటి వెంకట్, కరాటే వేణు, నాయిని స్వాతి, రాంబాబు,తుమ్మలపల్లి శ్రీనివాస్, షేక్ సోందుమియా, మల్లెల శిల్ప,కుంభం రవికుమార్, మణిదీప్, దిలీప్, తనుష్, వివేక్, నవీన్, అవినాష్, షకీల్, విగ్నేష్, నరేందర్, స్వర్ణ కుమార్, కాశీరాం, అఖిల్,రఫీ, భూక్య విగ్నేష్,అశోక్,సందీప్,సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం ఏరియా జిఎం కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

ప్రజా జ్యోతి, సింగరేణి, జనవరి 1 :
కొత్తగూడెం ఏరియా జి.ఎం కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతి



థిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు పాల్గొని కేక్ కట్ చేసి ఉద్యోగులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ కార్మికులందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. కొత్తగూడెం ఏరియాకు ఉద్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను రక్షణతో పూర్తి చేసుకోవాలని అన్నారు. నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలలో రక్షణతో చేయుటకు సహకారాన్ని అందిస్తున్న అధికారులకు, ఉద్యోగులకు, కార్మికుల సంఘ నాయకులకు అభినందనలు తెలియజేశారు. ఈ సంవత్సరం యువ రక్తంతో నిండిన సింగరేణి చూస్తున్నానని, ఏరియాకు నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాన్ని తప్పకుండా సాధించగలమని అన్నారు. సింగరేణి సంస్థ ప్రతి ఒక్క ఉద్యోగ సంక్షేమానికి మరియు ఆరోగ్యానికి ఎన్నో లక్షలు ఖర్చు పెట్టడానికి కూడా వెనుకాడడం లేదనీ, ప్రతి ఒక్క ఉద్యోగి మరియు వారి కుటుంబ సభ్యులు ఆరోగ్యం పట్ల చాలా శ్రద్ధ వహించి తగిన జాగ్రతలు వహించాలని సూచించారు. ట్రీట్మెంట్ విషయంలో సింగరేణి కల్పించే అవకాశాన్ని వినియోగించుకోవాలని, ఉద్యోగస్తుడు ఆరోగ్యంగా ఉండడం కోల్ ప్రొడక్షన్ కు కూడా సహాయపడుతుందని, కొత్తగూడెం ఏరియా ప్రారంభించినప్పటి నుండి ఇప్పటి వరకు బొగ్గు ఉత్పత్తి రవాణాలలో ఎన్నో సరికొత్త రికార్డులను సృష్టిస్తూ కొత్తగూడెం ఏరియా పేరు సింగరేణి లోనే రికార్డును నెలకొల్పడం ఎంతో సొంతోషదాయకమని, దీనికి ముఖ్య భూమిక పోషిస్తూ భాగస్థులైన ఉద్యోగులను, సూపర్వైసర్లను, యూనియన్లను మరియు అధికారులను అభినంధించినారు. అనంతరం ఈ సంవత్సరంలో సర్వీసులు లింకెడ్ ప్రమోషన్స్ (కొత్తగూడెం ఏరియా (74)



, సత్తుపల్లి ఏరియా (40), టైం రేటెడ్ వేకెన్సీ (కొత్తగూడెం ఏరియా (27), సత్తుపల్లి ఏరియా (15)) లలో అర్హత కలిగిన ఉద్యోగులకు ప్రమోషన్ ఆర్డర్లను జిఎం గారు అందజేసి ప్రమోషన్ తీసుకున్న ఉద్యోగస్తులకు అభినందనలు తెలిపారు. అనంతరం వారు కాంట్రాక్ట్ ఉద్యోగస్తులకు మార్చ, 2024 సంవత్సరం వరకు సీఎంపీఎఫ్ ఎకౌంట్లో ఉన్న మొత్తం అమౌంట్ వివరాలను తెలియజేసే స్లిప్పులను అందజేశారు కాంట్రాక్టు ఉద్యోగస్తులు వారి మొత్తం సర్వీసు అయిపోయేంతవరకు ఆ అమౌంట్ ను తీసుకోకుండా దాచుకొని పదవి విరమణ అనంతరం వాటిని సద్వినియోగపరుచుకోవాలని ఈ సందర్భంగా వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం జిఎం గారితోపాటు కొత్తగూడెం ఏరియా ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ వి. మల్లికార్జునరావు, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, ఎస్ఓ టు జిఎం జి.వి కోటిరెడ్డి, ఏజిఎంలు సిహెచ్.రామకృష్ణ, బీభత్స, జి.వీ మోహన్ రావు, ఏజెంట్ రామ్ భరోస్ మహతో , ఏరియా సేఫ్టీ ఆఫీసర్ ఎం వెంకటేశ్వర్లు, డిజిఎంలు ఎన్. యోహాన్, జై క్రిస్టఫర్, వివిధ విభాగాలధిపతులు, అధికారులు, యూనియన్ నాయకులు, సూపర్వైజర్లు, ఉద్యోగస్తులు, కాంట్రాక్ట్ ఉద్యోగులు పాల్గొన్నారు మరియు జి.ఎం కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# టీడబ్ల్యూజేఎఫ్ మీడియా డైరీని ఆవిష్కరించి గవర్నర్

హైదరాబాద్, జనవరి 01(ప్రజాజ్యోతి): తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రూపొందించిన 2026 సంవత్సరం మీడియా డైరీని రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ గురువారం హైదరాబాద్ లోని లోక్ భవన్(రాజ్







భవన్)లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య ఫెడరేషన్ సంఘం గురించి, మీడియా డైరీ గురించి గవర్నర్ కు వివరించారు. మీడియా డైరీని పరిశీలించిన గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మాట్లాడుతూ, సమగ్ర సమాచారంతో రూపొందించిన ఈ మీడియా ప్రతి ఒక్కరికి ఉపయుక్తంగా ఉంటుందని అన్నారు. మీడియా డైరీ రూపొందించి ఫెడరేషన్ ప్రతినిధులను గవర్నర్ అభినందించారు. అంతకుముందు కార్యక్రమంలో పాల్గొన్న మామిడి సోమయ్యతో పాటు ఫెడరేషన్ రాష్ట్ర కో–కన్వీనర్లు పులిపలుపుల ఆనందం, వల్లాల జగన్, బండి విజయ్ కుమార్, తన్నీరు శ్రీనివాస్, కుడితాడు బాపురావు, నాయకులు పద్మనాభరావు, జె.ఉదయభాస్కర్ రెడ్డి, గోపాల్ తదితరులు గవర్నర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షు తెలిపారు. అనంతరం సచివాలయంలో రాష్ట్ర సమాచార, పౌరసంబధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, స్పెషల్ కమీషనర్ సీహెచ్ ప్రియాంక లు టీడబ్ల్యూజేఎఫ్ మీడియా డైరీని వేర్వేరుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ ప్రతినిధులు మంత్రికి, స్పెషల్ కమీషనర్ లకు పూల బొకే ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## గ్రేటర్ పరిధిలో జిల్లాల విభజన

### ఫ్యూచర్ సిటీతో కొత్త జిల్లాకు ఛాన్స్
### కసరత్తు చేస్తోన్న ప్రభుత్వం

హైదరాబాద్,జనవరి1(ప్రజాజ్యోతి): హైదరాబాద్ మహానగర పాలక సంస్థను పునర్విభజించిన తరహాలోనే గ్రేటర్ పరిధిలో జిల్లాలను మార్చేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. కొత్తగా ఏర్పాటైన ఫ్యూచర్‌సిటీ పోలీస్ కమిషనరేట్, పునర్విభజించిన హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ల హద్దులు.. జిల్లాల సరిహద్దులు ఒకే విధంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకు అనుగుణంగా కొన్ని మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉంది. దీనిని బట్టి మరో కొత్త జిల్లా ఏర్పడే అవకాశం ఉంది. కొత్తగా ఏర్పాటైన ఫ్యూచర్‌సిటీ కమిషనరేట్ పరిధికి సమానంగా ఒక కొత్త జిల్లాను ఏర్పాటు చేయనున్నారని తెలిసింది. వీటికి సంబంధించిన డ్రాఫ్ట్ నోటిఫికేషన్ కొద్ది రోజుల్లో విడుదల చేయనున్నట్టు




సమాచారం. గ్రేటర్ పరిధిలో కొద్దిరోజుల క్రితం వరకు 3 పోలీస్ కమిషనరేట్లు, మూడు జిల్లాలున్నాయి. గ్రేటర్ హైదరాబాద్ పరిధి నాలుగు పోలీస్ కమిషనరేట్లుగా మారిన నేపథ్యంలో మూడు జిల్లాల పరిధిని కూడా మార్చాలంటూ సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించినట్టు తెలిసింది. హైదరాబాద్, మల్కాజిగిరి జిల్లాల సరిహద్దులను మార్చేందుకు రెవెన్యూశాఖ ఉన్నతాధికారులు వివరాలు సేకరిస్తున్నారని సమాచారం. హైదరాబాద్ జిల్లాలో మార్పులు.. చేర్పులు చోటుచేసుకోనున్నాయి. జిల్లాలో 16 మండలాలున్నాయి. ఇందులో తిరుమలగిరి, మారేడ్‌పల్లి మండలాలను మల్కాజిగిరి జిల్లాలోకి మార్చనున్నారు. అమీర్‌పేట మండలంలోని బేగంపేట ప్రాంతాన్ని కూడా మల్కాజిగిరి జిల్లాలో భాగం చేయనున్నారు. హైదరాబాద్ జిల్లాల సరిహద్దు మండలాలుగా బండ్లగూడ, బహదూర్‌పురలుండగా... ఇకపై రాజేంద్రనగర్, శంషాబాద్ మండలాలకు విస్తరించనుంది. ఈ మండలాల్లో జీహెచ్ఎంసీ పరిధి ఎంత వరకు ఉంటుందో.. అంతవరకు మాత్రమే హైదరాబాద్ జిల్లా పరిధిలోకి రానుంది. మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా ప్రస్తుతం సైబరాబాద్, మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ల పరిధిలో ఉంది. పునర్విభజన అనంతరం మల్కాజిగిరి కమిషనరేట్ పరిధి ఎంతవరకు ఉందో... జిల్లా అంతవరకు విస్తరించనుంది. మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలో రంగారెడ్డి జిల్లాలోని సరూర్‌నగర్, హయత్‌నగర్ మండలాలు విలీనం కానున్నాయి. మల్కాజిగిరి లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని ఎల్బీనగర్(రంగారెడ్డి జిల్లా), కంటోన్మెంట్(హైదరాబాద్ జిల్లా) శాసనసభ నియోజకవర్గాలు మేడ్చల్ జిల్లా పరిధిలోకి రానున్నాయి. మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలో అబ్దుల్లాపూర్‌మెట్ మండలం ఉండగా... అది జీహెచ్ఎంసీ పరిధి దాటి ఉండడంతో ఈ మండలంపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు. రంగారెడ్డి జిల్లా పరిధి విస్తృతంగా ఉండడం, జిల్లా పరిధిలో ఐటీ సంస్థలు, పరిశ్రమలు, గేటెడ్ కమ్యూనిటీలుండడంతో అర్బన్, రూరల్ జిల్లాలుగా విభజించనున్నారు. సైబరాబాద్ పోలీస్ కమిషరేట్ పరిధి మొత్తాన్ని అర్బన్ జిల్లాగా, ఫ్యూచర్‌సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిని రూరల్ జిల్లాగా విభజించనున్నారు. షాద్‌నగర్, శంషాబాద్ రూరల్ మండలం, చేవెళ్ల, ఆమనగల్లు, కేశంపేట, తలకొండపల్లి, మాడ్గుల, యాచారం, మంచాల, కందుకూరు, మహేశ్వరం మండలాలను రూరల్ జిల్లాగా ఏర్పాటు చేయనున్నట్లు తెలుస్తోంది.

# బార్‌లో బాంబు బ్లాస్ట్..

మొదటిపేజీ తరువాయి..

సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను ఆసుపత్రులకు తరలిస్తున్నారు. ఈ ఘటనలో ఉగ్ర కుట్ర లేదని అధికారిక వర్గాలు వెల్లడించాయి. బాణసంచా కారణంగా ఈ పేలుడు సంభవించి ఉండొచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. స్విస్ ఆల్ప్స్ పర్వతశ్రేణుల నడుమ ఉన్న ఈ క్రాన్స్ మోంటానా నగరం ప్రముఖ పర్యాటక స్థలం. ఏటా డిసెంబరు–జనవరి సమయంలో ఇక్కడ పర్యాటకుల తాకిడి విపరీతంగా ఉంటుంది. గత కొంతకాలంగా ఇక్కడ కార్చిచ్చులు చోటుచేసుకుంటున్నట్లు సమాచారం.



# ప్రాజెక్టుల మార్పులో భారీ స్కామ్

మొదటిపేజీ తరువాయి..

ఆ తర్వాత ముఖ్యమంత్రి మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ నేతలది సంకుచిత స్వభావమని విమర్శించారు. కేసీఆర్ నోరు తెరిస్తే అబద్ధాలే మాట్లాడుతారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ హయాంలోని పదేళ్లలో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం నదీ జలాల అంశాలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. ఈ ప్రజంటేషన్‌కు హాజరై ప్రసంగించారు సీఎం రేవంత్‌రెడ్డి. తెలంగాణకు రావాల్సిన నీటి వాటాపై ఏపీ ప్రభుత్వంపై తీవ్ర వత్తిడి తెస్తున్నామని చెప్పుకొచ్చారు. గతంలో కేసీఆర్, హరీశ్‌రావు చేసిన సంతకాలే తెలంగాణకు మరణశాసనంగా మారాయని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీ నీటి చౌర్యం చేస్తున్న.. తెలంగాణ వాటాను మనం వాడుకోలేని పరిస్థితిలో ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కమిషన్ల కోసమే జూరాల నుంచి శ్రీశైలానికి ఆ ప్రాజెక్టును మార్చారని మండిపడ్డారు. తల వదిలేసి తోక దగ్గర నీళ్లు తెచ్చేలా ప్రాజెక్టు డిజైన్ చేశారని విమర్శించారు. ఏపీకి 512, తెలంగాణకు 299 టీఎంసీల ఒప్పందాన్ని కేసీఆర్ చేశారని ఆరోపణలు చేశారు. ఏపీకి 66శాతం నీళ్లు శాశ్వత హక్కు వచ్చేలా కేసీఆర్ సంతకం చేశారని ధ్వజమెత్తారు. తెలంగాణ నీటి లెక్కలు చూస్తుంటే ఆశ్చర్యం వేస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. తెలుగు రాష్ట్రాల మధ్య జలవివాదం సృష్టించి.. తద్వారా లబ్ది పొందాలని భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ ప్రయత్నిస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ప్రధానంగా నీళ్ల హక్కుల కోసమే తెలంగాణ ఉద్యమం జరిగింది. కృష్ణా, గోదావరి జలాలను సక్రమంగా వాడుకుంటే ఎంతో అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తెలంగాణ నిలిచి ఉండేది. నీళ్ల కోసం ఉమ్మడి రాష్ట్రంలో పీజేఆర్ స్వంత ప్రభుత్వాన్ని నిలదీశారు. గతంలో నీళ్ల విషయంలో ఎన్నో పొరపాట్లు జరిగాయి. ఆ పొరపాట్లను సరిదిద్దుకుంటూ ముందుకు వెళ్తున్నాం. ఉమ్మడి ఏపీకి కృష్ణా జలాల్లో 811 టీఎంసీలు కేటాయించారు. రాష్ట్రం విడిపోయినప్పుడు కృష్ణా జలాల్లో ఏపీకి 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఎంసీలు అని చెప్పారు. తెలంగాణకు 299 టీఎంసీలు చాలని అంగీకరిస్తూ పదేళ్ల కాలానికి కేసీఆర్ సంతకం చేశారు. కేసీఆర్ పెట్టిన సంతకం ఏపీకి అడ్వాంటేజ్‌గా మారింది.



అప్పుడు ఏపీకి 66శాతం, తెలంగాణకు 34 శాతం జలాలకు ఆయన అంగీకరించారు. తదుపరి బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ తీర్పు రాకుండా వాయిదా వేయిస్తున్నారు. నదీపరివాహకం ప్రకారం చూస్తే.. కృష్ణా జలాల్లో తెలంగాణకు 71శాతం రావాలి. నదీ పరివాహకం ప్రకారం జలాలు కావాలని వాదించాల్సి ఉండగా.. కేసీఆర్ అలా అడగలేదు. కృష్ణాలో 299 టీఎంసీలకు కేసీఆర్ అంగీకరించారని ఇవాళ కేఆర్ఎంబీ అంటోంది. బీఆర్ఎస్ మనుగడ కష్టమని కేసీఆర్ గుర్తించారు.. అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో, ఆ తర్వాత జరిగిన ఉప ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి పరాజయం పాలైంది. ఎన్నికల్లో వరుస ఓటములతో భారత రాష్ట్ర సమితి మనుగడ కష్టమవుతోందని కేసీఆర్ గుర్తించారు. మళ్లీ జలవివాదం రేపి, ఇరు రాష్ట్రాల మధ్య వైషమ్యాల సృష్టించి తన పార్టీని బ్రతికించుకోవాలని ప్రయత్నిస్తున్నారు. దాంట్లో భాగంగా ఒక అబద్దాల సంఘాన్ని ఏర్పాటుచేసుకొని కాంగ్రెస్ ప్రభుత్వంపై లేనిపోని అపోహలు సృష్టించేందుకు ప్రయత్నం చేస్తున్నారు. పార్టీని బతికించుకునేందుకు మళ్లీ నీళ్ల సెంటి మెంట్‌ను వాడుకుంటున్నారు. చంద్రబాబు పేరు చెప్పి తెలంగాణలో మళ్లీ పార్టీని బతికించుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారు‘ అని సీఎం విమర్శించారు. పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టుకు కేసీఆర్ ఏడేళ్ల వరకు డీపీఆర్ సమర్పించలేదు. డీపీఆర్ రూపొందించకుండానే రూ.27వేల కోట్లు ఖర్చు చేశారు. డీపీఆర్ రూపొందించలేదు కాబట్టి.. పర్యావరణ అనుమతులు కూడా రాలేదు. అనుమతులు లేని ప్రాజెక్టులు నిర్మిస్తున్నారని పాలమూరు రంగారెడ్డిపై కేసులు వేశారు. సుప్రీంకోర్టులో కేసులు వేయడంతో పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టు సాగునీటి ప్రాజెక్టు కాదని అఫిడవిట్ వేశారు. తాగునీటి కోసం 7.15 టీఎంసీల సామర్థ్యంతో ప్రాజెక్టు నిర్మిస్తున్నామని కోర్టుకు చెప్పారు. కమిషన్ల కోసం పంపులు, లిఫ్టుల కంపెనీలకు రూ.27వేల కోట్లు చెల్లింపులు చేశారు. ఎత్తిపోతల ప్రాజెక్టుల ద్వారా అయితేనే కమిషన్లు భారీగా వస్తాయని కేసీఆర్ కుట్ర చేశారు. పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టుకు జూరాల నుంచి నీటిని తీసుకునేలా రూపొందించారు. జూరాల నుంచి అయితేనే లిఫ్టులు ఎక్కువ పెట్టలేమని భావించిన కేసీఆర్ దాన్ని శ్రీశైలానికి మార్చారు. తల దగ్గర నుంచి నీరు తీసుకునేది వదిలేసి తోక దగ్గర నీళ్లు తీసుకునేలా డిజైన్ చేశారు. శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి 0.25 టీఎంసీలు మాత్రమే తీసుకునే దుస్థితి ఏర్పడింది. ఏపీ ప్రభుత్వం మాత్రం రోజుకు 13 టీఎంసీలు తరలించేలా ప్రాజెక్టులు పూర్తి చేసుకున్నది. ఏపీలో పనిచేసిన ఆదిత్యనాథ్ దాస్‌ను సలహాదారుగా నియమించుకున్నారని ఆరోపిస్తున్నారు. ఆయనకు తెలంగాణలోని ఇరిగేషన్ ప్రాజెక్టులపై పూర్తి అవగాహన ఉన్నది. కేసీఆర్‌కు ఆహ్వానం పలుకుతున్నా.. శాసనసభలో చర్చ చేద్దాం రండి. సభలో మంచి సంప్రదాయాన్ని నెలకొల్పుదాం అని సీఎం అన్నారు. ఇదిలావుంటే పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేయాలంటే రూ.80 వేల కోట్లు అవసరమని తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ ప్రాజెక్టుపై రూ.27 వేల కోట్లు ఖర్చు చేసినట్లు భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం చెప్పిందన్నారు. నీటి వాటాలపై అసెంబ్లీలో శుక్రవారం చర్చ జరగనున్న దృష్ట్యా 'నీళ్లు–నిజాలు' అంశంపై ప్రజాప్రతినిధులకు అవగాహన కోసం మంత్రి ఉత్తమ్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, పలువురు మంత్రులు పాల్గొన్నారు. ఏపీ చేపట్టిన రాయలసీమ ఎత్తిపోతల ప్రాజెక్టు, ఇతరపథకాలపై ఉత్తమ్ వివరణ ఇచ్చారు. పాలమూరు ప్రాజెక్టు కోసం గత ప్రభుత్వం రూ. 27 వేల కోట్లు ఖర్చు చేసినా ఒక్క ఎకరానికి కూడా నీళ్లు ఇవ్వలేదు. ఇప్పుడు ఆ ప్రాజెక్టు పూర్తి చేయడానికి రూ.80 వేల కోట్లకుపైగా కావాలి. రూ.80వేల కోట్ల ప్రాజెక్టుపై రూ.27వేల కోట్లు ఖర్చు చేస్తే 90 శాతం పూర్తయినట్టా? మేం వచ్చాక రూ.7 వేల కోట్లు ఖర్చు చేశాం. కాంగ్రెస్ ప్రభుత్వం తట్టెడు మట్టి తీయలేదని ప్రతిపక్షం దుష్ప్రచారం చేస్తోందని ఉత్తమ్ మండిపడ్డారు.

## పలువురు పోలీస్ సిబ్బంది పదవీవిరమణ

హైదరాబాద్,జనవరి1(ప్రజాజ్యోతి): గచ్చిబౌలి లోని సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆడిటోరియంలో గురువారం జరిగిన పదవీ విరమణ చేసిన పోలీసు సిబ్బందిని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ యం. రమేష్, జాయింట్ సీపీ డాక్టర్ గజరావు భూపాల్,పూలమాలవేసి శాలువతో ఘనంగా సన్మానించి ఆత్మీయ వీడ్కోలు తెలిపారు. అనంతరం పదవీ విరమణ చేసిన సిబ్బందికి పెన్షన్ పత్రాలను అందజేశారు. పదవీ విరమణ చేసిన వారిలో.. శంషాబాద్ జోన్ ఏడీసీపీ కె. పూర్ణ చందర్, మైలార్ దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్ స్పెక్టర్ కె సత్యా కుమార్, సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ ఏఆర్ఎస్ఐ జి. వెంకటేశ్వర్లు ఉన్నారు. పదవీ విరమణ పొందిన అధికారుల కుటుంబ సభ్యులు, సహచరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఆత్మీయ వేడుకలా మార్చారు. రెటైర్ అయిన సిబ్బంది డిపార్ట్‌మెంట్ తో తమ అమూల్యమైన అనుభవాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. పోలీస్ ఉద్యోగ నిర్వహణలో సుదీర్ఘకాలంగా అంకిత భావంతో పనిచేసి పదవీ విరమణ చేస్తున్న సిబ్బందికి అభినందనలు తెలిపారు. జీవితంలో ముఖ్యంగా ప్రతి మనిషి కృతజ్ఞతా భావం కలిగి ఉండాలన్నారు. పోలీసులు విధుల్లో తీరిక లేకుండా ఉన్నప్పటికీ, కుటుంబ బాధ్యతలను నిర్వర్తించే మహిళలను అభినందిస్తూ సీపీ భావోద్వేగానికి లోనయ్యారు. సమాజంలో ఆన్‌లైన్ బెట్టింగ్ పెద్ద వ్యసనంగా తయారయ్యిందన్నారు. బెట్టింగ్ వంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. కొత్తగా వచ్చిన బిఎన్ఎస్ఎస్ చట్టలపై పోలీస్ సిబ్బంది అవగాహన పెంచుకోవాలని సూచించారు. పోలీస్ అధికారులు బదిలీ లు జరిగినప్పుడు వారు కో–ఆపరేటివ్ సొసైటీలో జమ చేసుకున్న డబ్బు తీసుకోవడానికి ఇబ్బందులు తలెత్తుతున్నాయని తమ దృష్టికి వచ్చిందన్నారు. త్వరలోనే సంబంధిత ఇతర కమిషనరేట్ కో–ఆపరేటివ్ సొసైటీలతో అవగాహనా ఒప్పందాలు (ఎంఓయూలు) కుదుర్చుకుని సమస్య పరిష్కరిస్తామన్నారు. అనంతరం జాయింట్ సీపీ డాక్టర్ గజరావు భూపాల్, ఐపిఎస్ మాట్లాడుతూ... మన నడవడిక ను బట్టే మన పిల్లలు అనుసరిస్తారన్నారు. ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతూ.. తమ అనుభవాన్ని సమాజ సేవకు వినియోగించాలని సూచించారు. రిటైర్ మెంట్ డబ్బును భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఆచితూచి ఖర్చు చేయాలన్నారు. రిటైర్మెంట్ అనేది కేవలం ఉద్యోగానికే, కానీ పదవీ విరమణ చేసిన వారు సైతం పోలీస్ డిపార్ట్ మెంట్ కు అనుబంధంగా పని చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ డీసీపీ బి. రాజేశ్, ఎస్ బీ డిసిపి వైవీఎస్ సుధీంద్ర, విమెన్ అండ్ చిల్డ్రన్ సేఫ్టీ వింగ్ డీసీపీ సృజన కర్ణం, అడ్మిన్ ఏడీసీపీ ఎండీ ఎఫ్. రెహ్మాన్, సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ ఏడీసీపీ షమీర్, ఎస్బీ ఏసీపీ ప్రకాష్, సీటీసీ ఏసీపీ గంగారం, సీఏఓ (అడ్మిన్) గీత, సీఏఓ (అకౌంట్స్) వెంకట్ రెడ్డి, ఎస్టేట్ ఆఫీసర్ ఆర్ఐ హిమాకర్, సైబరాబాద్ పోలీస్ సహకార సంఘం ఇన్ చార్జ్ జి. మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# వెంకన్న ఆశీస్సులతో నియోజకవర్గ మంతా సస్యశ్యామలం

### దుబ్బాక బాలాజీ ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు
### 5 సంవత్సరాల్లో ఆలయం అభివృద్ధి సంతోషం
### ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

దుబ్బాక ప్రతినిధి జనవరి 01 (ప్రజా జ్యోతి): స్వామివారి ఆశీస్సులతో నియోజకవర్గమంతా సస్యశ్యామలంగా మారి, మరింత అభివృద్ధి సాధించాలని కోరుకున్నట్లు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి తెలిపారు. గురువారం నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని దుబ్బాక పట్టణంలోని శ్రీ బాలాజీ







దేవాలయాన్ని రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యతో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉత్తర ద్వారం ద్వారా స్వామివారి దర్శనం చేసుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుబ్బాక పట్టణంలో గత 5 సంవత్సరాల క్రితం ఏర్పాటైన బాలాజీ ఆలయం రోజురోజుకు భక్తుల రాకతో మరింత అభివృద్ధి చెందుతోందని, ఆలయ అభివృద్ధికి తన వంతు సహకరిస్తానన్నారు. తెలంగాణలో దుబ్బాక బాలాజీ ఆలయం పేరు మారుమ్రోగుతుండడం సంతోషకరమన్నారు.అన్ని రంగాల్లో దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధిని మరింత ముందుకు తీసుకువెళ్తానన్నారు. ఆయన వెంట ఆలయ ట్రస్ట్ చైర్మన్ వడ్లకొండ శ్రీధర్, ప్రధాన కార్యదర్శి చింతరాజు, ట్రస్టు సభ్యులు నల్ల శ్రీనివాస్, బారాస నాయకులు కొత్త కిషన్ రెడ్డి, కడతల రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బంగ్లాదేశ్‌లో హిందువులపై ఆగని దాడులు

మొదటిపేజీ తరువాయి..

తీవ్రంగా భయపెడుతోంది. డిసెంబర్ 16వ తేదీన ఓ బట్టల ఫ్యాక్టరీలో పని చేస్తున్న దీపు చంద్రదాస్ అనే యువకుడు మతోన్మాదుల దాడికి గురయ్యాడు. అతడితో పాటు పని చేస్తున్న వారే దారుణానికి ఒడిగట్టారు. కొట్టి చంపేసి, చెట్టుకు వేలాడదీసి కాల్చేశారు. దైవ దూషణకు పాల్పడ్డాడని ఆరోపిస్తూ ఈ ఘోరం చేశారు. ఈ సంఘటన జరిగిన వారం రోజులకే రాజ్‌భరీలోని హోసయ్‌దంగ గ్రామానికి చెందిన 29 ఏళ్ల అమ్రిత్ మండల్ అలియాస్ సామ్రాట్ అనే యువకుడిని మతోన్మాదులు దారుణంగా కొట్టి చంపేశారు. దొంగతనాలకు పాల్పడుతున్నాడని ఆరోపిస్తూ ఈ ఘోరానికి ఒడిగట్టారు. 29వ తేదీన సైల్‌హెట్ సదర్ కాదిర్‌పురకు చెందిన భజేంద్ర బిశ్వాస్ అనే 40 ఏళ్ల వ్యక్తి తనతో పాటు పని చేసే యువకుడి చేతిలో ప్రాణాలు కోల్పోయాడు. ఆ యువకుడు భజేంద్రను తుపాకితో కాల్చి చంపేశాడు. పొరపాటున తుపాకీ పేలటంతో ఈ దారుణం జరిగిందని పోలీసులకు చెప్పాడు. మూడు సంఘటనల నుంచి తేరుకోక ముందే మరో సంఘటన జరిగింది. డిసెంబర్ 31వ తేదీన ఖోకన్ దాస్ అనే హిందూ వ్యక్తి మతోన్మాదుల దాడిలో తీవ్రంగా గాయపడి ఆస్పత్రి పాలయ్యాడు. ఆస్పత్రి బెడ్‌పై ప్రాణాలతో పోరాడుతూ ఉన్నాడు. షరియాత్పూర్ జిల్లాలో ఈ దారుణం చోటుచేసుకుంది. నిన్న రాత్రి ఖోకన్ దాస్ ఇంటికి వెళుతూ ఉన్నాడు. ఈ నేపథ్యంలోనే ఓ గ్యాంగ్ అతడిపై కత్తులతో దాడి చేసింది. విచక్షణా రహితంగా పొడిచేసింది. తర్వాత అతడిపై గ్యాంగ్ సభ్యులు కిరోసిన్ పోసి నిప్పంటించారు. అక్కడినుంచి పారిపోయారు. స్థానికులు అతడ్ని గుర్తించి ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం అతడి పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది.

## సచివాలయం ఉద్యోగులందరికీ కొత్త ఐడీ కార్డులు

మొదటిపేజీ తరువాయి..

క్యూఆర్ కోడ్‌తో పాటు మైక్రో చిప్, ఎంప్లాయి నెంబర్, పేరు, ఫొటో వంటి వివరాలు ఉంటాయి. అలాగే సచివాలయం, తెలంగాణ తల్లి విగ్రహం ఫొటో వంటిని ముద్రించి ఈ ఐడీ కార్డులను తయారుచేసింది. సెక్రటేరియట్‌లో పనిచేసే ప్రతీ ఉద్యోగికి ఈ కొత్త ఐడీ కార్డులు అందిస్తున్నారు. ప్రస్తుతం సచివాలయంలో 1300 మంది రెగ్యూలర్ ఉద్యోగులు పనిచేస్తుండగా.. 300 మంది క్లాస్-4 ఉద్యోగులు పనిచేస్తున్నారు. వీరందరూ కలిసి 1600 మంది ఉన్నారు. రోజూ సెక్రటేరియట్‌కు వచ్చే వీరందరికీ నూతన ఐడీ కార్డులు ఇస్తున్నారు. ఈ ప్రత్యేక ఐడీ కార్డుల ద్వారా సెక్రటేరియట్ ఉద్యోగులను సులవుగా ఎవరైనా గుర్తు పట్టవచ్చు. ఇటీవల సచివాలయంలో పనిచేస్తున్నామంటూ కొంతమంది నకిలీ ఉద్యోగులు లోపలికి ప్రవేశిస్తున్నారు. దీని వల్ల సచివాలయంతో పాటు అక్కడి ఉద్యోగుల భద్రతకు కూడా ప్రమాదం పొంచి ఉంది. ఇటీవల ఇలాంటి నకిలీ ఉద్యోగుల బెడద మరింతగా ఎక్కువగా ఉంది. దీంతో వారికి చెక్ పెట్టేందుకు ఈ కొత్త ఐడీ సిస్టమ్ తీసుకున్నారు. కొంతమంది నకిలీ ఐడీ కార్డులు సృష్టించి సెక్రటేరియట్ ఉద్యోగులమని చెప్పుకుంటూ లోపలికి ప్రవేశిస్తున్నారు. ఈ క్రమంలో ప్రత్యేక ఐడీ కార్డులను ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఇటీవల సెక్రటేరియట్‌లో ఉద్యోగుల కోసం ఫేస్ రికగ్నిషన్ సిస్టమ్‌ను ప్రవేశపెట్టారు. ఈ క్రమంలో క్యూఆర్ కోడ్, చిప్‌తో కూడిన టెక్నాలజీతో రూపొదిద్దుకున్న కార్డులను ప్రశేపెట్టారు.



Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967